
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



నిజామాబాద్
20
శుక్రవారం 5 జనవరి 2018
గురువారం గరిష్ఠ ఉష్ణోగ్రత 30.4 । కనిష్ఠం 15.0

అక్రమ రిజిస్ట్రేషన్‌కు పాల్పడ్డ సబ్ రిజిస్ట్రార్‌పై కేసు?




సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ముస్లింలు

- నాలుగు ఎకరాల వక్ఫ్‌బోర్డు భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని నిరసన
- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ముస్లింల ధర్నా
- సబ్ రిజిస్ట్రార్‌తోపాటు మరికొంతమందిపై కేసు నమోదు -14లో

ఇసుకాసురుల బరితెగింపు

- కామారెడ్డి జిల్లాలో బరితెగించిన ఇసుక మాఫియా
- అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలింపు
- అడ్డొచ్చిన వారిపై వాహనాలు ఎక్కిస్తున్న వైనం
- పిట్లంలో ట్రాక్టర్‌తో ఢీకొట్టి కాందార్ హత్య
- కేసును తప్పుదోవ పట్టించేందుకు అధికార పార్టీ నేతల ప్రయత్నాలు
- రూ. రెండున్నర లక్షలిస్తా.. నోరు తెరవొద్దు..!
- కాందార్ ప్రాణానికి వెలకట్టిన ఇసుక మాఫియా

7లో



ట్రాక్టర్ ఢీకొని మృతిచెందిన కాందార్ సాయిలు, (ఇన్‌సెట్లో..) ఫైల్



కామారెడ్డి జిల్లాలో ఇసుకాసురులు బరితెగించారు. అక్కడి ఇసుక మాఫియా ఆగడాలు పరాకాష్ఠకు చేరుకున్నాయి. అడ్డొచ్చిన వారిపై వాహనాలు ఎక్కించి మరీ హతమార్చే వరకు వెళ్లింది పరిస్థితి. తాజాగా పిట్లం మండలం కారేగావ్ శివారులో ఇసుక ట్రాక్టర్‌ను అడ్డుకున్న కాందార్ సాయిలుపై అదే వాహనాన్ని ఎక్కించారు ఇసుకాసురులు. మా దందాకే అడ్డొస్తావా.. అంటూ ట్రాక్టర్‌తో గుద్ది చంపారు. ఈ సంఘటన ఇటు ప్రజలు, అటు కింది స్థాయి సిబ్బందిలో తీవ్ర కలకలం రేపింది. ఇదిలా ఉంటే.. ఇసుక దందా తెర వెనక ఉన్న స్థానిక అధికార పార్టీ నేతలు ఈ కేసును తప్పుదోవ పట్టించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కాందార్‌ను ఢీకొట్టింది ఇసుక ట్రాక్టర్ కాదని.. ఇటుక ట్రాక్టర్ అని సరికొత్త భాష్యం చెబుతున్నారు. ఇందుకు పోలీసులు సైతం వత్తాసు పలకడం శోచనీయం. ఇటీవలి కాలంలో ఉభయ జిల్లాల్లో ఇసుక మాఫియా ధాటికి ఎంతో మంది అభాగ్యులు తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. మరి.. ఇంకెంతమంది ప్రాణాలు పోతే పాలకులు, ఉన్నతాధికారుల్లో చలనం వస్తుందో వేచి చూడాల్సిందే..



ఫైనాన్స్ రంగంలో ఆర్థిక సంక్షోభం

- కామారెడ్డిలో దివాళా తీస్తున్న ఫైనాన్స్ వ్యాపారులు
- పెద్దఎత్తున అప్పులు చేసి.. ఐపీలు పెడుతున్న వైనం
- బోర్డులు తిప్పేసి బిచానా ఎత్తేస్తున్న మరికొందరు
- తాజాగా అప్పుల బాధతో చీటీల వ్యాపారి ఆత్మహత్య

....వివరాలు 8లో

జూలైలోగా పునరుజ్జీవం పూర్తయ్యేనా?

- మందగించిన పంప్‌హౌస్ పనులు
- ఇంకా మొదలుకాని సిమెంట్ పనులు
- ఒక పొక్లెయినర్, టిప్పర్‌తోనే తవ్వకాలు
- నాలుగు నెలల్లో పురోగతి అంతంతే
- పనుల్లో వేగం పెంచితేనే నిర్ణీత సమయంలో పూర్తయ్యే అవకాశం



9

శ్రీరాంసాగర్ పునరుజ్జీవం పనులు జూలైలోగా పూర్తవుతాయా? లేదా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వరద కాలువ రెగ్యూలేటర్ వద్ద పంప్ హౌస్ పనులు మొదట్లో చురుగ్గా సాగినా.. ప్రస్తుతం మందకొడిగా జరుగుతున్నాయి. ఇంకా సిమెంట్ పనులు మొదలు కాలేదు. ప్రస్తుత పనుల తీరు చూస్తుంటే మరో నెల రోజుల వరకు కూడా సిమెంట్ పనులు మొదలయ్యే అవకాశాలు కనిపించడం లేదు.

వర్తమానం





తప్పని 'చిల్లర' కష్టాలు

›› నేటికీ ఏటీఎంలలో అన్నీ పెద్దనోట్లే! ›› సరిపడా చిల్లర కరువు

›› అరకొరగానే నాణాలు ›› చిరు వ్యాపారుల పాట్లు

ప్రధాని నోట్ల రద్దు నిర్ణయం పుణ్యమా అని ఉమ్మడి జిల్లాల్లో మొదలైన 'చిల్లర' కష్టాలు నేటికీ తీరడం లేదు. ఏటీఎంలలో అన్నీ రూ.500, రూ.2వేల విలువైన నోట్లే వస్తుండడంతో వాటికి చిల్లర దొరకడం కష్టంగా మారింది. మహా అయితే రూ.100 నోట్లు లభిస్తున్నా, ఆ వంద నోటుకు చిల్లర దొరకడం గగనమవుతున్నది. ఇక నాణాల పరిస్థితి మరీ ఘోరంగా ఉంటుంది. రూ.1, రూ.2, రూ.5 నాణాల కోసం చిరు వ్యాపారులు, కండక్టర్లు నానా పాట్లు పడాల్సి వస్తుంది. చాలా దుకాణాల్లో చిల్లర బదులు చాక్లెట్లు, ఇతర వస్తువులు ఇస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

● **అన్నీ పెద్దనోట్లే..**

మారుతున్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ నగదు కోసం ఏటీఎంలనే ఆశ్రయిస్తున్నారు. ఇందులో రూ.2వేలు, రూ.500 నోట్లే వస్తున్నాయి. వీటికి చిల్లర దొరకడం లేదు. ఇటీవల ఆర్మూర్ నుంచి హైదరాబాద్ వెళ్లిన ఓ బస్సులో మెజారిటీ ప్ర యా ణికులందరూ రూ.2 వేలు, రూ.500 నోట్లే ఇచ్చారని, వారికి చిల్లర ఇచ్చేందుకు తల ప్రాణం తోకకు వచ్చిందని ఓ కండక్టర్ వాపోయాడు. ఇది ఇలా ఉంటే వందకు పదులు, పదులకు రూ.5, రూ.2 నాణాలు సరిపడా లేవు. దీంతో దుకాణాలు, కూరగాయల మార్కెట్లలో పరిస్థితి దారుణంగా ఉంటుంది. రూ.10 ఇచ్చి రూ.6 ఆపై విలువైన వస్తువులు కొంటే చాక్లెట్లో, బిస్కెట్లో చేతిలో పెట్టడం పరిపాటిగా మారింది. బస్సు కండక్టర్లయితే చిల్లర వెనుకాల రాయడం, దిగిన ప్రయాణికులకు ముడిపెడుతున్నారు.



కమీషన్ ఇచ్చి తీసుకుంటున్నాం..

మా వద్దకు ఎవరూ చిల్లర తేవడం లేదు. అందరూ పెద్దనోట్లే తీసుకువస్తుండడంతో.. చిన్న కస్టమర్లకు చిల్లర ఇవ్వడం కష్టంగా మారింది. చేసేదీ లేక బయట వేరే షాపుల్లో రూ.90 కమీషన్ ఇచ్చి మరీ రూ.1000కు చిల్లర తీసుకుంటున్నాం. అయినప్పటికీ సరిపడా దొరకడం లేదు. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. పెద్దమొత్తంలో నాణాలు ముద్రించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. అప్పుడే మాలాంటి వ్యాపారులకు లాభం..

● లక్ష్మణ్, రియల్ ఎస్టేట్ వ్యాపారి

● **పాత నోట్లు చెల్లవనే పుకార్లు**

ఇదిలా ఉంటే రూ. 2, 5నోట్లు చెల్లవనే పుకార్లతో చిల్లర కష్టాలు మరింత తీవ్రమవుతున్నాయి. ఆయా నోట్లు చెల్లుతాయని బ్యాంకర్లు, అధికారులు చెబుతున్నా.. జిల్లాలో మాత్రం ఎవరూ తీసుకోవడంలేదు. ఇప్పటికే ఒక రూపాయి నోటు కనుమరుగు కాగా, రెండు, ఐదు రూపాయల నోట్లు కనిపించని పరిస్థితి. రూ.5 నాణేల పరిస్థితి కొంత బాగానే ఉన్నప్పటికీ రూ.2, రూ.1 విలువైన నాణేలు దొరకడం గగనమవుతోంది.

- పెద్దబజార్

నానా పాట్లు పడుతున్నాం..



చిల్లర లేక నానాపాట్లు పడుతున్నాం. దుకాణాల్లో ఏ వస్తువు కొనాలన్నా వ్యాపారులు, చిల్లర ఉందా? అని అడుగుతున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఇవ్వడానికి సరిపడా చిల్లర లేకపోవడం ఇబ్బందిగా మారుతోంది.

● చింత భారతి తులసీదాస్, గృహిణి, నిజామాబాద్





గ్యాస్ సబ్సిడీ ఖాతాలో జమకావడం లేదా..?

ఒకప్పుడు వంట గ్యాస్‌కు సంబంధించి సబ్సిడీ పోగా మిగిలిన మొత్తాన్ని చెల్లిస్తే సరిపోయేది. కానీ ఇప్పుడు బండ తీసుకున్నప్పుడు మొత్తం చెల్లిస్తే, రాయితీ డబ్బును లబ్ధిదారుల ఖాతాల్లో జమచేస్తున్నారు. వాస్తవానికి గ్యాస్ బండ డెలివరీ అయిన మరుక్షణమే రాయితీ సొమ్ము బ్యాంక్ ఖాతాలో జమకావాలి. కానీ కొన్నిసార్లు రెండు, మూడు నెలలయినా జమకావడం లేదు. దీనిపై సంబంధిత ఏజెన్సీ ప్రతినిధులను సంప్రదిస్తే సరైన సమాధానం ఉండడం లేదు. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తరుచూ బ్యాంకుకు వెళ్లి, సబ్సిడీ సొమ్ము తమ ఖాతాలో జమ అయిందో లేదో తెలుసుకుంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో ఇలాంటి ప్రదక్షిణలు అవసరం లేదు. మీ మొబైల్ ఫోన్ నుంచే ఈ సమాచారం తెలుసుకోవచ్చు.

›› ఇదిగో ఇంటి నుంచే పరిష్కారం

సమస్యల పరిష్కారానికి టోల్‌ఫ్రీ..

వినియోగదారుల కోసం గ్యాస్ కంపెనీలు కామన్ టోల్‌ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తెచ్చాయి. భారత్, హెచ్‌పీ, ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు ఏదైనా సమస్య వస్తే 1800 2333 555కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. ఇంగ్లీషు, హిందీతో పాటు ప్రాంతీయ భాషలో కూడా సేవలు అందుబాటులో ఉన్నాయి. తెలుగు భాష కోసం 3 నొక్కాల్సి ఉంటుంది. ఆ తరువాత ఏ గ్యాస్ కంపెనీ పేరు అడిగేటప్పుడు ఇండియన్ గ్యాస్‌కు 1, హెచ్‌పీ గ్యాస్‌కు 2, భారత్ గ్యాస్‌కు 3 నొక్కాలి. కాగా రాయితీ సమస్యలకు -1, ఇతర సమస్యలకు-2 నొక్కితే సంబంధిత గ్యాస్ కంపెనీకి చెందిన ప్రతినిధి లైన్‌లోకి వస్తాడు.

కాల్ సెంటర్‌కు ఫిర్యాదు..

రాయితీ సమస్య కాకుండా గ్యాస్‌కు సంబంధించి ఇతర సమస్యలు ఏదైనా ఉదాహరణకు గ్యాస్ తూకం తక్కువగా ఉన్నా, సిలిండర్‌కు సీల్ లేకపోయినా, బుక్ చేసిన తర్వాత నిర్ణీత సమయంలో డెలివరీ చేయకపోయినా, గ్యాస్ డీలర్ ఏదైనా మోసానికి పాల్పడినా వెంటనే కాల్ సెంటర్‌కు ఫిర్యాదు చేయవచ్చు.


● యూఎస్‌ఎస్‌డీ కోడ్ ఆధారంగా..

రాయితీ సొమ్ము ఏ బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందో మొబైల్ నుంచి యూఎస్‌ఎస్‌డీ కోడ్ ఆధారంగా తెలుసుకోవచ్చు. యూఎస్‌ఎస్‌డీ కోడ్ కోసం 99 స్టార్ 99 యాష్ డయల్ చేయాలి. వెంటనే ఆధార్ కార్డు నెంబరు అడుగుతుంది. ఆధార్ కార్డు నెంబరు నమోదు చేయగానే మీ ఆధార్ కార్డు నెంబరు చూపిస్తూ అది ఏ బ్యాంక్‌కు అనుసంధానమై ఉందో చివరి సారిగా రాయితీ ఎప్పుడు జమ అయిందో వివరిస్తుంది.

పాత ఖాతాకే జమ చేయడం ఇలా...

ఒక్కోసారి పాత బ్యాంక్ ఖాతాలో కాకుండా మరో బ్యాంక్‌కు చెందిన ఖాతాలో రాయితీ సొమ్ము జమవుతుంది. గ్యాస్ రాయితీ కోసం ఒక బ్యాంక్ ఖాతాకు ఆధార్‌ను అనుసంధానం చేసిన తరువాత అదే వినియోగదారుడు వేరే బ్యాంక్‌లో రుణం కోసం ఖాతా తెరిస్తే ఆ ఖాతాకు ఆధార్‌ను లింక్ చేయాల్సి ఉంటుంది. ఇలాంటి సమయాల్లో ఆ సమాచారం నేషనల్ పేమెంట్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ)కు చేరుతుంది. దీనివల్ల కొన్నిసార్లు రాయితీ సొమ్ము కొత్త ఖాతాలో కూడా జమవుతుంది. పాత ఖాతాలోనే జమకావాలనుకుంటే సంబంధిత బ్యాంక్‌కు వెళ్లి ఆధార్ కార్డు జిరాక్స్‌ను అందించి ఖాతాను అనుసంధారిస్తే తిరిగి పాత ఖాతాలోనే రాయితీ సొమ్ము జమవుతుంది.

- నిజామాబాద్



'మాతాశిశు మరణాలను పూర్తిగా నిరోధించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకట్

డిచ్‌పల్లి, జనవరి 4: మాతా శిశు మరణాలు పూర్తిగా నిరోధించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఎంతైనా ఉందని డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకట్ అన్నారు. గురువారం డిచ్‌పల్లి 30 పడకల ఆసుపత్రిలో కేవలం 50 రోజుల కాలంలోనే వంద కు.ని ఆపరేషన్‌లు, వంద ప్రసవాలు చేసిన కారణంగా ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్టింగ్ కార్యక్రమానికి డీఎంహెచ్‌వో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వోకు డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్ కేక్ తినిపించారు. ప్రభుత్వ వైద్యంపై విశ్వాసం కలిగించాలని ప్రైవేటు ఆసుపత్రికి దీటుగా డిచ్‌పల్లి ఆసుపత్రిని తీర్చి దిద్దుతూ ఆవిధంగా సేవలు అందిస్తున్న సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. మాతృశిశు మరణాలను పూర్తిగా తగ్గించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. రాత్రి వేళలో కూడా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. త్వరలోనే డిచ్‌పల్లి ఆసుపత్రికి కాయకల్ప వైద్య సిబ్బంది వస్తారని ఆ దిశగా వైద్య సేవలు సిబ్బంది అందజేయాలన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్ డాక్టర్‌లు భానుప్రకాశ్,శుభాకర్, అశ్విని, సూపర్ వైజర్ కిషన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బోధన్ సబ్‌కలెక్టర్‌గా అనురాగ్ జయంత్ బాధ్యతల స్వీకరణ

బోధన్, జనవరి 4: బోధన్ సబ్ కలెక్టర్‌గా గురువారం అనురాగ్ జయంత్ బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళ్తున్న సబ్ కలెక్టర్ సిక్తా పట్నాయక్ నుంచి అనురాగ్ జయంత్ బాధ్యతలు స్వీకరించారు. సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన అనురాగ్ జయంత్‌కు బదిలీపై వెళ్తున్న సిక్తా పట్నాయక్ లాంఛనంగా ఆహ్వానించి కార్యాలయంలోకి తీసుకెళ్లారు. బాధ్యతలను అప్పగించారు. బోధన్ డివిజన్‌లో పరిస్థితులు అర్థం చేసుకుని ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా విధుల నిర్వహణ కొనసాగుతుందని నూతన సబ్ కలెక్టర్ అనురాగ్ జయంత్ తెలిపారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది నూతన సబ్ కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు.



నూతన సబ్‌కలెక్టర్‌కు ఆహ్వానం పలుకుతున్న బదిలీ సబ్ కలెక్టర్

తెలంగాణ గ్రామీణ బ్యాంక్

నిజామాబాద్ ప్రధాన శాఖ, నిజామాబాద్ జిల్లా.

స్వాధీనత ప్రకటన (సూచనాత్మక)

రూల్-8 (1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

తెలంగాణ గ్రామీణబ్యాంక్ నిజామాబాద్ ప్రధాన శాఖ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్-2002 సెక్షన్ 13 (12) యొక్క రూల్ 3తో చదువుకోవలసిన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటు సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా సదరు నోటీసులో తెలిపిన 27-10-2017 నాటి ఈ క్రింద తెలిపిన అమౌంట్‌ల మరియు దానిమీద వడ్డీ, ఖర్చులు తిరిగి చెల్లించవలసినదిగా ఈ క్రింది రుణగ్రహీతలను మరియు గ్యారంటర్ అయిన ది. ప్రసిడెంట్, గీతాకార్మికుల కో-ఆపరేటీవ్ సొసైటి-II, నిజామాబాద్ వారిని కోరుతూ 27-10-2017 నాడు డిమాండు నోటీసును జారీ చేయడమైనది.

రుణగ్రహీతలు / గ్యారంటర్ సదరు పూర్తి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీత / గ్యారంటర్ మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్-8తో చదువుకోవలసిన సెక్షన్-13 (4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరింపబడిన ఆస్తిని 30-12-2017న స్వాధీనపరుచుకున్నారు.

ముఖ్యంగా రుణగ్రహీతలు/గ్యారంటర్ మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తితో జరిపే లావాదేవీలేమైన ఈ దిగువ తెలిపిన అమౌంట్లకు మరియు 27-10-2017 నాటి సంబంధిత రుణగ్రహీతల పేరున ఈ క్రింద తెలుపబడిన అమౌంట్ మరియు దానిమీద తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్, నిజామాబాద్ ప్రధాన శాఖ, నిజామాబాద్ జిల్లా యొక్క చార్జీకి లోబడి ఉంటుంది.

క్రింద పేర్కొనబడిన 3 మంది (ముగ్గురు) రుణగ్రహీతల వివరములు వరుస క్రమములో తెలియజేయుచున్నాము. మరియు ఈ క్రింద పేర్కొన్న ముగ్గురు రుణగ్రహీతలందరికి గీతాకార్మికుల కో-ఆపరేటీవ్ సొసైటి-II, నిజామాబాద్ ప్రసిడెంట్ గారు, సొసైటీకి సంబంధించిన ఉమ్మడి ఆస్తులను గ్యారంటీగా బ్యాంకు పేరు మీద తనఖా పెట్టబడినది. గీతా కార్మికుల కో-ఆపరేటీవ్ సొసైటి-II, నిజామాబాద్ ప్రసిడెంట్ గారు తెలంగాణ గ్రామీణ బ్యాంక్, నిజామాబాద్ ప్రధాన శాఖకు తనఖా (మార్టిగేజ్) పెట్టిన స్థిరాస్తుల వివరములు చివరన తెలియజేయడమైనది.

రుణగ్రహీత-1 : శ్రీ పంజాల సంపత్ కుమార్ గౌడ్, తండ్రి: హంసాగౌడ్, చెల్లించవలసిన అమౌంట్ 27-10-2017 నాటికి **6,32,256.00** (ఆరు లక్షల ముప్పై రెండు వేల రెండు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు కలిపి. **తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు :** డాక్యుమెంట్ నెం. 2138/08, తేది: 8-4-2008 ప్రకారము పంజాల సంపత్‌కుమార్ గౌడ్‌కు సంబంధించిన జిల్లా మరియు మండలము నిజామాబాద్, ఖానాపూర్ గ్రామ శివారు వద్ద 125 చ.గ.ల విస్తీర్ణంలో ఖానాపూర్ గ్రామంలో యల్.పి. నెం. 3/2007/డి.టి.సి.పి.ఓ./నిజామాబాద్ ప్రకారము సర్వే నెం. 427/ఎ, 428/ఎ, ఎఎ, 430 & 431/ఎఎ పి.2, ఓపెన్ ప్లాట్ నెం. 13 మీద నిర్మించిన ఇంటి ఆస్తి వివరములు : యావదాస్తికి హద్దులు : **ఉత్తరం :** వెండర్ యొక్క ప్లాట్ నెం. 13/1, **దక్షిణం :** వెండర్ యొక్క ప్లాట్ నెం. 12/1, **తూర్పు :** మందవాడ సోమాగౌడ్‌కు అమ్మిన వెండర్ల యొక్క ప్లాట్ నెం. 9, **పడమర :** 33'-0" వెడల్పు రోడ్డు.

రుణగ్రహీత-2 : శ్రీ కల్యకుంట @ బొజ్జ కిష్టగౌడ్, తండ్రి: రామగౌడ్, చెల్లించవలసిన అమౌంట్ 27-10-2017 నాటికి **6,32,256.00** (ఆరు లక్షల ముప్పై రెండు వేల రెండు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు కలిపి. **తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు :** డాక్యుమెంట్ నెం. 2234/08, తేది: 9-4-2008 ప్రకారము కల్యకుంట @ బొజ్జ కిష్టగౌడ్‌కు సంబంధించిన జిల్లా మరియు మండలము నిజామాబాద్, ఖానాపూర్ గ్రామ శివారు వద్ద 125 చ.గ.ల విస్తీర్ణంలో ఖానాపూర్ గ్రామంలో యల్.పి. నెం. 3/2007/డి.టి.సి.పి.ఓ./నిజామాబాద్ ప్రకారము సర్వే నెం. 427/ఎ, 428/ఎ, ఎఎ, 430 & 431/ఎఎ పి.2, ఓపెన్ ప్లాట్ నెం. 5 మీద నిర్మించిన ఇంటి ఆస్తి వివరములు : యావదాస్తికి హద్దులు : **ఉత్తరం :** కె. శ్రీహరిగౌడ్‌కు అమ్మిన వెండర్‌ల యొక్క ప్లాట్ నెం. 5/1, **దక్షిణం :** కె. బాలాగౌడ్‌కు అమ్మిన వెండర్‌ల యొక్క ప్లాట్ నెం. 6/1, **తూర్పు :** 33'-0" వెడల్పు రోడ్డు, **పడమర :** జె. స్వామిగౌడ్‌కు అమ్మిన వెండర్‌ల యొక్క ప్లాట్ నెం. 17.

రుణగ్రహీత-3 : శ్రీ అబ్బుల దుబ్బాగౌడ్, తండ్రి: రాజాగౌడ్, చెల్లించవలసిన అమౌంట్ 27-10-2017 నాటికి **6,32,256.00** (ఆరు లక్షల ముప్పై రెండు వేల రెండు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు కలిపి. **తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు :** డాక్యుమెంట్ నెం. 2141/08, తేది: 8-4-2008 ప్రకారము అబ్బుల దుబ్బాగౌడ్ కు సంబంధించిన జిల్లా మరియు మండలము నిజామాబాద్, ఖానాపూర్ గ్రామ శివారు వద్ద 125 చ.గ.ల విస్తీర్ణంలో ఖానాపూర్ గ్రామంలో యల్.పి. నెం. 3/2007/డి.టి.సి.పి.ఓ./నిజామాబాద్ ప్రకారము సర్వే నెం. 427/ఎ, 428/ఎ, ఎఎ, 430 & 431/ఎఎ పి.2, ఓపెన్ ప్లాట్ నెం. 10 మీద నిర్మించిన ఇంటి ఆస్తి వివరములు : యావదాస్తికి హద్దులు : **ఉత్తరం :** అబ్బుల రేగొండ స్వామిగౌడ్‌కు అమ్మిన వెండర్‌ల యొక్క ప్లాట్ నెం. 10/1, **దక్షిణం :** వెండర్ యొక్క ప్లాట్ నెం. 11, **తూర్పు :** 33'-0" వెడల్పు రోడ్డు, **పడమర :** వెండర్‌ల యొక్క ప్లాట్ నెం. 12.

గ్యారంటర్ పేరు : అధ్యక్షులు, గీతా కార్మికుల కో-ఆపరేటీవ్ సొసైటి-II, నిజామాబాద్

(The President Toddy Tapper Co-operative Society-II, Nizamabad)

గ్యారంటర్ తనఖాపెట్టిన ఆస్తి వివరములు.

1) డాక్యుమెంట్ నెం. 4258/08, తేది: 15-07-2008 ప్రకారము గీతా కార్మికుల కో-ఆపరేటీవ్ సొసైటి-II, నిజామాబాద్ (గ్యారంటర్) కు చెందిన నిజామాబాద్ జిల్లా రీజియన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు రీజియన్ డిస్ట్రిక్ట్, నిజామాబాద్, నిజామాబాద్ కార్పోరేషన్ పరిధిలో నిజామాబాద్, ఆదర్శనగర్ (గుర్బాబాడి), యన్.జి.ఓ.ల కాలనీ వద్ద ఎల్.పి. నెం. 377/1987 ప్రకారము సర్వే నెంబర్లు 77/పి, 78/పిలో ఓపెన్ ప్లాట్ (15) మీద, మున్సిపల్ నెం. 6-8-215/1 గల ఖాళీ ప్రదేశముతో గల ప్రస్తుతం ఉన్న ఎ.సి. షీట్ రూఫ్‌డ్ (ఫినిషింగ్ లెవల్) ఇంటికి సంబంధించిన ఆస్తి మొత్తం ఏరియా : 266.66 చ.గ.లు లేక 225.95 చ.మీ.లు, ఎ.సి. షీట్‌రూఫ్ (ఫినిషింగ్ రూఫ్‌డ్) ప్లింత్ ఏరియా 1397.35 చ.అ.లు. హద్దులు: **ఉత్తరం :** ప్లాట్‌నెం. 15 యొక్క భాగము, **దక్షిణం :** ప్లాట్ నెం. 16 యొక్క కొంత భాగం, **తూర్పు :** 60'-0" వెడల్పు యం.పి. రోడ్డు (జన్మభూమిరోడ్), **పడమర :** చుట్టపక్కల వారి భూమి.

2) డాక్యుమెంట్ నెం. 992/08, తేది: 16-02-2008 ప్రకారము గీతా కార్మికుల కో-ఆపరేటీవ్ సొసైటి-II, నిజామాబాద్ (గ్యారంటర్) కు చెందిన నిజామాబాద్ జిల్లా రీజియన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు రీజియన్ డిస్ట్రిక్ట్, నిజామాబాద్, నిజామాబాద్ కార్పోరేషన్ పరిధిలో నిజామాబాద్, ఆదర్శనగర్ లో విస్తీర్ణము 40'×80'=355.55 చ.గ.లు లేక 297.27 చ.మీ.లు విస్తీర్ణం గల నిజామాబాద్, శాస్త్రీనగర్ (జన్మభూమి) రోడ్డు వద్ద బ్లాక్ నెం. 23, వార్డు నెం. 6, కంఠేశ్వర్ శివారు యొక్క సర్వే నెం. 77 & 78లలో భాగమైన, డైరెక్టర్ ఆఫ్ టౌన్ మరియు కంట్రీ ప్లాన్, ఎ.పి., హైదరాబాద్ ఆమోదము పొందిన ఎల్.పి. నెం. 377/1987 ప్రకారము ఓపెన్ ప్లాట్ నెం. 16 గల హద్దులు : **ఉత్తరం :** ప్లాట్‌నెం. 15 యొక్క కొంత భాగము, **దక్షిణం :** ప్లాట్ నెం. 17 యొక్క కొంత భాగం, **తూర్పు :** 60'-0" వెడల్పు యం.పి. (జన్మభూమి) రోడ్ , **పడమర :** చుట్టపక్కల వారి భూమి.

3) డాక్యుమెంట్ నెం. 993/08, తేది: 16-02-2008 ప్రకారము గీతా కార్మికుల కో-ఆపరేటీవ్ సొసైటి-II, నిజామాబాద్ (గ్యారంటర్) కు చెందిన నిజామాబాద్ జిల్లా రీజియన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు రీజియన్ డిస్ట్రిక్ట్, నిజామాబాద్, నిజామాబాద్ కార్పోరేషన్ పరిధిలో నిజామాబాద్, కోటగల్లి (వర్నిరోడ్) వద్ద బ్లాక్ నెం. 10, వార్డు నెం. 3లో ఇ.నెం. 3-10-458 పాత మరియు కొత్త ఇంటి నెంబర్ 3-10-459కి విస్తీర్ణము 823.85 చ.గ.లు లేక 688.82 చ.మీ.లు విస్తీర్ణం గల నిజామాబాద్ జిల్లా మరియు మండలము నిజామాబాద్ శివారు యొక్క సర్వే నెం. 675లోగల ప్రస్తుతము ఉన్న ఖాళీ భూమికి సంబంధించిన హద్దులు : **ఉత్తరం :** 20'-0" వెడల్పు రోడ్డు , **దక్షిణం :** చుట్టు ప్రక్కల వారి భూమి మరియు కాంపౌండ్‌వాల్, **తూర్పు :** ప్రస్తుతము ఉన్న 30'-0" వెడల్పు రోడ్డు , **పడమర :** మేడుల బాలరాజు యొక్క ఇల్లు.

4) డాక్యుమెంట్ నెం. 997/08, తేది: 16-02-2008 ప్రకారము గీతా కార్మికుల కో-ఆపరేటీవ్ సొసైటి-II, నిజామాబాద్ (గ్యారంటర్) కు చెందిన నిజామాబాద్ జిల్లా రీజియన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు రీజియన్ డిస్ట్రిక్ట్, నిజామాబాద్, నిజామాబాద్ కార్పోరేషన్ పరిధిలో విస్తీర్ణము 45'×50'=250 చ.గ.లు లేక 209.02 చ.మీ.లు విస్తీర్ణం గల నిజామాబాద్, వినాయక్‌నగర్ (యాదగిరిబాగ్ వద్ద), బ్లాక్ నెం. 1, వార్డునెం. 1లో నిజామాబాద్ మండలము నిజామాబాద్ జిల్లా శివారు యొక్క సర్వే నెం. 337లో భాగముగా ఓపెన్ ప్లాట్ నెం. 11లో గల యావదాస్తికి హద్దులు : **ఉత్తరం :** 33'-0" వెడల్పు రోడ్డు , **దక్షిణం :** ప్లాట్ నెం. 16, **తూర్పు :** ప్లాట్ నెం. 10, **పడమర :** ప్లాట్ నెం. 12.

5) డాక్యుమెంట్ నెం. 996/03, తేది: 16-02-2008 ప్రకారము గీతా కార్మికుల కో-ఆపరేటీవ్ సొసైటి-II, నిజామాబాద్ (గ్యారంటర్) కు చెందిన నిజామాబాద్ జిల్లా రీజియన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు రీజియన్ డిస్ట్రిక్ట్, నిజామాబాద్, నిజామాబాద్ కార్పోరేషన్ పరిధిలో విస్తీర్ణము 222.22 చ.గ.లు లేక 185.80 చ.మీ.లు విస్తీర్ణం గల నిజామాబాద్, వినాయక్‌నగర్ (యాదగిరిబాగ్ వద్ద), బ్లాక్ నెం. 1, వార్డునెం. 1లో నిజామాబాద్ జిల్లా మరియు నిజామాబాద్ జిల్లా శివారు యొక్క సర్వే నెం. 337లో భాగముగా ఓపెన్ ప్లాట్ నెం. 13లో గల యావదాస్తికి హద్దులు : **ఉత్తరం :** 33'-0" వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 18, **తూర్పు :** ప్లాట్ నెం. 12, **పడమర :** దోనికి గిఫ్ట్‌గా ఇచ్చిన దోనర్ యొక్క ప్లాట్ నెం. 14.

6) డాక్యుమెంట్ నెం. 994/08, తేది: 16-02-2008 ప్రకారము గీతా కార్మికుల కో-ఆపరేటీవ్ సొసైటి-II, నిజామాబాద్ (గ్యారంటర్) కు చెందిన నిజామాబాద్ జిల్లా రీజియన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు రీజియన్ డిస్ట్రిక్ట్, నిజామాబాద్, నిజామాబాద్ కార్పోరేషన్ పరిధిలో విస్తీర్ణము 181.94 చ.గ.లు లేక 152.12 చ.మీ.లు విస్తీర్ణం గల నిజామాబాద్, వినాయక్‌నగర్ (యాదగిరిబాగ్ వద్ద), బ్లాక్ నెం. 1, వార్డునెం. 1లో నిజామాబాద్ జిల్లా మరియు మండలము నిజామాబాద్ శివారు యొక్క సర్వే నెం. 337లో భాగముగా ఓపెన్ ప్లాట్ నెం. 14లో గల యావదాస్తికి హద్దులు : **ఉత్తరం :** 33'-0" వెడల్పు రోడ్డు , **దక్షిణం :** దోనికి గిఫ్ట్‌గా ఇచ్చిన దోనర్ యొక్క ప్లాట్ నెం. 18/1, **తూర్పు :** దోనికి గిఫ్ట్‌గా ఇచ్చిన దోనర్ యొక్క ప్లాట్ నెం. 13, **పడమర :** పూలాంగ్ వాగు.

7) డాక్యుమెంట్ నెం. 998/08, తేది: 16-02-2008 ప్రకారము గీతా కార్మికుల కో-ఆపరేటీవ్ సొసైటి-II, నిజామాబాద్ (గ్యారంటర్) కు చెందిన నిజామాబాద్ జిల్లా రీజియన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు రీజియన్ డిస్ట్రిక్ట్, నిజామాబాద్, నిజామాబాద్ కార్పోరేషన్ పరిధిలో విస్తీర్ణము 255.55 చ.గ.లు లేక 213.67 చ.మీ.లు విస్తీర్ణం గల నిజామాబాద్, వినాయక్‌నగర్ (యాదగిరిబాగ్ వద్ద), బ్లాక్ నెం. 1, వార్డునెం. 1లో నిజామాబాద్ జిల్లా మరియు మండలము నిజామాబాద్ శివారు యొక్క సర్వే నెం. 337లో భాగముగా ఓపెన్ ప్లాట్ నెం. 16లో గల యావదాస్తికి హద్దులు : **ఉత్తరం :** ప్లాట్ నెం. 11, **దక్షిణం :** 33'-0" వెడల్పు రోడ్డు, **తూర్పు :** ప్లాట్ నెం. 15, **పడమర :** దోనికి గిఫ్ట్‌గా ఇచ్చిన దోనర్ యొక్క ప్లాట్ నెం. 17.

8) డాక్యుమెంట్ నెం. 995/08, తేది: 16-02-2008 ప్రకారము గీతా కార్మికుల కో-ఆపరేటీవ్ సొసైటి-II, నిజామాబాద్ (గ్యారంటర్) కు చెందిన నిజామాబాద్ జిల్లా రీజియన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు రీజియన్ డిస్ట్రిక్ట్, నిజామాబాద్, నిజామాబాద్ కార్పోరేషన్ పరిధిలో విస్తీర్ణము 222.22 చ.గ.లు లేక 185.80 చ.మీ.లు విస్తీర్ణం గల నిజామాబాద్, వినాయక్‌నగర్ (యాదగిరిబాగ్ వద్ద), బ్లాక్ నెం. 1, వార్డునెం. 1లో నిజామాబాద్ జిల్లా మరియు మండలము నిజామాబాద్ శివారు యొక్క సర్వే నెం. 337లో భాగముగా ఓపెన్ ప్లాట్ నెం. 17లో గల యావదాస్తికి హద్దులు : **ఉత్తరం :** ప్లాట్ నెం. 12 **దక్షిణం :** 33'-0" వెడల్పు రోడ్డు, **తూర్పు :** దోనికి గిఫ్ట్‌గా ఇచ్చిన దోనర్ యొక్క ప్లాట్ నెం. 16, **పడమర :** దోనికి గిఫ్ట్‌గా ఇచ్చిన దోనర్ యొక్క ప్లాట్ నెం. 18.

9) డాక్యుమెంట్ నెం. 991/08, తేది: 16-02-2008 ప్రకారము గీతా కార్మికుల కో-ఆపరేటీవ్ సొసైటి-II, నిజామాబాద్ (గ్యారంటర్) కు చెందిన నిజామాబాద్ జిల్లా రీజియన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు రీజియన్ డిస్ట్రిక్ట్, నిజామాబాద్, నిజామాబాద్ కార్పోరేషన్ పరిధిలో విస్తీర్ణము 311.10 చ.గ.లు లేక 260.11 చ.మీ.లు విస్తీర్ణం గల నిజామాబాద్, వినాయక్‌నగర్ (యాదగిరిబాగ్ వద్ద), బ్లాక్ నెం. 1, వార్డునెం. 1లో నిజామాబాద్ జిల్లా మరియు మండలము నిజామాబాద్ శివారు యొక్క సర్వే నెం. 337లో భాగముగా ఓపెన్ ప్లాట్ నెం. 18 మరియు 18/1లో గల ఆస్తి, ప్లాట్ నెం. 18లో ఏరియా 222.22 చ.గ.లు లేక 185.80 చ.మీ.లు, ప్లాట్ నెం. 18/1లో ఏరియా 88.88 చ.గ.లు లేక 74.31 చ.మీ.లు గల మొత్తం ఏరియా 311.10 చ.గ.లు లేక 260.11 చ.మీ.లు మరియు యావదాస్తికి హద్దులు : **ఉత్తరం :** ప్లాట్ నెం. 13 మరియు 14, **దక్షిణం :** 33'-0" వెడల్పు రోడ్డు, **తూర్పు :** దోనికి గిఫ్ట్‌గా ఇచ్చిన దోనర్ యొక్క ప్లాట్ నెం. 17. **పడమర :** పూలాంగ్ వాగు.

10) డాక్యుమెంట్ నెం. 1834/08, తేది: 22-12-2004 ప్రకారము గీతా కార్మికుల కో-ఆపరేటీవ్ సొసైటి-II, నిజామాబాద్ (గ్యారంటర్) కు చెందిన నిజామాబాద్ జిల్లా రీజియన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు రీజియన్ డిస్ట్రిక్ట్, నిజామాబాద్ కార్పోరేషన్ పరిధిలో విస్తీర్ణము నిజామాబాద్ జిల్లా మరియు మండలము నిజామాబాద్ శివారు యొక్క సర్వే నెం. 3040, 3041/ఎ, 3041/ఎఎ, మరియు 3041/ఇ లో మొత్తం విస్తీర్ణము ఎక. 2-13 గుంటలు లేక 0.941 హెక్టార్లు విస్తీర్ణములో కాంపౌండ్ గోడ మరియు ఖాళీ ప్రదేశము కొంతమేర కట్టడము కలిగియున్న ఆస్తి కలదు
సర్వే నెం. 3040, విస్తీర్ణము ఎ. 0-30 గుం.లు, సర్వే నెం. 3041/ఎ, విస్తీర్ణము ఎ. 0-21 గుం.లు, సర్వే నెం. 3041/ఎఎ, విస్తీర్ణము ఎ. 0-21 గుం.లు, సర్వే నెం. 3041/ఇ, విస్తీర్ణము ఎ. 0-21 గుం.లు మొత్తం విస్తీర్ణము ఎక. 2-13 గుంటలు మరియు ఆస్తికి హద్దులు : **ఉత్తరం :** అర్సపల్లి వరకు వెళ్లు పి.డబ్ల్యు.డి. రోడు, **దక్షిణం :** ఇందూర్ ఫైనాన్స్‌కు చెందిన భూమి, **తూర్పు :** చుట్టు ప్రక్కల వారి భూమి, **పడమర :** చంద్రశేఖర్ యొక్క భూమి.

సం/- అధీకృత అధికారి
తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నిజామాబాద్ ప్రధాన శాఖ
కిషన్‌దాస్ కాంపౌండ్, జె.జె. రెడ్డి హాస్పిటల్ ప్రక్కన,
పోచమ్మగల్లి, నిజామాబాద్-503 001.
సెల్ నం. 9491041504

తేది: 05-01-2018
స్థలం : నిజామాబాద్.

28న దూర విద్య ప్రవేశ పరీక్ష

ఆర్మూర్, జనవరి 4: కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ దూరవిద్య ప్రవేశ పరీక్ష ఈనెల 28న జరుగుతుందని మిత్ర దూరవిద్యాకేంద్రం డైరెక్టర్ డా.బి శ్రీనివాస్ తెలిపారు. ఎలాంటి విద్యార్హతలు లేకున్నా, పదవ తరగతి, ఇంటర్మీడియేట్ ఫెయిల్ అయిన వారు అర్హులని, ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్షలో పాస్ అయినవారు నేరుగా డిగ్రీలో ప్రవేశం పొందాలని తెలిపారు. వివరాలకు 9849278300, 9652712300 నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు.

ఇంటర్వ్యూ

94 సంఘాలకు రూ.3.35 లక్షల రుణాలు



ఉదయశ్రీ, పీఆర్‌పీ, ఆర్మూర్

ఆంధ్రజ్యోతి:పట్టణంలో ఎన్ని మహిళా సంఘాలు ఉన్నాయి ?

పీఆర్‌పీ:పట్టణంలోని 23 వార్డులలో 789 మహిళా సంఘాలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి:బ్యాంక్ లింకేజీ కింద ఎన్నిసంఘాలకు రుణాలు అందజేశారు

పీఆర్‌పీ: ఈఆర్థిక సంవత్సరానికి గాను 94 సంఘాలకుగాను 3కోట్ల 35 లక్షలు రుణాలు అందజేశాం.

ఆంధ్రజ్యోతి: స్త్రీనిధి పథకం కింద ఎంత మంది సభ్యులు ఉన్నారు. ఎన్ని రుణాలు ఇచ్చారు. ?

పీఆర్‌పీ: స్త్రీ నిధి పథకం కింద 25 సమాఖ్య సంఘాలు ఉన్నాయి. ఈ ఎడాది ఇప్పటి వరకు ఏ రుణాలు అందజేయలేదు.

ఆంధ్రజ్యోతి: రుణాల రికవరీ ఎలా ఉంది?

పీఆర్‌పీ: రుణాల రికవరిలో 96 శాతం వరకు పూర్తయ్యింది.

ఆంధ్రజ్యోతి: ఉపాధి కోసం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారా ?

పీఆర్‌పీ:గత నెలలో జ్యూట్ బ్యాగ్‌లో 35 మందికి శిక్షణ ఇచ్చాం.

ఆంధ్రజ్యోతి:కలెక్టర్ ఆదేశాల మేరకు కుర్మ యాదవుల కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు. ?

పీఆర్‌పీ:పట్టణంలో తిరిగి కుర్మ యాదవుల కుటుంబాలను గుర్తిస్తున్నాం .

- ఆర్మూర్ అర్బన్

లెన్స్ స్టోరీ

కంచె లేని ట్రాన్స్ ఫార్మర్‌తో పొంచి ఉన్న ప్రమాదం



ఆర్మూర్ పట్టణంలోని ఆర్డీసి బస్సు డిపో వెనుక గల ట్రాన్స్ ఫార్మర్ చుట్టు కంచెలేకపోవడంతో ఎప్పుడు ప్రమాధం జరుగుతోందో తెలియని పరిస్థితి. అనుకోని పరిస్థితిలో ట్రాన్స్ ఫార్మర్‌ను తాకితే ప్రాణాలు కోల్పోవాల్సిందే. వెంటనే ట్రాన్స్‌కో అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాల్సి ఉంది.

- ఆర్మూర్అర్బన్

ఆర్మూర్‌లో రహదారులు అస్తవ్యస్తం

▸▸ మిషన్‌భగీరథ పనులతో గుంతలుగా మారిన రోడ్లు ▸▸ ఇబ్బందుల్లో వాహన చోదకులు ▸▸ పట్టించుకోని అధికారులు



ఇదీ తహసీల్దార్ కార్యాలయం ఎదుట వెళ్లే రోడ్డు దుస్థితి



హౌసింగ్ బోర్డు కాలనీలో ఇలా..

ఆర్మూర్ అర్బన్, జనవరి 4: ఆర్మూర్ పట్టణంలోని రహదారులు అస్తవ్యస్తంగా మారాయి. పట్టణంలోని పలు మార్గాలలో వెళ్లాలంటే వాహనదారులు జంకుతున్నారు. ఒక ప్రక్క మిషన్ భగీరథ పనులు, మరో ప్రక్కగుంతలుగా మారిన రోడ్లతో ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి పాతబస్టాండ్ వెళ్లే మార్గం అధ్వానంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే నిత్యం రద్దీగా ఉండే మహాలక్ష్మీ కాలనీ మార్గం, హౌసింగ్ బోర్డు కాలనీ, చిన్న బజార్, జిరాయత్‌నగర్ కాలనీలలో ప్రధాన రోడ్లు పూర్తిగా గుంతలు పడి ప్రజలు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. జిరాయత్‌నగర్ మార్గం గుండా నిత్యం ఇతర గ్రామాలకు వెళ్లేందుకు పెద్ద ఎత్తున వాహనదారులు వస్తుపోతు ఉంటారు. ఈ రోడ్డు మార్గం గుండా వెళ్లేందుకు జంకుతున్నారు. మహలక్ష్మీకాలనీ మార్గంలో ఆసుపత్రులు, కళాశాలలు ఉండడంతో పెద్ద ఎత్తున రాకపోకలు సాగుతుంటాయి. అలాగే చిన్నబజార్ మార్గం గుండా కొద్ది పాటి సీసీ రోడ్లు వేసినప్పటికి గుంతలు ఏర్పడడంతో కాలనీ ఇబ్బందులు పడుతున్నారు. బీటీ రోడ్లు వేసి ఏళ్ల గడుస్తున్నా మరమ్మతులు చేపట్టడం లేదు. రోడ్లు అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు రోడ్లకుమరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

నూతన రోడ్ల నిర్మాణం చేయాలి..



గుంతల మాయంగా ఏర్పడిన రోడ్లకు మరమ్మతులు చేపట్టకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలి. రోడ్డు నిర్మానపు పనులు ఇంత త్వరగా వీలవుతే అంత త్వరగా రోడ్డు వేస్తే బాగుంటది, నిత్యం వెళ్లే వాహన దారులకు పాదాచారులకు వెళ్లే పరిస్థితి లేదు. కాబట్టి అధికారుల స్పందించి రోడ్డు నిర్మాణం చేయాలన్నారు.

-జితేందర్, కాలనీవాసి, ఆర్మూర్

గుంతలమయమైన రోడ్లతో ప్రజల ఇబ్బందులు



గుంతలమయమైన రోడ్లతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి వేళలో వాహనచోదకులుకుగా, పాదచారులకు ఈ రోడ్డు వెంట వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. వృద్ధులు, మహిళలు రాత్రివేళలో వెళ్లే కాళ్లు విరిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి.

- శ్రీనివాస్, గ్రామస్థుడు, ఆర్మూర్

జైల్ సూపరింటెండెంట్‌ను కలిసిన సిటీజన్ ఫోరం సభ్యులు

ఆర్మూర్ అర్బన్, జనవరి 4: జిల్లా కేంద్రంలో జైల్ సూపరింటెండెంట్ కళాసాగర్‌ను ఆర్మూర్ సిటీజన్ ఫోరం సభ్యులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందజేశారు. ఆయనను కలిసిన వారిలో సిటీజన్ ఫోరం డివిజన్ కో ఆర్డినేటర్ గుజరాతీ నివేదన్, సభ్యులు శ్రీనివాస్, అల్జాపూర్ రాజేశ్వర్, జ్ఞానేందర్ తదితరులు ఉన్నారు.



జైల్ సూపరింటెండెంట్‌కు శుభాకాంక్షలు చెబుతున్న సిటీజన్ ఫోరం సభ్యులు

బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్, మతోన్మాదుల దిష్టిబొమ్మ దహనం



మతోన్మాదుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఆర్మూర్ అర్బన్, జనవరి 4: ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏఐకేఎంఎస్, పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో గురువారం బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు బి. దేవరాం మాట్లాడుతూ బీజేపీ ఆర్‌ఎస్‌ఎస్ తమ మనువాద భావజాలంతో దేశవ్యాప్తంగా దళితులపై, మైనార్టీలపై దాడులకు హత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. 1818 సంవత్సరంలో మహార్ రెజిమెంట్ సైనికులు వీరోచిత పోరాటంతో మతోన్మాద పీష్వా పాలకులను అంతమెందించిన స్ఫూర్తితో నింపిన బీమకోరేగావ్‌లో శౌర్యదివాజ్ పేరుతో సందర్శించుకోవడానికి వెళ్తున్న దళితులపై మతోన్మాదులు రాళ్లు రువ్వి దళిత యువకుడిని పొట్టన పెట్టుకున్నారని గుర్తు చేశారు. దాడులకు పాల్పడిన మతోన్మాదులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో న్యూడెమోక్రసి డివిజన్ నాయకులు సుమన్, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు కిషన్,నరేందర్, సంతోష్, నిఖిల్, పాల్గొన్నారు.

గంగపుత్ర సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

ఆర్మూర్ రూరల్, జనవరి 4: ఆర్మూర్ మండలం గగ్గుపల్లి గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే ఆశన్న గారీ జీవన్‌రెడ్డికి గంగపుత్ర సంఘం సభ్యులు వినతి పత్రం అందజేశారు. గంగపుత్ర సంఘ భవన నిర్మాణానికి అనువైన స్థలం ఉందని అయిదు లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు బట్టు నరేందర్, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ మీసాల రవి, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గగ్గుపల్లి గ్రామ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గంగాధర్, కిషన్, నడ్పిగంగాధర్, రాజేశ్వర్, రాజు, చిన్నగంగాధర్, నర్సయ్య పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న గంగపుత్ర సంఘం సభ్యులు

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఎంఈవోకు వినతి

ఆర్మూర్ అర్బన్, జనవరి 4: తిరుపతిరావు కమిటి సిఫారసులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం ఆర్మూర్ ఎంఈవో రాజ గంగారాంకు వినతి పత్రం అందజేశారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ప్రతి సంవత్సరం 10 శాతం ఫీజులను పెంచుకోవాలని తిరుపతిరావు కమిటీ సిఫారసులను తిరస్కరించాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్ ఏర్పడిన వెంటనే ప్రైవేట్, కార్పొరేట్ విద్యావ్యవస్థను రద్దు చేస్తామని ప్రకటించిన సీఎం ప్రస్తుతం ప్రైవేట్, విద్యావ్యవస్థను పటిష్ఠం చేయడం కోసం కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో డివిజన్అధ్యక్షుడునరేందర్, ఉపాధ్యక్షుడు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

పీఆర్టీయూ డైరీ ఆవిష్కరణ



పీఆర్టీయూ డైరీని ఆవిష్కరిస్తున్న ఎంఈవో

ఆర్మూర్‌రూరల్,జనవరి 4: ఆర్మూర్ పట్టణంలోని ఎమార్సీభవనంలో గురువారం పీఆర్టీయూ 2018 సంవత్సరపు డైరీని మండల విద్యాధికారి రాజగంగారాం ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇ. గోపాల్,రాష్ట్రకార్యదర్శి కే. శ్రీనివాస్, బి. రమేష్ పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న యోగా శిక్షకుడు రాజేందర్

ఆర్మూర్ రూరల్, జనవరి 4: నిత్యం యోగా, ధ్యానం చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉంటారని యోగ శిక్షకుడు రాజేందర్ అన్నారు. ఆర్మూర్ మండలం మంథని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు యోగా, ధ్యానంపై అవగాహన కల్పించారు.ధ్యానం చేయడం వల్ల విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు.విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ధ్యానం చేసే పద్ధతి నేర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంశ్యామలబాయి, యోగ శిక్షకురాలు సుమతి, టీచర్లు భూమేశ్వర్, మల్కన్న, కోకిల నాగరాజు, శివదాసు, మల్లేష, నరేష్, విజయకుమారి, ఎస్ఎంసీ చైర్మన్ పిట్ల సాయిలు , విద్యార్థులు పాల్గొన్నారు

క్షత్రియ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

ఆర్మూర్ రూరల్, జనవరి 4: ఆర్మూర్ మండలం చేపూర్‌లోని క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బ్లుడానియ సీ సర్వీసెస్ హైదరాబాద్ వారు బీటెక్ విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ చిలువేరు పరమేశ్వర్ తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరైన విద్యార్థులకు ఆన్‌లైన్ రాత పరీక్ష నిర్వహించారు. పలితాలను తర్వాత తెలియజేస్తామని కంపెనీ ప్రతినిధి రవికాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్ , డైరెక్టర్ ఎం . వెంకటేశ్వర్లు, డీన్. రాంప్రసాద్, లైన్ ప్రిన్సిపాల్ నరేందర్, టీపీవో కృష్ణకుమార్, ఎంబీఏ హెచ్‌వోడీ ఏలేటి పద్మ పాల్గొన్నారు.

ఫైర్ స్టేషన్ మంజూరు చేయాలని హోంమంత్రికి వినతి



నందిపేటలో ఫైర్ స్టేషన్ నిర్మించాలని హోంమంత్రికి వినతి పత్రం అందజేస్తున్న ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి

నందిపేట, జనవరి 4: మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం(ఫైర్ స్టేషన్) ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో హోం మంత్రి నాయిని నర్సింహ రెడ్డికి ప్రజా ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. మండలంలో రెండు మేజర్ గ్రామ పంచాయతీలు, 28 గ్రామ పంచాయతీలు, 8 అనుబంధ గ్రామాలు ఉన్నాయని పేర్కొన్నారు. అంతే కాకుండా వందల కోట్ల రూపాయలతో ఫుడ్ పార్క్ నిర్మాణం జరుగుతోందని, ప్రస్తుతం మండలంలో 75వేలకు పైగా జనాభా ఉందని తెలిపారు. జిల్లాలోని పెద్ద మండలాల్లో నందిపేట రెండవదని తెలిపారు. ఎలాగైనా ఫైర్ స్టేషన్ మంజూరు చేయాలని కోరారు. దీనికి హోంమంత్రి నాయిని నర్సింహరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ ఆరెగంగాధర్, డీసీసీబీ డైరెక్టర్ కె మోహన్ రావు, ఐలాపూర్ సర్పంచ్ మీసాల సుదర్శన్, వన్నెల్(కె) మాజీ సర్పంచ్ అబ్బి గంగారాం తదితరులు ఉన్నారు.

'పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి'

ఆర్మూర్ అర్బన్, జనవరి4: పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతిసింగ్ బబ్లూ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని 16వ వార్డులో స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో భాగంగా గురువారం కాలనీ ప్రజలతో సమావేశాన్ని నిర్వహించారు. పట్టణాన్ని తీర్చి దిద్దేందుకు అందరు భాగస్వాములు కావాలన్నారు. తడి చెత్త, పోడి చెత్తను నిల్వచేసి ఆరుబయట పారవేయకుండా మున్సిపల్ చెత్త వాహనంలో చెత్తను పారవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మోత్కూరి లింగాగౌడ్, కౌన్సిలర్‌లు పండిత్‌ప్రేమ్, కొక్కుల రమాకాంత్, ఐకేపీ పీఆర్‌పీ ఉదయశ్రీ, మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వెసెక్టమీపై అవగాహన సదస్సు

ఆర్మూర్ రూరల్, జనవరి4: ఆర్మూర్ మండలం దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం కుటుంబ నియంత్రణ ఆరోగ్య కేంద్రంలో గురువారం కుటుంబ నియంత్రణ వెసెక్టమీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్య బోధకుడు ఘనపురం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుటుంబ నియంత్రణలో పురుషులదే కీలక పాత్ర అన్నారు. ఆర్మూర్‌లోని సామాజిక అస్పత్రిలో ఈనెల 11న వెసెక్టమీ పక్షోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న కుటుంబ నియంత్రణలో పురుషుల బాగస్వామ్యన్ని పెంచాలని ఇందుకు పురుషులను లెసెక్టమ చేయించుకునేలా ప్రోత్సమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇవో నాగరాజు, ఆరోగ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.

దత్తాపూర్, డొంకేశ్వర్‌లో గ్రామ సభలు

నందిపేట, జనవరి 4: మండలంలోని దత్తాపూర్, డొంకేశ్వర్ గ్రామాల్లో గురువారం గ్రామ సభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల జమా, ఖర్చులు, ఆదాయ, వ్యయాలు వినిపించారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనుల వివరాలు తెలిపారు. భవిష్యత్తులో జరుగబోయే పనుల వివరాలను తెలుసుకున్నారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగవర్ధన్, ఈవోపీఆర్‌డి రవీశ్వర్‌గౌడ్, సర్పంచ్‌లు ముత్యం లలిత, గుద్దేటి హరిదాస్, ఎంపీటీసీ సభ్యులు కుమ్మరి సురేందర్, పంచాయతీరాజ్ ఏఈ వినయ్ భాస్కర్, వార్డు సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు నారాగౌడ్ తదితరులు ఉన్నారు.



దత్తాపూర్‌లో గ్రామ సభ జరుగుతున్న దృశ్యం

రూ. 5 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌వోసీ అందజేత

ఆర్మూర్ రూరల్,జనవరి 4: ఆర్మూర్ మండలం దేగాం గ్రామానికి చెందిన బుక నర్సుబాయి అనే మహిళకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 5 లక్షల రూపాయలను ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి మంజూరు చేయించారు. ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న నర్సుబాయికి 5 లక్షల రూపాయల ఎల్‌వోసీని గురువారం హైదరాబాద్‌లో ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇట్టెడి లింగారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నందిపేటలో హైబ్రిడ్ గడ్డిజొన్న సాగుపై రైతుల దృష్టి



కంఠంలో పెరుగుతున్న హైబ్రీడ్ గడ్డి జొన్న పంట

నందిపేట,జనవరి4: నందిపేటమండలంలోని రైతులు పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడానికి ముందుకొస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న హైబ్రీడ్ గడ్డిజొన్న సాగుపై రైతులు దృష్టి సారిస్తున్నారు. పశువైద్య శాఖ అధికారుల సూచనలు, సలహాల మేరకు పోషక విలువలు ఉన్నగడ్డి(మేత)ని పశువులకు వేయలనుకుంటున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ఎస్ఎస్‌జీ హైబ్రీడ్ ప్రియ 5000 రకం గడ్డి జొన్న విత్తనాలను 50 శాతం సబ్సీడీపై అందజేసింది. 5కిలోల గడ్డి విత్తనాల బస్తా ధర. రు.180 ఉండగా. 50 శాతం సబ్సిడీపై రు.90కే అందజేసింది. విత్తనాలు పొందిన రైతులు నందిపేట, కంఠం, ఆంధ్ర నగర్, బాద్గుణ, చౌడమ్మ కొండూర్, శాపూర్, ఉమ్మెడ, బాద్గుణ గ్రామాల్లో సాగు చేస్తూన్నారు. రెండు నెలల్లో హైబ్రీడ్‌గడ్డి జొన్న పంటను మేతగా వాడుకోవచ్చని మండ పశువైద్యాధికారి డాక్టర్ లక్కం ప్రభాకర్ తెలిపారు.

ఫెస్టిసైడ్ దుకాణాల తనిఖీ

నందిపేట, జనవరి 4: మండలంలోని తల్వేద, వెల్మల్, కౌల్‌పూర్, నూత్‌పల్లి, డొంకేశ్వర్, వన్నెల్(కె) తదితర గ్రామాల్లో బుధవారం ఫెస్టిసైడ్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జి సాయికృష్ణ తనిఖీ చేశారు. స్టాకు రిజిష్టర్లను పరిశీలించారు. దుకాణాదారులు లైసెన్స్ రిన్యూవల్ చేయించడంలో జాప్యం చేయవద్దని హెచ్చరించారు. స్టాకు రిజిస్టర్లు, బిల్ బుక్కులు తప్పకుండా ఉంచాలని ఆదేశించారు. ఏ విత్తనం, ఎరువులు విక్రయించినా ఈపాస్ యంత్రం ద్వారానే జరగాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయిస్తే దుకాణాలను సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఏవో సాయికృష్ణ హెచ్చరించారు. నిర్ణీత ధరలకే అమ్మాలని కోరారు. స్టాక్ బోర్డులను దుకాణాల మందు ఉంచాలని తెలిపారు.

చర్చిలలో మౌలిక వసతులకు రూ. కోటి మంజూరు

ఆర్మూర్, జనవరి 4: ఆర్మూర్ నియోజకవర్గంలో చర్చిలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం రూ. కోటి మంజూరు చేసింది. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు ఆర్మూర్ టౌన్, రూరల్, నందిపేట్, మాక్లూర్ మండలాల పరిధిలో చర్చిలకు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. నందిపేట్, ఆంధ్రనగర్, వెల్మల్, మారంపల్లి, బోర్గాం, మాక్లూర్, మాణిక్‌బండార్, గుత్ప, ఒడ్యాట్‌పల్లి, కెనాల్‌కట్ట, మామిడిపల్లి, అడవి మామిడిపల్లి, గంగలమంద, అంకాపూర్, రాంపూర్, దేగాం, పెర్కిట్ చర్చిలకు నిధులు మంజూరయ్యాయి. నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సునీల్, ప్రభాకర్, ఆనంద్‌పాల్, యేసుదాసు, ప్రభుదాస్, హానోక్, మత్తయి, సుధాకర్, సాగర్, బబ్లూ కృతజ్ఞతలు తెలిపారు.

హైదరాబాద్ తరలి వెళ్లిన విద్యుత్ ఉద్యోగులు

ఆర్మూర్ అర్బన్, జనవరి 4: ఆర్మూర్ డివిజన్ 1104 యూనియన్ విద్యుత్ ఉద్యోగులు గురువారం డైరీ ఆవిష్కరణకు హైదరాబాద్ తరలివెళ్లారు. 1104 యూనియన్ అధ్యక్షుడు రాజేందర్, ప్రధాన కార్యదర్శి నరేందర్ నాయక్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని విద్యుత్ కార్మిక భవన్‌లో నిర్వహిచనున్న 2018 పవర్‌మెన్ డైరీ ఆవిష్కరణకు వాహనాలలో తరలివెళ్లారు.వెళ్లినవారిలో గుజ్జల గంగారాం, వేణుగోపాల్, షకిల్, నిజామోద్దిన్, గుడి మియా డేవిడ్, విద్యుత్ సిబ్బంది తరలివెళ్లారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌ను తనిఖీ చేసిన ఢిల్లీ బృందం

ఆర్మూర్‌అర్బన్, జనవరి 4: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న స్వచ్ఛ్ సర్వేక్షణ్ గురువారం ఢిల్లీ బృందం సభ్యులు తనిఖీ నిర్వహించారు. ఆయా కాలనీలలో దుకాణాలలో పర్యటించి మున్సిపల్ చేపడుతున్న పనులను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చెత్త వాహనం వస్తుందా, ఇంట్లో శుభ్రం చేసిన చెత్తను మున్సిపల్ చెత్త వాహనంలో పారవేస్తున్నార లేక ఆరుబయట పారవేస్తున్నారా అనే సమాధానాలను అడిగి తెలుసుకున్నారు.

భీమ్‌గల్‌లో లక్ష్మీనరసింహ స్వామి సప్తాహ మహోత్సవం

భీమ్‌గల్, జనవరి 4: మండల కేంద్రంలో శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో పుష్యమాసం సందర్భంగా గురువారం స్వామి వారికి హంసవాహనంపై ఊరేగించారు. ప్రతీ ఏటా పట్టణంలోని ఆలయంలో పుష్యమాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే మూడో రోజు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అందంగా అలంకరించిన హంస వాహనంపై స్వామి వారికి ఆలయ ప్రాంగణంలో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్ర మంలో పెద్ద సంఖ్యలో భక్తులు, వేధ బ్రాహ్మణులు, మహిళలు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. బఠానీ
2. PEAS
3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶.............
2. mptele ▶.............
3. lyeolw ▶.............
4. inbraow ▶.............
5. lihodya ▶.............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనజురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.



ఒరటిల్వీ ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిల్వీ(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్నతనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత



క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్ లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయుస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వీ తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.



సూక్తి

అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!


- చార్లీ చాప్లిన్



చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.

సామెత

అందరికీ శకునం చెప్పే బల్లి తాను పోయి కుడితిలో పడ్డట్టు!


జవాబులు

జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి





రోదిస్తున్న మృతుడి కుటుంబ సభ్యులు



ఇసుక ట్రాక్టర్ వెళ్లిన ఆనవాళ్లను చూయిస్తున్న బంధువులు, సంఘటన జరిగిన పక్క పొలాల్లో ఇసుక చల్లిపోయిన దృశ్యం (ఇన్‌సెట్‌లో)

బరితెగించిన ఇసుకాసురులు!

- అనుమతి లేకుండా అక్రమంగా తరలింపు
- అడ్డువచ్చిన వారిపై ఇసుక వాహనాలు ఎక్కిస్తున్న వైనం
- తాజాగా కామారెడ్డి జిల్లా పిట్లంలో ఇసుక మాఫియా ధాటికి కాందార్ బలి
- కేసును తప్పుదోవ పట్టించేందుకు అధికార పార్టీ నేతల ప్రయత్నాలు

కామారెడ్డి / బాన్సువాడ, జనవరి 4 : కామారెడ్డి జిల్లాలో ఇసుకాసురులు బరితెగిస్తున్నారు. ఇసుక మాఫియా మరింత రెచ్చిపోతూ అనుమతులు లేకుండా రాత్రికి రాత్రే ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. అడ్డువచ్చిన వారిపై ఇసుక టిప్పర్లను ఎక్కించి హతమారుస్తున్నారు. తాజాగా పిట్లం మండలం కారేగావ్ శివారులో ఇసుక ట్రాక్టరును అడ్డుకున్న కాందార్ సాయిలును గుద్దడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. ఇసుక ట్రాక్టరు స్థానిక అధికార పార్టీ నేతలు కావడంతో కేసును తప్పుదోవ తప్పించేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. పోలీసులు సైతం కాందార్ సాయిలును ఢీకొట్టింది ఇసుక ట్రాక్టర్ కాదని ఇటుక ట్రాక్టర్ అని తెలుపుతూ కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని గ్రామప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా ఇసుక మాఫియా తాకిడికి కామారెడ్డి జిల్లాలో చాలా మంది అభాగ్యులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. ఇలా ఇసుకాసురులు ఇసుకను అక్రమంగా తరలిస్తూ అదే వాహనాలతో అడ్డుకున్న వారిపై ఎక్కిస్తూ చాలా మంది ప్రాణాలు తీసిన సంఘటనలు అనేకం ఉన్నాయి.

ఇసుకాసురుల ధాటికి కాందార్ బలి

కామారెడ్డి జిల్లాలోని పిట్లం మండలం కారేగామ్ గ్రామానికి చెందిన బోయిని సాయిలు(36) మార్తాండ గ్రామానికి కాందార్‌గా పని చేస్తున్నాడు. మండలంలోని స్థానికంగా ఉండే కొందరు కారేగామ్ శివారులో గల కాకి వాగు లోంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా కొన్ని రోజులుగా తరలిస్తున్నారు. ఈ విషయం తెలిసిన కాందార్ సాయిలు బుధవారం రాత్రి కారేగామ్ శివారులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను అడ్డుకున్నాడు. ఇసుకాసురులు కాందార్‌పై నుంచే ట్రాక్టర్‌ను పోనివ్వడంతో సాయిలు అక్కడికక్కడే మృతి చెందాడని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలపడంతో కాకుండా కుటుంబ సభ్యులు సైతం పేర్కొంటున్నారు. గ్రామంలో బుధవారం రాత్రి కొన్ని ఇసుక ట్రాక్టర్లు నడిచాయని ఇసుకను కాకి వాగు నుంచి కొన్ని రోజులుగా అక్రమంగా తరలిస్తున్నారని ఆ ఇసుక ట్రాక్టర్లే కాందార్‌ని ఢీ కొన్నాయని స్థానిక గ్రామస్థులు పేర్కొంటున్నారు. కాందార్‌ను ఢీకొట్టిన ఇసుక ట్రాక్టర్ స్థానికంగా ఉండే ఓ అధికార పార్టీ నాయకుడిది అని ప్రత్యక్ష సాక్షి పోలీసులకు తెలిపినట్లు తెలుస్తోంది. కానీ పోలీసులు మాత్రం సాయిలును ఢీకొట్టింది ఇసుక ట్రాక్టర్ కాదని, ఇటుక ట్రాక్టరని పేర్కొంటున్నారు. కాగా, ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్‌ను, ఇద్దరు డ్రైవర్లు అంబయ్య, దుర్గయ్యలను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారిస్తున్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న ట్రాక్టర్ ఇటుకకు సంబంధించిందే ఉండడం.. పలు అనుమానాలకు తావిస్తోంది.

కాకీ వాగులో ఇసుక తరలింపునకు అనుమతి లేదు

● రవి, జిల్లా మైనింగ్ శాఖ ఏడీ, కామారెడ్డి

పిట్లం మండలంలోని కారేగావ్ శివారులో ఉన్న కాకీ వాగులో ఇసుక తరలింపుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి ఇవ్వలేదు. గతంలో కూడా ఈ వాగు నుంచి ఇసుక తవ్వకాలు జరగలేదు. ఆ వాగులో ఇసుక ఉన్నట్లు మా శాఖ దృష్టికి కూడా రాలేదు.

ప్రమాదానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి..

- నర్సింహారెడ్డి, వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడు, కామారెడ్డి



కారేగావ్ శివారులో కాందార్ సాయిలును ఇసుక ట్రాక్టర్ ఢీ కొనడంతోనే మృతి చెందాడు. ప్రమాదానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి. ట్రాక్టర్ యాజమాని ఎంతటి వారైనా సరే.. అతనిపై కూడా కేసు నమోదు చేయాలి. గ్రామస్థాయిలోని వీఆర్వో, వీఆర్ఏలకు ఇసుక మాఫియా వల్ల రక్షణ లేకుండా పోతుంది. అక్రమ రవాణాను అడ్డుకుంటే వాహనాలు ఎక్కించి ప్రాణాలు తీస్తున్నారు.

ఇటుక ట్రాక్టర్ ఢీకొట్టింది..

● శ్వేతారెడ్డి, కామారెడ్డి ఎస్పీ



పిట్లం మండలం కారేగార్ శివారులో కాందార్ సాయిలును ఇటుక ట్రాక్టర్ ఢీ కొట్టింది. కారేగావ్ శివారులో ఇటుకలను డంప్ చేసి తిరిగి వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదానికి కారణమైన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, ఇటుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నాం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. కాందార్ సాయిలును ఇసుక ట్రాక్టర్ ఢీ కొట్టలేదు.

రెండున్నర లక్షలిస్తా.. నోరు తెరవొద్దు!

- వీఆర్ఏ ప్రాణానికి వెలకట్టిన ఇసుక మాఫియా
- 'సెంటిమెట్.. సెటిల్‌మెంట్' దిశగా కుటుంబసభ్యులతో 'అధికార' పార్టీ నేతల చర్చలు

బాన్సువాడ, జనవరి 4 : ఇసుక మాఫియా పెట్రేగిపోతోంది. తమ దందాకు ఎవరూ.. అడ్డొచ్చినా వారిని ట్రాక్టర్లు, టిప్పర్లతో ఢీ కొట్టించి చంపేస్తోంది. అదే సమయంలో తెర వెనుక 'సెటిల్‌మెంట్లు.. సెంటిమెంట్ల'.. పర్వానికి తెర తీస్తోంది. కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కారేగాం గ్రామంలో బుధవారం రాత్రి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోబోయిన కాందార్ బోయిని సాయిలు (36)ను ఇసుకాసురులు గుద్ది చంపిన ఘటనే ఇందుకు నిలువెత్తు నిదర్శనం. గురువారం ఉదయం సాయిలును ఇసుక ట్రాక్టర్‌ను ఢీకొట్టిందన్న విషయం తెలియగానే.. తల్లి వీరవ్వ, తండ్రి శివయ్య, భార్య సాయవ్వ, కూతురు లావణ్య, కొడుకు విఠల్‌లతో పాటు బంధువులు హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకున్నారు. ప్రమాదానికి కారణమైన బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అయితే ఆ ఇసుక ట్రాక్టర్ స్థానికంగా ఓ అధికార పార్టీ నేతది కావడం.. పోలీసులు సైతం గుద్దింది ఇసుక ట్రాక్టర్ కాదని, ఇటుక ట్రాక్టర్ అని తేల్చి చెప్పడంతో.. పిట్లం మండలానికి చెందిన కొందరు అధికార పార్టీ నేతలు రంగంలోకి దిగారు. కేసును తారుమారు చేసేందుకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. కొందరు రంగంలోకి దిగి మృతుడు సాయిలు కుటుంబసభ్యులతో నేరుగా జరిపారు. తమ వాడిని ఎలాగైనా బయట పడేయాలన్న ఉద్దేశంతో సెటిల్‌మెంట్‌తో పాటు సెంటిమెంట్‌నూ జత కలిపారు. పోయిన వాడి ప్రాణాలు ఎలాగూ పోయాయని.. కేసులు, కోర్టులు అంటూ తిరిగితే పోయిన వాడి ప్రాణాలు పోతాయా..? అని సెంటిమెంట్ అస్త్రం సంధించారు. ఉన్న వారి గురించి ఆలోచించాలి కదా.. అని మృతుడి కుటుంబీకులను మచ్చిక చేసుకునే ప్రయత్నం చేశారు. భవిష్యత్‌లో సాయిలు కొడుకు, కూతురికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదే సమయంలో తక్షణమే రూ. రెండున్నర లక్షలు ఇస్తామని.. ఎక్కడా నోరు మెదపవద్దని సెటిల్‌మెంట్‌కూ దిగారు. ఈ దిశగా ఆలోచించాలని సాయిలు కుటుంబీకులకు.. వారి వారి బంధువులు, తెలిసిన వారితోనూ గ్రామానికి చెందిన ఓ అధికార పార్టీ నేత చెప్పించినట్టు విశ్వసనీయ సమాచారం.

రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

నిజామాబాద్, జనవరి4, (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిధిలో మంజీరా, గోదావరి పరీవాహక వాగులే లక్ష్యంగా ఇసుక దందా కొనసాగుతోంది. ప్రభుత్వ పథకాలకు అనుమతులు ఆ ముసుగులో ఇసుకను తవ్వుతున్నారు. అర్ధరాత్రి తరలిస్తున్నారు. మున్సిపాలిటీ, మండల కేంద్రాల శివారులో డంపులలో నిల్వ చేస్తున్నారు. ఇక్కడి నుంచి కొంతమంది టిప్పర్‌లు, లారీల ద్వారా హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. రెవెన్యూ, పోలీసు, మైనింగ్, పంచాయతీ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించడం వల్ల ఈ ఇసుక దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. కొన్నిచోట్ల స్థానిక అధికార ప్రతినిధులు సహకరించడంతో ఇసుక తవ్వకాలు చేసే వారికి భయం లేకుండా పోయింది. ఎక్కడైనా తనిఖీలు చేపడితే కిందిస్థాయి అధికారులను బెదిరించే స్థాయికి వారు వెళ్తున్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలో మంజీరా నది బిచ్కుంద మండలం నుంచి బీర్కూర్ వరకు నిజామాబాద్ జిల్లా పరిధిలోని కోటగిరి నుంచి రెంజల్ మండలం వరకు ఇసుక నిల్వలు ఉన్నాయి. ఈ ఇసుక తవ్వకాలు అన్ని ఎక్స్‌కవేటర్ల ద్వారానే చేస్తున్నారు. క్యూబిక్ మీటర్ల లెక్కన తవ్వి తీసి ఈ ఇసుకను లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లలో నింపి ఇసుకను పంపిస్తున్నారు. ఈ ఇసుక లారీల్లో కెపాసిటీకి మించి పంపిస్తున్నారు. ప్రభుత్వ పనులకు ఇచ్చిన అనుమతుల పేరిట ఎక్కువ మొత్తం నింపి మిగిలిన దాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, కామారెడ్డితో పాటు ఇతర ప్రాంతాలలోని డంపులలో నిల్వ చేసి అవసరమైన చోటుకి తరలిస్తున్నారు. మంజీరా ప్రాంతంలోని పిట్లం, బిచ్కుంద మండలాల పరిధిలో ఇసుక తవ్వకాలు చేసేవారు రాత్రి 10 నుంచి ఉదయం 4 గంటల మధ్య జాతీయ రహదారి ద్వారా రాజధానికి తరలిస్తున్నారు. రాత్రి వేళలో అక్రమంగా వాగులలో తవ్విన ఈ ఇసుకను బిచ్కుంద, పిట్లం, పెద్ద శంకరంపేట, సంగారెడ్డిల మీదుగా హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. జుక్కల్ నియోజకవర్గ పరిధిలో అధికార పార్టీకి చెందిన మండల స్థాయి ప్రజాప్రతినిధుల సహకారం అందించడం వల్లనే ఈ దందా కొనసాగుతోంది. నిజామాబాద్ జిల్లా పరిధిలో అనుమతులు ఇచ్చిన ప్రాంతాలతో పాటు అదే వాగుల పరిధిలోని ఇతర ప్రాంతాలలో తవ్వకాలు చేస్తున్నారు. రాత్రి వేళలలో కొంతమంది ఇసుకను రాత్రి వేళలో తరలిస్తున్నారు. మండలస్థాయిలో ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధుల ఒత్తిళ్ల వల్ల అధికారులు తనిఖీలు చేయడంలేదు. నెలలో కొన్నిచోట్ల వాహనాలు పట్టుకుని కేసులు పెడుతూ.. తర్వాత మమ అనిపిస్తున్నారు.గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ఒత్తిడి ఉండడం వల్ల ఎక్కువశాతం పట్టించుకోవడంలేదు. గ్రామస్థాయిలో వీఆర్ఏ, వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులకు అడ్డుకోవడం ఇబ్బందికరంగా మారుతోంది. ఈ నేపథ్యంలో పలు మార్లు ఇసుకాసురుల ఆగడాలతో అమాయకుల ప్రాణాలు పోతున్నా.. పాలకులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

[redacted] క్రైం వార్తలు..

ఫుట్ బోర్డు నుంచి పడి
బీటెక్ విద్యార్థి దుర్మరణం

భిక్నూర్, జనవరి 4: ఆర్టీసీ బస్సు ఫుట్ బోర్డు నుంచి పడి ఓ బీటెక్ విద్యార్థి మృతి చెందిన ఘటన గురువారం ఉదయం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో చోటు చేసుకుంది. నగరంలోని ఆదర్శ నగర్‌కు చెందిన మదన్(23)అనే విద్యార్థి ఆర్మూర్ మండలం పెర్కిట్‌లోని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. రోజులాగే ఉదయం 9గంటల ప్రాంతంలో బస్సు కోసం కంఠేశ్వర్ బస్టాండ్‌కు వచ్చాడు. రోజు వెళ్లే పల్లె వెలుగు బస్సులో ఎక్కాడు. అయితే బస్సులో సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఉండడంతో ఫుట్ బోర్డుపై నిలబడ్డాడు. బస్సు సుమారు 100 మీటర్లు వెళ్లగానే బస్సులోని ప్రయాణికుల తాకిడి వల్ల అదుపుతప్పి మదన్ బస్సు కిందపడ్డాడు. అతని తలపై నుంచి వెనక టైర్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న మృతుడి తల్లిదండ్రులు ఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు. మూడో టౌన్ ఎస్సై కృష్ణ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'అదనపు బస్సుల కోసం హామీ'

భిక్నూర్, జనవరి 4: ఆర్టీసీ అధికారులు ఆర్మూర్ వైపుకు ఉదయం పూట విద్యార్థుల సదుపాయం కోసం నగర సీపీ సుభాష్‌చంద్రబోస్ ఆర్టీసీ ఉన్నతాధికారులతో చర్చించారు. అవసరమైన మేర బస్సులను నడిపేందుకు చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

అక్రమ రిజిస్ట్రేషన్‌కు
పాల్పడ్డ వారిపై కేసు

బోధన్, జనవరి 4 : నిజామాబాద్ జిల్లా బోధన్‌లో వక్ఫ్‌బోర్డు భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారన్న ఫిర్యాదుపై సబ్ రిజిస్ట్రార్ రవికిరణ్‌తోపాటు మరికొంతమందిపై కేసులు నమోదయ్యాయి. సీఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. బోధన్ పట్టణంలోని సర్వే నంబర్ 665లో వక్ఫ్‌బోర్డు భూమి నాలుగు ఎకరాలు ఉంది. కొందరు ప్రయివేటు వ్యక్తులు నాలుగు ఎకరాల వక్ఫ్ బోర్డు భూమిని సంబంధిత ప్రయివేటు వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్ చేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రిజిస్ట్రేషన్ ప్రక్రియ దాదాపు ముగిసిపోవడంతో వక్ఫ్‌బోర్డు భూమిని ప్రయివేటు వ్యక్తుల పేరిట ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుటు బైఠాయించారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్‌తో పాటు ప్రయివేటు వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సీఐ వెంకటేశ్వర్లు అక్కడికి చేరుకున్నారు. సబ్ రిజిస్ట్రార్ రవికిరణ్, సబియా బేగం, షకీల్‌పటేల్, రియాజ్ వుద్దీన్‌లపై కేసులు నమోదు చేశామని సీఐ తెలిపారు. స్థలాన్ని విక్రయించిన, కొనుగోలు చేసిన ఇందుకు సహకరించిన ప్రతిఒక్కరిపై విచారణ జరిపి కేసులు నమోదు చేస్తామని సీఐ పేర్కొన్నారు. ప్రస్తుతం సబ్ రిజిస్ట్రార్ రవికిరణ్ సెలవులో ఉన్నారు. పోలీసులు విచారణ ప్రారంభించారు.

ఫైనాన్స్ రంగంలో ఆర్థిక సంక్షోభం

● కామారెడ్డిలో దివాళా తీస్తున్న ఫైనాన్స్ వ్యాపారులు ● బోర్డులు తిప్పి బిచానా ఎత్తేస్తున్న మరికొందరు..

కామారెడ్డి/ రూరల్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : కామారెడ్డి జిల్లాలో ఫైనాన్స్ రంగం సంక్షోభం నెలకొంటుంది. కొందరు ఫైనాన్స్ వ్యాపారులు దివాళా తీస్తూ ఐపీలు దాఖలు చేస్తుండగా.. మరికొందరు ఫైనాన్స్ వ్యాపారులు చీకల లోతు అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మరికొందరు వ్యాపారులు అమాయక ప్రజలను బుట్టలో వేసుకుని ఫైనాన్స్ పేరిట డబ్బులు వసూలు చేస్తూ చివరకు బోర్డులు తిప్పి బిచానా ఎత్తివేస్తున్నారు. చీటీలు, ఫైనాన్స్ వ్యాపారాల్లో అప్పులు కావడంతో ఓ వ్యాపారి ఆత్మహత్య చేసుకోగా, మరో ఫైనాన్స్ వ్యాపారి ఐపీ దాఖలు చేయడంతో వ్యాపారుల్లో ఆందోళన మొదలైంది. గతంలోనూ చాలా మంది ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, ధాన్యం వ్యాపారులు ఐపీలు పెట్టిన సంఘటనలు అనేక ఉన్నాయి.

● వ్యాపార పరంగా

వెలుగు వెలిగిన కామారెడ్డి..

కామారెడ్డి జిల్లా కేంద్రం ఒకప్పుడు వ్యాపారంలో ఒక వెలుగు వెలిగింది. కామారెడ్డి పట్టణాన్ని కేంద్రంగా చేసుకుని నిజామాబాద్, కరీంనగర్, మెదక్ మూడు జిల్లాల కూడలిగా వ్యాపార వర్గానికి ఉండేది. జిల్లా కేంద్రంగా కామారెడ్డి మారడంతో వ్యాపారాలు మరింత మెరుగయ్యాయి. గతంలో బెల్లం, బంగారం, వస్త్ర వ్యాపారాలు జోరుగానే సాగుతుండేవి. కామారెడ్డి పట్టణం మీదుగా జాతీయ రహదారితో పాటు రైలు మార్గం ఉండడమే కాకుండా ఇటీవల పట్టణం జిల్లా కేంద్రంగా ఏర్పడడంతో ఫైనాన్స్ రంగంలో వ్యాపారులు చాలానే పెట్టుబడులు పెట్టారు. రియల్ ఎస్టేట్, ఇండస్ట్రియల్ రంగాల్లోనూ అభివృద్ధి చెందుతోంది. ఈ నేపథ్యంలో పలువురు వ్యాపారులు, రియల్ ఎస్టేట్, ధాన్యం వ్యాపారాల్లో చాలానే పెట్టుబడులు పెడుతూ.. లాభాలు గడించడం, అదే స్థాయిలో అప్పులు కూడా చేస్తూ వచ్చారు.

● దెబ్బతీస్తున్న రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ రంగాలు

కామారెడ్డి పట్టణంలో చాలా మంది వ్యాపారులు వివిధ వ్యాపారాలు చేస్తున్నప్పటికీ రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ రంగంలోనూ పెట్టుబడులు పెడుతూ వచ్చారు. చివరకు రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ రంగాలు దెబ్బతినడంతో వ్యాపారులు సైతం చితికల పడుతున్నారు. దీంతో ఫైనాన్స్ రంగంపై తీవ్ర ప్రభావం పడుతోంది. కామారెడ్డి పట్టణంలో చాలా మంది ఫైనాన్స్, చీటీల వ్యాపారాలు చేస్తున్నారు. చీటీలు, ఫైనాన్స్‌లలో నెల నెలా డబ్బులు జమ చేస్తూ నెలకొకరికి ఇస్తారు. నెల నెలా డబ్బులు కట్టాల్సిన వారు కట్టకపోవడం, డబ్బులు తీసుకున్న వారు తిరిగి చెల్లించకపోవడంతో ఫైనాన్స్, చీటీల వ్యాపారం దివాళా దిశగా పయనిస్తోంది. ఇలా తెచ్చిన అప్పులు కట్టలేక చివరకు కోర్టును ఆశ్రయించి ఐపీలు పెడుతున్నారు.

● పక్షం రోజుల్లో ఇద్దరు వ్యాపారుల ఐపీ

పక్షం రోజుల్లోనే ఇద్దరు ఫైనాన్స్ వ్యాపారులు ఐపీలు పెట్టడంతో వ్యాపార వర్గాల్లో కలకలం రేపుతోంది. కామారెడ్డి పట్టణానికి చెందిన ఓ ఫైనాన్స్ వ్యాపారి ఐపీ పెట్టినట్లు బాధితులు పేర్కొంటున్నారు. సదరు ఫైనాన్స్ వ్యాపారి సుమారు 41 మంది వ్యాపారుల వద్ద రూ.2 కోట్ల వరకు బాకీ ఉన్నాడు. దీంతో వారి వేధింపులు తాళలేక చివరకు కోర్టును ఆశ్రయించి ఐపీ పెట్టుకున్నట్లు తెలిసింది. 15 రోజుల క్రితం మరో ఫైనాన్స్ వ్యాపారి చీటీల పేరుతో రూ.5 కోట్ల వరకు టోకరా వేసి బోర్డు తిప్పేసి దివాళా పేరుతో బిచానా ఎత్తేశాడు. చివరకు తాను ఫైనాన్స్ రంగంలో అప్పుల్లో కూరుకుపోయానంటూ కోర్టును ఆశ్రయించి ఐపీ దాఖలు చేశాడు. ఇలా పక్షం రోజుల్లోనే ఇద్దరు ఫైనాన్స్ వ్యాపారులు దివాళా తీయడంతో వ్యాపార రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.



మృతుడు సతీష్‌కుమార్

అప్పుల బాధతో చీటీల వ్యాపారి ఆత్మహత్య

కామారెడ్డి రూరల్, జనవరి 4: కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి మండలం క్యాసంపల్లి శివారులో అప్పుల బాధతో ఓ చీటీల వ్యాపారి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు గురువారం దేవునిపల్లి పోలీసులు తెలిపారు. వివరాలిలాఉన్నాయి. కామారెడ్డి పట్టణంలోని పెద్దబజార్‌కు చెందిన బత్తయ్యల సతీష్(42) అనే వ్యక్తి కామారెడ్డిలో నాలుగేళ్లుగా చీటీల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. అయితే ఇతనికి చీటీలకు సంబంధించి రూ.35లక్షల వరకు డబ్బులు రావాల్సి ఉందన్నారు. అతనికి సకాలంలో డబ్బులు ఇవ్వకపోవడంతో ఇతరుల వద్ద సుమారు రూ.20 లక్షల వరకు తీసుకుని కట్టినట్లు తెలిపారు. ఇతను తీసుకున్న డబ్బులను తిరిగి చెల్లించాలని ఇచ్చిన వారు సతీష్‌పై ఒత్తిడి తీసుకువచ్చారన్నారు. గత కొన్ని రోజులుగా డబ్బుల కోసం తీవ్ర ఒత్తిడి చేయడంతో మనోవేదనకు గురైనట్లు పేర్కొన్నారు. బుధవారం ఉదయం పిల్లలకు టిఫిన్ ఇచ్చి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లాడని కుటుంబీకులు తెలిపారు. అయితే ఉదయం వెళ్లిన సతీష్ రాత్రి వరకు రాకపోవడంతో అతని స్నేహితులు, బంధువుల వద్ద వాకబు చేసినా ఎలాంటి సమాచారం అందలేదన్నారు. గురువారం కామారెడ్డి మండలం క్యాసంపల్లి శివారులో గుర్తుతెలియని వ్యక్తి శవం ఉందనే సమాచారంతో అక్కడికి కుటుంబీకులు వెళ్లి చూడగా సతీష్ మృతదేహమేనని గుర్తించారు. అయితే కుటుంబీకులు మాత్రం డబ్బుల కోసం ఆత్మహత్య చేసుకోవాల్సిన పిరికివాడు కాదని, అతను చాలా ధైర్యవంతుడని పేర్కొన్నారు. ఎవరో అతన్ని మానసికంగా వేధించడమో, లేక చంపి ఉంటారోనని అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు మృతుని సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు. భార్య రుతిక, కూతురు సాత్విక ఉన్నారు.

52 కిలోల క్లోరో హైడ్రేడ్ స్వాధీనం

● కామారెడ్డి జిల్లాలో ముగ్గురి అరెస్టు ● మరో ఆరుగురిపై కేసు

కామారెడ్డి, జనవరి 4: తెల్ల కల్లులో కలిపే క్లోరో హైడ్రేడ్ మత్తు పదార్థాన్ని 52 కిలోల మేర కామారెడ్డి ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం జంగంపల్లిలో చోటు చేసుకుంది. గురువారం కామారెడ్డి ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. భిక్కనూరు మండలం జంగంపల్లిలోని టీఎఫ్‌టీ కల్లు దుకాణానికి 2 కిలోల క్లోరో హైడ్రేడ్ టీఎఫ్‌టీ లైసెన్సును మైపాల్‌గౌడ్ కలిగి ఉన్నాడు. అతని ఇంట్లో సోదాలు జరుపగా 52 కిలోల క్లోరో హైడ్రేడ్ గల 2 సంచులు లభించాయని ఎక్సైజ్ కమిషనర్ డెవిడ్ రవికాంత్ తెలిపారు. ఈ కేసుతో సంబంధం ఉన్న జంగంపల్లికి చెందిన భూమన్నగారి సిద్ధాగౌడ్, కందులూరి నరేష్ గౌడ్, మీసాల ప్రవీన్‌గౌడ్‌లను అరెస్టు చేశారు. అదే గ్రామానికి చెందిన ఆరు గురు టీఎఫ్‌టీ లైసెన్స్ కలిగిన మైపాల్‌గౌడ్, స్వామిగౌడ్, కేతర్ ప్రసాద్‌గౌడ్, ఎల్ రమేశ్‌గౌడ్, కే.శ్రీనివాస్‌గౌడ్, ఆర్.తిరుపతి గౌడ్ పరారీలో ఉన్నారు. ఆరుగురి టీఎఫ్‌టీ లైసెన్స్‌లను రద్దు చేశారు. క్లోరోహైడ్రేడ్ కిలోకు రూ.500 నుంచి రూ.1000 ఉంటుంది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో క్లోరో హైడ్రేడ్ రవాణా అవుతున్నట్లు సమాచారం ఉందని కమిషనర్ తెలిపారు. గతంలో ట్రావెల్ బస్సుల్లో 56 కిలోల క్లోరో హైడ్రేడ్‌ను స్వాధీనం చేసుకుని, ఆ బస్సును సీజ్ చేసినట్లు తెలిపారు. మరో ప్రైవేట్ బస్సుల్లో 40 కిలోల క్లోరో హైడ్రేడ్ రవాణా అవుతుందని బస్సు యాజమాని సమాచారం ఇవ్వడంతో 40కిలోల క్లోరోహైడ్రేడ్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరో కేసులో 54 కిలోల ఆల్ప్రోజోలం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, కామారెడ్డి ఎక్సైజ్ సీఐ ఫణిందర్‌రెడ్డి, భిక్కనూరు ఎక్సైజ్ ఎస్సై రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ పోలీసులకు
రాష్ట్రస్థాయి అవార్డులు

సుభాష్‌నగర్, జనవరి 4: గుడుంబా నియంత్రణకు కృషి చేసిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖకు చెందిన ఏడుగురు సిబ్బందిని డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్‌మెంట్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ మెమెంటో, ప్రశంసాపత్రాలతో సత్కరించారు. వారిని నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ అభినందించారు.

● అవార్డు గ్రహీతలు వీరే..

మహ్మద్ సాధిక్ అలీ, (పీ అండ్ ఈ ఏఐ ఎస్ఐ ఎన్ఫోర్స్‌మెంట్), జె.మధుబాబు, (పీ అండ్ ఈఐ ఏసి ఎన్ఫోర్స్‌మెంట్), పటేల్‌భానోత్ (పీ అండ్ ఈఎస్ఐ, ఎస్ హెచ్‌వో మోర్తాడ్), డి.నాగరాజు (పీ అండ్ ఈఎస్ఐ, ఎస్‌హెచ్‌వో కామారెడ్డి), కె.ధర్మేందర్ (పీ అండ్ ఈసీ, ఏసి ఎన్ఫోర్స్‌మెంట్), ఆర్.కవిత (పి అండ్ ఈసి డీటీఎఫ్ నిజామాబాద్), కె.అవి నాష్ (పీ అండ్ ఈసీఎస్‌హెచ్‌వో ఎల్లారెడ్డి).

అయ్యప్ప దీక్ష స్వామిపై
చేయి చేసుకున్న హెడ్ కానిస్టేబుల్

బాన్సువాడ/నస్రుల్లాబాద్, జనవరి 4: అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వామిపై హెడ్ కానిస్టేబుల్ మానవత్వాన్ని మరిచి చితకబాదాడు. దీంతో అయ్యప్ప స్వామి తోటి స్వాములకు తన గోడును వెల్లబోసుకోవడంతో స్వాములందరూ ప్రధాన రహదారిపై బైఠాయించి రెండు గంటల పాటు రాస్తారోకో, ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంఘటన కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామానికి చెందిన సావిత్రిబాయి ఇంటి పక్క వారు గొడవ పడటంతో మంగళవారం నస్రుల్లాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రెండు రోజుల అనంతరం సావిత్రి భర్త బాలకృష్ణ స్వామి నస్రుల్లాబాద్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు అనే దానిపై పోలీసులతో మాట్లాడారు. ఫిర్యాదు పత్రానికి సంబంధించిన ఫొటోను తన సెల్ ఫోన్‌లో తీసుకునేందుకు ప్రయత్నించాడు. అక్కడే ఉన్న హెడ్ కానిస్టేబుల్ అజ్మత్ బాలకృష్ణ స్వామిపై చేయి చేసుకున్నాడు. దీంతో బాలకృష్ణ స్వామి వెంటనే బయటకు వచ్చి తన గోడును తోటి దీక్ష స్వాములతో వెల్లబోసుకున్నాడు. దీక్ష స్వాములపై హెడ్ కానిస్టేబుల్ చేయి చేసుకోవడం ఎంత వరకు సమంజసమని అయ్యప్ప స్వాములు ప్రశ్నిస్తున్నారు. హెడ్ కానిస్టేబుల్ తీరుపై వారు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అయ్యప్ప స్వాములతో బీజేపీ, బీజేవైఎం, ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు నస్రుల్లాబాద్‌కు విచ్చేసి హెడ్ కానిస్టేబుల్ తీరుకు నిరసనగా ప్రధాన రహదారిపై బైఠాయించారు. హెడ్ కానిస్టేబుల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. వందలాది మంది అయ్యప్ప స్వాములకు మద్దతుగా నిలిచి పోలీసుల తీరుపై మండిపడ్డారు. వందలాది మంది రాస్తారోకో చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సముదాయించేందుకు ప్రయత్నించారు. హెడ్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసేంత వరకు ఆందోళనను విరమించేది లేదని భీష్మించుకున్నారు. దీంతో డీఎస్పీ సంఘటన స్థలానికి చేరుకుని అయ్యప్ప స్వాములతో మాట్లాడారు. హెడ్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేస్తే కానీ ఆందోళన విరమించమని డీఎస్పీతో తెల్చి చెప్పారు. దీంతో అయ్యప్ప స్వాములు ఆందోళనను మరింత ఉధృతం చేశారు. హెడ్ కానిస్టేబుల్‌కు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

● ఎస్పీ కార్యాలయానికి అటాచ్‌మెంట్

హెడ్ కానిస్టేబుల్ అజ్మత్‌పై ఎట్టకేలకు పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. అజ్మత్‌ను ఎస్పీ కార్యాలయానికి అటాచ్‌మెంట్ చేస్తున్నట్లు డీఎస్పీ నర్సింహారావు ఆందోళనకారులకు హామీ ఇచ్చారు. దీంతో అయ్యప్ప దీక్ష స్వాములు ఆందోళనను విరమించారు.

అయ్యప్ప స్వామిపై అకారణంగా చెయ్యి చేసుకున్న హెడ్ కానిస్టేబుల్ అజ్మత్‌ను శుక్రవారం సస్పెండ్ చేస్తున్నట్లు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయకుంటే ఉభయ జిల్లాల్లో బంద్‌కు పిలుపు ఇవ్వనున్నట్లు అయ్యప్ప గురుస్వామి గురు వినయ్ హెచ్చరించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 6, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు అదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జూలైలోగా పునరుజ్జీవం పూర్తయ్యేనా?

▸ మందగించిన పంప్‌హౌస్ పనులు ▸ ఒక ఎక్స్‌కావేటర్, టిప్పర్‌తోనే తవ్వకాలు ▸ నాలుగు నెలల్లో పురోగతి అంతంతే

ఆర్మూర్, జనవరి 4: శ్రీరాంసాగర్ పునరుజ్జీవం పనులు జూలైలోగా పూర్తవుతాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వరద కాలువ రెగ్యులేటర్ వద్ద పంప్ హౌస్ పనులు మొదట్లో చురుగ్గా సాగినా, ప్రస్తుతం మందకొడిగా సాగుతున్నాయి. పనులు ప్రారంభమై నాలుగు నెలలు గడిచినా ఇంకా తవ్వకాలే జరుగుతున్నాయి. సిమెంట్ పనులు మొదలు కాలేదు. ఈ పనులకు సంబంధించి ప్రస్తుతం ఒక ఎక్స్‌కావేటర్, టిప్పర్ మాత్రమే నడుస్తున్నాయి. ప్రస్తుత పనుల తీరు చూస్తుంటే మరో నెల రోజుల వరకు సిమెంట్ పనులు మొదలయ్యే అవకాశాలు కనిపించడం లేదు. శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకం కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగం. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం పనుల పురోగతిని ముఖ్యమంత్రి కేసీఆర్, నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల పనుల పర్యవేక్షణకు కరీంనగర్ వచ్చి, ఏరియల్ సర్వే చేశారు. మంత్రి హరీష్‌రావు సైతం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి సంబంధించి పనులు కింది భాగంలో చురుగ్గా సాగుతున్నాయి. శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకానికి సంబంధించి వరద కాలువ హెడ్ రెగ్యులేటర్ వద్ద పంప్‌హౌస్ పనులు మిగతా పనుల మాదిరి వేగంగా జరగడం లేదు. ఈ పథకం ఇంజనీరింగ్ చీఫ్ అనిల్‌కుమార్ ఇటీవల పోచంపాడ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జూలైలోగా అర టీఎంసీ తీసుకువస్తామని చెప్పారు. కానీ పనుల తీరు చూస్తుంటే జూలైలో పూర్తయ్యే అవకాశం కనిపించడం లేదు. పనులు ప్రారంభించి ఇప్పటికే నాలుగు నెలలు గడిచిపోయింది. మరో ఆరునెలలు మాత్రమే ఉంది. ఇకనుంచి పనుల్లో వేగం పెంచితేనే నిర్ణీత సమయంలో పూర్తయ్యే అవకాశముంది.

శ్రీరాంసాగర్‌కు పునరుజ్జీవం

ఈ పథకం పూర్తయితే శ్రీరాంసాగర్‌కు పుష్కలంగా నీరొచ్చే అవకాశముంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి గోదావరి నది మీద 1964లో శంకుస్థాపన చేశారు. అప్పట్లో నీటి లభ్యత బాగా ఉండేది. ఎగువ భాగంలో అక్రమ ప్రాజెక్టులు నిర్మించడం, వర్షాలు తగ్గడంతో నీటి లభ్యత 54 టీఎంసీలకు పడిపోయింది. దీంతో ఆయకట్టు మొత్తానికి సాగునీరందడం లేదు. ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయం వైపు దృష్టిసారించాల్సి వచ్చింది. ప్రభుత్వం కాళేశ్వరం నీళ్ల ఎత్తిపోతల ద్వారా, రివర్స్ పంపింగ్‌తో శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి తీసుకువచ్చేందుకు రూపకల్పన చేసింది. గోదావరి నదిలో కాళేశ్వరం వద్ద నీటి లభ్యత ఎక్కువగా ఉండడంతో అక్కడినుంచి నీరు తరలించాలని నిర్ణయించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద మూడు ఎత్తిపోతల పథకాలు నిర్మించి ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి చేరుస్తారు. అక్కడినుంచి రెండు టీఎంసీల నీరు 102 కిలోమీటరు వద్ద వరద కాలువలో కలుపుతారు. ఇందులో ఒక టీఎంసీ శ్రీరాంసాగర్‌కు, మరో టీఎంసీ కిందకు వెళ్తుంది. శ్రీరాంసాగర్‌కు అరవై రోజుల పాటు రోజుకు ఒక టీఎంసీ చొప్పున 60 టీఎంసీల నీరు వస్తుంది. శ్రీరాంసాగర్ నుంచి మిడ్‌మానేరు వరకు ఇదివరకే కాలువ ఉంది. 102 కిలోమీటర్ల నుంచి ఎగువకు వరద కాలువలో రివర్స్ పంపింగ్ చేస్తారు. 73 కిలోమీటర్ల వద్ద ఒక పంప్ హౌజ్, 34 కిలోమీటరు, జీరో పాయింట్ వద్ద మొత్తం మూడు పంప్‌హౌస్‌లు నిర్మిస్తారు. జీరో పాయింట్ వద్ద నిర్మిస్తున్న పంప్‌హౌస్ పనులు మందకొడిగా సాగుతున్నాయి.



వరద కాలువ జీరో పాయింట్ వద్ద కొనసాగుతున్న పంప్‌హౌజ్ పనులు

చైనాలో తయారవుతున్న పంపులు

పంప్‌హౌస్‌లో ఏర్పాటుచేయనున్న పంపులు చైనాలో తయారవుతున్నాయి. ఇదివరకే వీటి తయారీకి ఆర్డర్ ఇచ్చారు. ఒక్కో పంప్‌హౌస్‌లో ఎనిమిది వంతున మొత్తం 24 పంపులు ఏర్పాటుచేస్తారు. ఒక్కో పంపు 1,450 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తుంది. జూలైలోగా ఒక్కో పంప్ హౌస్‌లో నాలుగు పంపులు ఏర్పాటుచేసి, అర టీఎంసీ శ్రీరాంసాగర్‌కు చేర్చాలని ఇంజనీర్లు లక్ష్యం నిర్ధేశించుకున్నారు.

రూ.927 కోట్లకు కాంట్రాక్టు ఒప్పందం

శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1,067 కోట్లు మంజూరుచేసింది. దేశంలో పేరొందిన నవయుగ కంపెనీ ఈ కాంట్రాక్టును దక్కించుకుంది. 927 కోట్లకు ఆగస్టు 24న అగ్రిమెంట్ చేసుకుంది. 15 నెలల్లో పూర్తిచేయాలనే గడువుండగా, అంతకుముందే సాగునీరందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

12.45 లక్షల ఎకరాల స్థిరీకరణ

శ్రీరాంసాగర్ కింద సుమారు 12.45 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించనున్నారు. నిజామాబాద్, నిర్మల్ జిల్లాలతోపాటు లోయర్ మానేరు వరకు 6.25 లక్షల ఎకరాల ఆయకట్టుంది. కొత్తగా 6.20 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తారు. కొత్త ఆయకట్టు నిజామాబాద్, నిర్మల్ జిల్లాలకు చెందినది. నిజామాబాద్ జిల్లాలో గతంలో ప్రాణహిత, చేవెళ్ల కింద 21, 22 ప్యాకేజీలు చేపట్టారు. ప్రస్తుతం వాటిని యథావిధిగా కొనసాగిస్తున్నారు. ఈ రెండు ప్యాకేజీల కింద బాల్కొండ, నిజామాబాద్ రూరల్, కామారెడ్డి ప్రాంతాలకు చెందిన 4.40 లక్షల ఎకరాలకు సాగునీరందుతుంది. నిర్మల్ జిల్లాలో 27, 28 ప్యాకేజీల కింద లక్ష ఎకరాలు, ఎత్తిపోతల పథకాల కింద 80 వేల ఎకరాలకు నీరందిస్తారు. గుత్ప, అలీసాగర్ ఎత్తిపోతల కింద 93 వేలు, లక్ష్మి ఎత్తిపోతల కింద 36 వేలు, సరస్వతీ కాలువ కింద 36, లోయర్ మానేరు వరకు కాకతీయ కింద 4.50 లక్షల ఎకరాలకు ఇది వరకే సాగు నీరందుతోంది. లోయర్ మానేరు వరకు ఇదివరకే ఉన్న ఆయకట్టుతో పాటు, ప్రతి పాదిత కొత్త ఆయకట్టుకు 123 టీఎంసీల నీరు అవసరమవుతుంది. తాగునీటికి మిషన్ భగీరథకు 6.5 టీఎంసీలు, కాలువ ద్వారా కోరుట్ల, మెట్‌పల్లి, జగిత్యాల్, తదితర పట్టణాలకు ఎనిమిది టీంఎసీల నీరు అవసరం ఉంది. పునరుజ్జీవం పథకం కారణంగా ఈ ప్రాంతం సస్యశ్యామలం కానుంది. తొందరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

'అంధులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి'

ఇందూరు, జనవరి 4: అంధులు ఆత్మ విశ్వాసంతో మెలిగి, ప్రభుత్వం అందిస్తున్న స హకారంతో అత్యున్నత స్థానాల్లో నిలవాలని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లూయీస్ బ్రెయిలీ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అంధ, దివ్యాంగ, మానసిక దివ్యాంగుల సంక్షేమానికి అనేక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. అంధుల అభ్యున్నతికి స్వచ్ఛంద సంస్థలు కృషిచేస్తున్నాయన్నారు. తనలోని వైకల్యాన్ని జయించిన లూయీస్ బ్రెయిలీ అంధులకు లిపి కనిపెట్టారన్నారు. ఈ లిపి ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల్లో సైతం అంధ విద్యార్థులు రాణిస్తున్నారని పేర్కొన్నారు. కష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని నిరూపిస్తున్నారన్నారు. అంధుల కోసం రిసోర్స్ కేంద్రం ఉన్నందున అందులోనే లూయీస్ బ్రెయిలీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేస్తామన్నారు. మరో విశిష్ట అతిథి మేయర్ సుజాత మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వానికి అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం తరపున ఎలాంటి సహకారమైనా అందించేందుకు ముందుంటామన్నారు. ఐసీడీఎస్ రీజనల్ ఆర్గనైజర్ బంగారు నవనీత మాట్లాడుతూ, విధి వక్రీకరించి అంధులుగా ఉన్నవారికి సమాజం ఆదరించాలన్నారు. అన్ని రంగాల్లో అంధులు ముందుకుసాగేలా ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. అనంతరం అంధులకు విశేష సేవలందిస్తున్న స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతిని ఇన్‌చార్జి కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంధ విద్యార్థులు చేపట్టిన యోగాసనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఐసీడీఎస్ సంక్షేమాధికారిణి స్రవంతి, ఐసీడీఎస్ అధికారి చైతన్యకులకర్ణి, అంధ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్, సిద్దయ్య, జ్యోతి, అంధ విద్యార్థులు పాల్గొన్నారు.



యోగాసనాలు వేస్తున్న అంధ విద్యార్థులు

రాష్ట్రంలో రైతులకు భరోసా లేదు

▸ అసెంబ్లీ మాజీ స్పీకర్ కేఆర్ సురేష్‌రెడ్డి

ఆర్మూర్, జనవరి 4: రాష్ట్రంలో రైతులకు భరోసా లేని పరిస్థితులున్నాయని అసెంబ్లీ మాజీ స్పీకర్ కేఆర్ సురేష్‌రెడ్డి విమర్శించారు. స్థానికంగా గురువారం విలేకరులతో మాట్లాడుతూ, మద్దతు ధరలేని పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మద్దతు ధర లేని పంటల ధరలు పడిపోయినప్పుడు ఎంఐఎస్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పసుపు ధర పడిపోతే ఎంఐఎస్ కింద మార్క్‌ఫెడ్‌తో క్వింటాలుకు రూ.4,500 చెల్లించి కొనుగోలు చేయించామని, దీంతో మార్కెట్‌లో ధర 16 వేలకు పెరిగిందన్నారు. 2008లో 16 వేలు పలికిన పసుపు ధర 2018లో కేవలం ఆరువేలు మాత్రమే ఉండడం దారుణమన్నారు. టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల హామీమేరకు ఎంఐఎస్ కింద కొనుగోలుకు రూ.2వేలు బడ్జెట్‌లో ఎందుకు కేటాయించలేదని ఆయన ప్రశ్నించారు. పసుపు బోర్డు ఏర్పాటుపై ఎంపీ కవిత మూడేళ్లుగా ప్రకటనలకే పరిమితమయ్యారన్నారు. ఎర్రజొన్నల కొనుగోలుకు 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.35 కోట్లు విడుదల చేసిందని గుర్తుచేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం 9 కోట్లు విడుదల చేసినప్పటికీ ఆ తర్వాత రైతులను ఎందుకు ఆదుకోవడం లేదన్నారు. వ్యవసాయోత్పత్తుల ఎగుమతి జోన్ ఏర్పాటుకు ప్రయత్నం జరగడం లేదన్నారు. ఒడిశా, బీహార్ వంటి రాష్ట్రాల్లో ఈ జోన్లు ఉండగా, తెలంగాణలో ఒక్కటీ లేదన్నారు. కాంగ్రెస్ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్సార్ జలయజ్ఞం ప్రవేశపెట్టి, ప్రతిపాదిత ప్రాజెక్టుల వద్ద రైతుల సమక్షంలో సమీక్షాస మావేశం నిర్వహించారని, జిల్లాలోని కోస్లీవద్ద సమీక్షా సమావేశం నిర్వహించి అలసత్వం చూపిన వారిని సస్పెండ్ చేశారన్నారు. ఆర్మూర్ మండలం ఆలూరులో ఈనెల 6న నిర్వహించనున్న రైతు సదస్సు రైతు సమస్యల పరిష్కారానికి వేదిక అవుతుందన్నారు. మద్దతు ధర లేని పంటలకు ఎంత ఖర్చు చేస్తున్నారు, ఎంత గిట్టుబాటు కల్పించాలనే విషయమై రైతుల అభిప్రాయం తీసుకుని, అక్కడే కాంగ్రెస్ విధానానికి రూపకల్పన చేస్తామన్నారు. ఇక్కడే ధర ఎంత కల్పిస్తామనేది కాంగ్రెస్ నాయకులు ప్రకటించే అవకాశముందన్నారు. మద్దతు ధరలు లేని పసుపు, ఎర్రజొన్న, సజ్జ పంటలపై విధానం ప్రకటిస్తామన్నారు. సదస్సుకు పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, షబ్బీర్ అలీ, కిసాన్‌ఖేత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. కోదండరెడ్డి హాజరవుతారన్నారు. డీసీసీ అధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్, డీ.రాజారాం యాదవ్, నిజామాబాద్ ఏఎంసీ మాజీ అధ్యక్షుడు కే.నగేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సురేష్‌రెడ్డి

ఆధ్యాత్మికం



నిజామాబాద్‌లో అయ్యప్ప పడి పూజ చేస్తున్న దృశ్యం


భక్తి ప్రపత్తులతో అయ్యప్ప పడిపూజ

నిజామాబాద్‌కల్చరల్, జనవరి 4 : అయ్యప్ప స్వాముల అయ్యప్ప నామ స్మరణల మధ్య భక్తి ప్రపత్తులతో అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. గురువారం నిజామాబాద్ నగరంలోని గాజుల్‌పేట్‌లో గురుస్వామి అంజయ్య నేతృత్వంలో ఇల్లెందుల ప్రభాకర్ పూజను జరిపారు. ముందుగా గణపతి పూజతో ప్రారంభించిన పడిపూజ గౌరీ, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప పూజతో సాగింది. ఉత్సవ విగ్రహానికి వేదమంత్రోచ్చారణల మధ్య పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చక్కెర, వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాలు చేశారు. స్వామికి నూతన వస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో అలంకరించి దూపాన్ని సమర్పించారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తుల నామస్మరణ చేయగా అయ్యప్ప దీక్ష స్వాములు స్వామికి పుష్పార్చన చేశారు. అనంతరం జరిగిన భిక్షలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సంకటాలను హరించే చవితి

- నేడు సంకష్టహర చవితి
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు

నిజామాబాద్ కల్చరల్, జనవరి 4 : భక్తుల పాలిట సంకటాలను తొలగించే గణనాథుడికి విశేషపూజలు నిర్వహించే చవితి సంకష్టహర చవితి. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గణపతి దేవాలయాల్లో శుక్రవారం సంకష్టహర చతుర్థి పూజలు జరగనున్నాయి. గణపతికి ఇష్టమైన కృష్ణపక్ష చవితిని సంకష్టహర చవితి అని పిలుస్తారు. సంకష్టహర చవితి రోజున రాత్రి 8.48 నిమిషాలకు ఉపవాసదీక్షను పాటించి చంద్రదర్శనంతో ఉపవాసదీక్షను విరమిస్తారు. గణపతి ఆలయాల్లో గణపతికి ఈ రోజున అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు జరుపుతారు. గణపతికి ప్రతీకరమైన మందార పువ్వులు, గరికతో భక్తులు పూజలు నిర్వహిస్తారు. పుష్యమాసం సంకష్టహర చవితి కావడంతో భక్తులు గణపతికి విశేష పూజలు నిర్వహించనున్నారు. పలు ఆలయాల్లో ఈ రోజు గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానాలను చేపడతారు. సంకష్టహర చవితివ్రత నియమాన్ని పాటించే భక్తులకు, గణపతి వారి కష్టాలను తొలగిస్తాడని నమ్మకం. గణపతి దేవాలయాల్లో ఈ రోజున అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, గణపతి హోమాలు, గరిక పూజ, మోదకపూజ జరుగుతాయి. గ్రాహచార రిత్య గ్రహదోషాలు ఉన్నవారు వ్రత నియమాన్ని పాటించి, పూజలు చేసిన గ్రహదోషాలు తొలిగిపోతాయని వేద పండితులు పేర్కొన్నారు. గణాలకు అధిపతి అయిన గణపతికి పూజలు నిర్వహిస్తే సకల శుభాలు కలుగుతాయని, సంకష్ట చతుర్థి వ్రతంతో కష్టాలు తొలిగిపోతాయని భక్తులు విశ్వసిస్తారు. సంకష్టహర చవితినిపురస్కరించుకుని శుక్రవారం గణపతి ఆలయాల్లో విశేష పూజలు జరగనున్నాయి.





ఇల్లే వైద్యశాల

- పోపుల పెట్టెలోనే ఎన్నో ఔషధాలు
- ఇవి ఉంటే ఆరోగ్యం మీ వెంటే..

(● సంజీవ్ కుమార్ గుడ్ల)

మీరు స్థూలకాయంతో అవస్థలు పడుతున్నారా..? అయితే ప్రతీరోజు వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోండి. ఒక్క నెలలోనే మీ శరీరంలో వచ్చే మార్పులు చూసుకోండి. మీరు అజీర్తితో ఇబ్బంది పడుతున్నారా? చిన్న చిన్న అల్లంసొంటి ముక్కలను భోజనానికి ముందు ఉప్పుతో కలిపి తినండి. అతి తక్కువ వ్యవధిలోనే అజీర్తి తగ్గడంతో పాటు ఆకలి కూడా ఎక్కువవుతుంది. మనం నిత్యం ఇంట్లో ఉపయోగించే పసుపు, వెల్లుల్లి, ధనియాలు, ఆవాలు, మిరియాల వంటి వంట పదార్థాల వల్ల దీర్ఘకాలిక జబ్బులు మినహాయించి.. చిన్నా చితకా రుగ్మతలకు వైద్యుల వద్దకు ఆందోళనతో పరిగెత్తాల్సిన అవసరం ఉండదు. 'ఆరోగ్యమే మహాభాగ్యం..' అని అన్నారు మన పెద్దలు. అందుకే వంటగదిలో ఉండే పదార్థాల విలువ తెలుసుకుంటే ప్రాథమిక చికిత్స చేసుకోవచ్చు. పురాతన కాలంలో రుషులు, మనుషులు, పెద్దలు నాడి చూసి రోగి లక్షణాలు గుర్తించేవారు. కాని నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఆస్పత్రికి వెళ్తే చాలు.. అనేక రకాల పరీక్షలు చేయించుకోవాల్సి వస్తోంది. అందుకే రోగం వచ్చాక బాధపడే కంటే రాకుండా జాగ్రత్త పడడం మేలు.. మనం రోజూ వాడే కొన్ని పదార్థాల ఉపయోగాలు, వాటి ఔషధ గుణాలు మీకోసం..


మీ కోసం..

పసుపు..



- పసుపును నీళ్లలో కలిపి పాదాలకు పూయడం వల్ల ఫంగస్ వ్యాధులు తగ్గుతాయి. ముఖానికి రాయడం వల్ల నల్లమచ్చలు, మొటిమలు నయమవుతాయి.
- గ్లాసు పాలలో గ్రాము పసుపు కలిపి తీసుకుంటే.. జలుబు, దగ్గు తగ్గుతాయి. క్యాన్సర్ వ్యాధి నియంత్రణలోనూ పసుపు ఉపయోగపడుతుంది. పసుపు, ఉసిరిపొడి ఐదేసి గ్రాములు కలిపి ప్రతీ నిత్యం తాగితే.. మధుమేహం తగ్గి మంచి ఫలితాలు వస్తాయి.
- కొబ్బరి నూనెలో కలిపి వేళ్ల మధ్య ఉంచితే.. నీళ్లలో నానడం వల్ల వచ్చిన అలర్జీ తగ్గి పాదాలకు అందం వస్తుంది.

ధనియాలు..



- కాచి చల్లార్చిన నీటిలో దంచిన పచ్చి మిరియాలు రెండుగంటలు నాన్చి, తర్వాత దాన్ని తాగితే.. విషజ్వరాలు ఇట్టే తగ్గిపోతాయి.
- మూల వ్యాధితో బాధపడే వారికి చక్కెర ధనియాల పొడి కలిపి నీళ్లతో ఇస్తే మరధనొప్పి నయం అవుతుంది.
- ధనియాల ద్వారా వచ్చే మొక్కలు (కొతిమీర) నోటిపూత వ్యాధి నివారణకు ఉపయోగపడుతుంది. అందుకే నోటికి సంబంధించిన వ్యాధులను అరికట్టేందుకు కొతిమీరను వంటలలో ఎక్కువగా వాడాలి.

వెల్లుల్లి..



- శరీరంలోని కొవ్వును వెల్లుల్లి పూర్తిగా కరిగిస్తుంది. గుండె జబ్బులు రాకుండా ఉపయోగపడుతుంది.
- శరీరంపై తరుచుగా గడ్డలు, వ్రణాలు వచ్చేవారు వెల్లుల్లి క్రమం తప్పకుండా తీసుకుంటే.. బాధ నుంచి విముక్తి కలుగుతుంది.
- పక్షవాతం వ్యాధి సోకినప్పుడు కాళ్లు, చేతులు కదలలేని స్థితిలో ఉన్నప్పుడు మెదడులో ఉన్న గడ్డలను సైతం కరిగించి మామూలుగా నడిచే విధంగా చేస్తుంది.
- ప్రతీరోజు రెండు వెల్లుల్లి పాయలను నిప్పులపై కాల్చి పొట్టుతీసి కొంచెం చక్కెర కలిపి రెండు పూటలు వాడితే కీళ్ల నొప్పులు సైతం తగ్గుతాయి.

జీలకర్ర..

- జీలకర్ర పొడి వాడడం వల్ల జీర్ణాశయంలో వచ్చే అల్సర్ తగ్గడమే గాక లివర్ మెరుగ్గా పనిచేస్తుంది.
  నెలల తరబడి బాధించే రక్త విరోచనాలూ తగ్గుతాయి.
  మల విసర్జన సాఫీగా వస్తుంది.
- అతిసార వ్యాధి సోకినప్పుడు జీలకర్ర, మజ్జిగ కలిపి తాగితే.. ఒక గంటలోగా అదుపులోకి వస్తుంది.



అల్లం- శొంఠి..



- అజీర్తి వ్యాధితో బాధపడేవారు చిన్న చిన్న అల్లం ముక్కలను భోజనానికి ముందు ఉప్పుతో కలిపి తింటే.. ఆకలి పెరుగుతుంది.
- ప్రయాణంలో వాంతులు వచ్చేవారు రెండు స్పూన్ల రసం గానీ, లేదా ఒక స్పూన్ సొంటి పొడి గానీ నీటిలో కలిపి తీసుకుంటే.. 12 గంటల వరకు వాంతులు రావు.

మిరియాలు..

- మిరియాల కషాయం తాగితే జలుబు, దగ్గు జ్వరాలకు మంచి ఫలితం ఉంటుంది. ఆకలి పెరుగుతుంది.
- ఎక్జిమాలో మిర్యాలపొడి నీటితో కలిపి రాస్తే దురద, అలాగే నూనెలో వేసి రాస్తే నొప్పులు తగ్గుతాయి. ఇందుకు ఒకటి లేదా రెండు గ్రాముల మిరియాలను వాడాలి. ఎవరికైనా మలేరియా జ్వరం వస్తే ఇతర మందులతో పాటు దీన్ని కూడా వాడితే ఫలితం ఉంటుంది

ఆవాలు..



- ఆవాలు మెత్తటి పొడిచేసి బెల్లంతో కలిపి చిన్న ఉండలు చేసి పిల్లలకు తినిపిస్తే.. రాత్రుల్లో పక్క తడిపే అలవాటు పోతుంది.
- పొడిని నీటిలో కలిపి చర్మానికి రాసుకుంటే చర్మంపై ఏర్పడే వ్యాధులు ఇట్టే తగ్గుతాయి.



గసాలు..

- ఒకగ్లాస్ గసాలు వేడి నీళ్లలో వేసి, గంటసేపు ఉంచి ఆ నీరు తాగితే తలనొప్పి తగ్గుతుంది.
- మజ్జిగలో కలిపి తాగితే నీళ్ల విరేచనాలు నిలిచిపోతాయి.
- ఇక గొంతు వాచి, నొప్పిగా ఉన్నప్పుడు ఈ కషాయం పుకిలిస్తే.. వాపుతో పాటు నొప్పి కూడా తగ్గుతుంది.

మెంతులు..



- పచ్చి మెంతులపొడి ప్రతిరోజు 10 లేదా 15 గ్రాములు తింటే మధుమేహం పూర్తిగా అదుపులో ఉంటుంది.
  మెంతులు వేయించి బెల్లంతో కలిపి ఇస్తే.. ప్రసవం అనంతరం వచ్చే నొప్పులు తగ్గుతాయి.
- బాలింతలకు పాలు కూడా బాగా పడుతాయి.
- ఇక మెంతులలో చక్కెర కలిపి తినిపిస్తే.. బరువు తగ్గిన పిల్లలు మామూలుగా తయారవుతారు.
- మెంతులు నూరి తలకు పట్టిస్తే చుండ్రు పోవడమే కాక, వెంట్రుకలు లావుగా పెరుగుతాయి.

రైతు సమాచారం

చిన్నపాటి జాగ్రత్తలతో..
చీడపీడల నివారణ

- ఏరువాక కేంద్రం సమన్వయకర్త, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.నవీన్‌కుమార్



ఖిల్లా, జనవరి 4 : ప్రస్తుతం రబీ సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న వివిధ రకాల పంటలకు సోకే చీడపీడల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఏరువాక కేంద్రం సమన్వయకర్త సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.నవీన్‌కుమార్ వివరించారు. గురువారం రైతులు సాగు చేస్తున్న వివిధ పంటలకు సోకుతున్న చీడపీడలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.

మొక్కజొన్నలో : వెడల్పాటి, గడ్డి జాతికలుపు నివారణకై టింబోట్రియోన్ (84.4ఎస్‌సి) 115మి.లీ., క్రిట్రజన్(50 శాతం డబ్ల్యూపి)400గ్రాముల మందు మిశ్రమాన్ని పంటసుమారు 20రోజుల దశలో పిచికారి చేయాలి. (లేదా) టోప్రామిజోన్(83.6శాతంఎస్‌సి)40మి.లీ, అట్రజన్(50శాతం డబ్ల్యుపి)400గ్రాముల మందు మిశ్రమాన్ని పిచికారి చేసుకున్నట్లయితే గడ్డి, వెడల్పాటి ఆకుల కలుపును నివారించవచ్చు.

- ప్రస్తుతం ఉన్న పంటదశలో కాండం తొలుచు పురుగు (గులాబిరంగు కాండం తొలుచు పురుగు) ఉధృతిని గమనించడం జరిగింది. కాబట్టి ఈ దశలో దీని నివారణకై ఆకుల సందుల్లో కార్బోఫ్యూరాన్-3జి గుళికలను ఎకరాకు 3కిలోలు వేసుకోవాలి.
- మోనోక్రోటోఫాస్ మందును 1.6మి.లీ.ఒక లీటరు నీటికి లేదా క్లోరాంట్రనిలోప్రోల్(20ఎస్‌పి.0.3మి.లీ. ఒక లీటరు నీటికి కిలిపి సుడులులో పడే విధంగా పిచికారి చేసుకోవాలి.
- అదే విధంగా ఆకు ఎండుతెగులు (టర్సికం/మెడిస్)లక్షణాలు కూడా గమనించడం జరిగింది. దీనిని నివారణకు మాంకోజెబ్ మందును 2.5 గ్రాములు ఒక లీటరు నీటితో కలిపి పిచికారి చేసుకోవాలి.

కుసుమలు : ఈ పంటలో ప్రస్తుత దశలో పేనుబంక ఉధృతిని గమనించడం జరిగాయి. దీనిని నివారించుటకు గాను డైమిథియేట్ 2మి.లీ. (లేదా) మోనోక్రోటోఫాస్ 1.6మి.లీ. ఒక లీటరు నీటితో కలసి ఉధృతిని బట్టి 1-2సార్లు పిచికారి చేసుకోవాలి.

ఉల్లి : ప్రస్తుతం ఉన్న వాతవరణ పరిస్థితులలో ఉల్లిలో తామారపుగు, ఆకుమచ్చ తెగుళ్లను అలాగే నులిపురుగులు ద్వారా మానుకుళ్లను గమనించడం జరిగిందన్నారు.




మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త నవీన్‌కుమార్



తామరపురుగులు : ఈ పురుగులు మొక్క ఆకుల మొవ్వలల్లో ఉండి రసాన్ని పీల్చడం వల్ల ఆకులపై తెల్లని మచ్చలు ఏర్పడి, చివరకు ఆకులు కొనల నుంచి క్రింది వైపు ఎండి పోవును. కాబట్టి దీనిని నివారించుకొనుటకై 2.మి.లీ.ల డైమిథోయోట్(లేదా)1మి.లీ.ల మిథైల్‌పారాథియాన్ మందును 1లీటరు నీటికి కలిపి వారం, పదిరోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి. ఆకులపై మచ్చల తెగులు (బూడిద/ఉదారంగుమచ్చలు)గమనించినపుడు మాంకోజెబ్ 3గ్రాములు (లేదా) కార్బండిజిమ్,మాంకోజెబ్ మందు మిశ్రమాన్ని 2గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. నేలలోని శిలింద్రాలు నిర్మూలించుటకై ఎకరానికి ఒక క్వింటాలు చొప్పున వేపపిండిని తడిమీద వేసుకోవాలి.

నేడే బ్రహ్మాండమైన విడుదల



వెంకటాద్రి

70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ సినిప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.30AM

BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.30PM

అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15

సప్న 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 2.30,6.00,9.00

వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వెంకటరమణ - వరంగల్
రాజా డీలక్స్ - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - నల్గొండ
గణేష్ - ఆదిలాబాద్
రంగ 70 - వనపర్తి
మహేశ్వరి - నారాయణపేట
నవరంగ్ - గద్వాల్
భువనేశ్వరి - ఐజ
శ్రీదేవి 70 - కొత్తకోట
వెంకటేశ్వర - తొర్రూర్
అశోక 70 - కల్వకుర్తి
శాంతి 70 - మరిపెడ
వెంకటరమణ - జడ్చర్ల
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయికృష్ణ - పరిగి
శ్రీదేవి 70 ఎ/సి - చెర్ల
సంతోష్ - రామాయంపేట
శివరామకృష్ణ - వేములవాడ
మహేశ్వరి - రాయ్‌కల్
శ్రీనివాస - కడ్తాల్
సందీప్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
రాఘవేంద్ర - మక్తల్
బాలాజి - సిద్దిపేట
వెంకటేశ్వర - తూప్రాన్
సాయిబాబా - షాద్‌నగర్
కృష్ణ కళామందిర్ - చర్ల
బృందావన్ - ఆర్మూర్

SARTHAK MOVIES



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 6.30,9.45

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ASIAN Multiplex Kukatpally - 4.20PM
ASIAN - 1.30PM
Cine Planet - 1.30PM
Cinetown - 9.15PM
ASIAN - 4.35,10.30
ASIAN ఎ/సి - 2.15PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

ASIAN ENTERPRISES RELEASE

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.15,1.00,3.45,6.30,8.30,11.00
PVR 10.45,1.50,7.35,10.40
PVR బంజారాహిల్స్ 10.45,7.45,11.00
PVR 10.35,4.25,7.45,10.50
PVR 10.05,1.10,4.50,7.55,11.00
INOX కాచిగూడ - 1.15,4.15,7.20
INOX బంజారాహిల్స్-4.25,7.15,10.30
అమీర్‌పేట్ - 1.30,7.45,10.45
శామీర్‌పేట్ - 10.00,4.15,10.30
Cine Planet కొంపల్లి - 1.25,7.25,10.10
Cinépolis 10.15,1.15,7.10,10.10
Cinépolis 10.15,1.15,7.15,10.15
Cinépolis అత్తాపూర్ - 10.00,1.00,9.30
TIVOLI సికింద్రాబాద్ 4.00,7.30
దిల్‌సుఖ్‌నగర్- 1.15,8.00,10.45
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN - 10.40,1.40,7.20,10.30
ASIAN - 10.30,4.40,7.20,10.30
CINEPRIDE - 11.30,2.30,6.30,9.30
ASIAN అత్తాపూర్ - 10.40,4.50,7.20
ASIAN RADHIKA 10.30,1.40,7.20,10.30
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 11.15,6.15
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15
MULTIPLEX BVK ఎల్.బినగర్ - 1.50,7.30,10.20
ASIAN చింతల్ - 11.15,6.15
ASIAN హన్మకొండ 1.25,7.05,10.15
GEETHA ASIAN నిజామాబాద్ 1.20,4.20,7.15,10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
విమల్ 70 - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | దేవి ఎ/సి - జనగాం | రామకృష్ణ - షాద్‌నగర్ | నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
మహేశ్వరి - బాన్సువాడ
మెహరంగా - పసర

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
రాఘవేంద్ర - దేవరకద్ర

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
మల్లీశ్వరి - తిరుమలగిరి
లక్ష్మి - యాదగిరిగుట్ట

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల - సిసి నస్పూర్

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి



ఎమ్మెల్సీ దంపతులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ అధ్యక్షుడు

అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్సీ ఆకుల లలిత పూజలు

నిజామాబాద్ అర్బన్, జనవరి 4: నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్ అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్సీ ఆకుల లలిత దంపతులు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఒడ్డెపు లింగం నిర్వహించిన భిక్షకు ఎమ్మెల్సీ ఆకుల లలిత రాఘవేందర్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు భక్తవత్సలం ఎమ్మెల్సీ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ జిల్లాలో పేరు పొందిన అయ్యప్ప ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

పొతంగల్‌లో బిల్ కలెక్టర్‌పై కత్తితో దాడి

- ఆసరా పింఛన్ ఇవ్వలేదన్న కక్షతో విచక్షణ రహితంగా దాడి
- బాధితుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలింపు
- నిందితుడు పరారీ


తీవ్రంగా గాయపడ్డ బిల్ కలెక్టర్ హఖీల్

కోటగిరి, జనవరి 4: ఆసరా పింఛను విషయమై ఓ వ్యక్తి కక్ష పెంచుకుని బిల్ కలెక్టర్‌పై కత్తితో దాడిచేసిన సంఘటన గురువారం కోటగిరి మండలంలోని పొతంగల్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పొతంగల్ గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ హఖీల్‌పై అదే గ్రామానికి చెందిన నయీం అనే వ్యక్తి కత్తితో విచక్షణ రహితంగా పొడిచి పరారయ్యాడు. నయీం తండ్రి అబ్దుల్ గ ఫార్ కు వృద్ధాప్య పింఛన్ ఉంది. ఇటీవల జిల్లా అధికారులు పింఛన్ల పంపిణీలో అధికారుల బయోమెట్రిక్ తగ్గించి లబ్ధిదారులకు మీ సేవల ద్వారా బయోమెట్రిక్ చేసి పింఛన్లను చెల్లించాలని సూచించారు. ఈ మేరకు పంచాయతీ అధికారులు పింఛన్ లబ్ధిదారులకు బయోమెట్రిక్ తప్పనిసరి చేసుకోవాలని సూచించారు. పొతంగల్ గ్రామంలో గత మూడు రోజుల క్రితం అబ్దుల్ గఫార్ తనయుడు తన తండ్రి పింఛన్ డబ్బులు తనకు ఇవ్వాలంటూ బిల్ కలెక్టర్ హఖీల్‌పై ఒత్తిడి తీసుకొచ్చాడు. హఖీల్ పింఛన్ లబ్ధిదారులు నేరుగా మీ సేవ కేంద్రాల్లో వెళ్లి బయోమెట్రిక్ ఇవ్వాలని సూచించాడు. నయీం ఇదేమి పట్టించుకోకుండా తన తండ్రి బయోమెట్రిక్ వేలి ముద్రలు ఇంటికొచ్చి తీసుకోవడంతో పాటు పింఛన్ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. పింఛను డబ్బులు ఇవ్వలేదన్న కోపంతో నయీం కక్ష్య పెంచుకున్నాడు. గురువారం సాయంత్రం హఖీల్ విధులు నిర్వర్తించుకుని పొతంగల్ బస్టాండుకు చేరుకున్నాడు. బస్సులో ఎక్కి ఇంటికి వెళ్లే సమయంలో నయీం కత్తిని తీసుకుని హఖీల్ తలపై విచక్షణరహితంగా పదిసార్లు కత్తితో దాడి చేశాడు. బస్సు డ్రైవర్, ప్రయాణికులు గమనించి నయీంను అడ్డుకునే ప్రయత్నం చేసిన వారిపై సైతం దాడి చేశాడు. పలువురికి స్వల్పంగా గాయాలయ్యాయి. నయీం దాడిచేసి అక్కడి నుండి పరారయ్యాయడు. తీవ్ర గాయాలపాలైన హఖీల్‌ను చికిత్స నిమిత్తం బోధన్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. తీవ్ర రక్తస్రావమై పరిస్థితి విషమించడంతో జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజ్‌భరత్‌రెడ్డి తెలిపారు.

త్వరలో జిల్లాకు రాష్ట్ర పోలీస్ బాస్

ఖిల్లా, జనవరి 4: రాష్ట్ర డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీసుగా మహేందర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నారు. అందులో భాగంగానే నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 6వ తేదీన పర్యటించే అవకాశాలున్నాయి. నిజామాబాద్ నగరంలో ఒకటో టౌన్ నూతన భవన నిర్మాణం పూర్తి అయిన సందర్భంగా దానిని ప్రారంభించే అవకాశాలున్నాయి. అదే విధంగా పోలీసు కమిషనరేట్ ఏర్పడిన అనంతరం ఇక్కడి పరిస్థితులపై పరిశీలించే అవకాశాలున్నాయి. ఇందులో భాగంగానే పోలీసు శాఖ చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలను సైతం ప్రారంభిరు. ఈ క్రమంలో ఈ వారం రోజుల్లో ఎప్పుడైనా ఆయన పర్యటించ వచ్చని పోలీసు శాఖ భావిస్తుంది. అయితే కచ్చితమైన తేదీ ఖరారు కాకపోవడంతో పోలీసు శాఖలో ఉత్కంఠ నెలకొంది. రాష్ట్ర డీజీపీ వస్తున్న విషయాన్ని పోలీసు శాఖాధికారులు ధృవీకరించడం లేదు.

బాలికపై ఆటో డ్రైవర్ అత్యాచారం

నందిపేట, జనవరి 4: మండలంలోని బాద్గుణ గ్రామానికి చెందిన బాలికపై ఆటో డ్రైవర్ అత్యాచారం చేశాడు. అదే గ్రామానికి చెందిన ఈర్నాల బాలు అనే ఆటో డ్రైవర్ బాలికకు మాయ మాటలు చెప్పి ఈ నెల 2వ తేదీన బయటకు తీసుకువెళ్లాడు. నవీపేట మండల కేంద్రంలో తెలిసిన వారి ఇ ంట్లోకి తీసుకువెళ్లి అత్యాచారం చేశాడు. బాలిక కుటుంబసభ్యులు గాలించగా మాయాపూర్‌లో కనిపించింది. ఎక్కడికి వెళ్లావని బాలికను కుటుంభీకులు గట్టిగా ప్రశ్నించగా అసలు విషయం చెప్పింది. దీంతో బాధితురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు ఈర్నాల బాలుపై ఐపీసీ సెక్షన్ ప్రకారం యు/ఎస్363, 366, 417, 420, 376(1) కింద కేసులు నమోదు చేశారు. ఆర్మూర్ రూరల్ సీఐ నర్షింహా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బహిరంగంగా మద్యం తాగిన ముగ్గురికి జైలు

మోర్తాడ్, జనవరి 4 : మోర్తాడ్ పోలీస్టేషన్ పరిధిలో బహింరంగంగా మద్యం తాగిన ముగ్గురికి ఆర్మూర్ కోర్టు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. గురువారం మోర్తాడ్‌కు చెందిన ఒకరు, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు బహిరంగంగా మద్యం తాగినందుకు ఆరెస్ట్ చేసి ఆర్మూర్ కోర్టుకు పంపామని ఆర్మూర్ కోర్టు న్యాయమూర్తి వీరికి రెండు రోజుల జైలు శిక్షవిధించినట్లు ఎస్సై తెలిపారు. సీటి పోలీస్‌యాక్ట్ కింద వారికి శిక్షలు విధించినట్లు ఆయన పేర్కొన్నారు. మందుబాబులు బహింరంగ ప్రదేశాలలో మద్యం తాగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సీటీ పోలీస్ యాక్ట్ కింద అరెస్టులు చేస్తామని వెల్లడించారు.

పేకాటరాయుళ్లకు..

భీమ్‌గల్ , జనవరి 4: గతంలో బహిరంగ ప్రవేశంలో మద్యం తాగి పట్టుబడిన ఇద్దరిని, పేకాట ఆడుతూ పట్టుబడిన ముగ్గురికి ఆర్మూర్ అదనపు మెజిస్ట్రేట్ 10 రోజుల జైలుశిక్ష విధించారని భీమ్‌గల్ ఎస్సై సుకేందర్‌రెడ్డి వెల్లడించారు. బహిరంగ ప్రవేశంలో మద్యం తాగిన ఖలీంఖాన్ (భీమ్‌గల్) , పోతుగంటి లక్ష్మన్ (పురాణిపేట్)కు 2 రోజుల జైలుశిక్ష, పేకాట ఆడుతూ పట్టుబడిన వేములవాడ రామ్‌చందర్ (సిరికొండ) గంగమోల్లి గంగారాం (పురాణిపేట్), గంధం గంగాధర్‌లకు 10 రోజుల జైలుశిక్ష విధించారని ఎస్సై తెలిపారు.

మద్యం తాగి గొడవ పడిన వ్యక్తికి..

ఏర్గట్ల, జనవరి 4: మండలంలోని తాళ్ళరాంపూర్ గ్రామానికి చెందిన కొండా సాగర్ అనే వ్యక్తి అతిగా తాగి గొడవ చేయగా సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి కోర్టుకు పంపగా అతనికి 2 రోజుల జైలు శిక్ష విధించినట్లు బుధవారం ఏర్గట్ల ఎస్సై బి హరిప్రసాద్ వెల్లడించారు. రోడ్డు పక్కన కూర్చుని మద్యం తాగి గొడవలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

బషీరాబాద్‌లో ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య

కమ్మర్‌పల్లి, జనవరి 4 : మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన మారంపల్లి లావణ్య (28) అనే వివాహిత బుధవారం రాత్రి ఇంట్లో ఉరేవేసుకుని అత్మహత్య చేసకుందని కమ్మర్‌పల్లి ఎస్సై మురళి తెలిపారు. లావణ్యకు గత 5 సంవత్సరాల క్రితం బషీరాబాద్ గ్రామానికి చెందిన భూమేష్‌తో వివాహం అయింది. భర్త తరుచూగా గొడవ పడుతూ ఇబ్బదులు పెట్టేవాడని బుధవారం సాయంత్ర భర్త భూమేష్ గొడవ పడ్డాడు. దీంతో మనస్థాపం చెందిన లావణ్య ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసకుంది. మృతురాలి తండ్రి గంటడి ఆశన్న ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్త చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలికి భర్త భుమేష్, కొడుకు కూతురు ఉన్నారు.

అసభ్యంగా ప్రవర్తించిన సీఐపై చర్యలు తీసుకోవాలి

- ఏసీపీకి ఫిర్యాదు చేసిన బీజేపీ నాయకులు

ఖిల్లా, జనవరి 4: వాహనదారుడిపై అసభ్యంగా ప్రవర్తించిన ట్రాఫిక్ సీఐ నాగేశ్వర్‌రావ్‌పై శాఖపరంగా కఠిన చర్యలు తీసుకొవాలని గురువారం బీజేపీ నాయకులు ఏసీపీ సుదర్శన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త మాట్లాడుతూ తమ కార్యకర్త వెంకటేష్ దేవి థియేటర్ చౌరస్తా నుంచి కార్యాలయానికి వెళ్తుండగా ట్రాఫిక్ సీఐ వాహనాన్ని ఆపి అసభ్యంగా ప్రవర్తించాడని అన్నారు. వాహన ధృవపత్రాలు చూపించిన అసభ్య పదజాలంతో అమర్యాదగా ప్రవర్తించాడాని పేర్కొన్నారు.

'సీఆర్‌పీలను విధుల్లోకి తీసుకోవాలి'

నిజామాబాద్ అర్బన్, జనవరి 4: జిల్లాలో అక్రమంగా విధుల నుంచి తొలగించిన 16మంది సీఆర్‌పీలను విధుల్లోకి తీసుకోవాలని హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను అమలు చేయాలని డీటీఎఫ్ నాయకులు గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి నాంపల్లి రాజేష్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన వాటిని భేఖాతరు చేయడామే కాకుండా 12మందిని వర్క్ అడ్జస్టమెంట్‌పై నియమించడం దారుణమని ఇది కోర్టు ఉత్తర్వులు ఉల్లఘించడమే అన్నారు. ఇందులో నాయకులు విజయ రామరాజు, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల సమాచారం

నిజామాబాద్ జిల్లా కేంద్రం నుంచి ఆయా ప్రదేశాలకు వెళ్లే బస్సుల వివరాలు

తిరుపతి, సూపర్ లగ్జరీ	మ.1 గంటలకు
షిరిడి, డీలక్స్	రా.7.30 నిమిషాలకు
భద్రచలం, సూపర్‌లగ్జరీ	సా.4.30 నిమిషాలకు
బెంగూళూర్, గరుడప్లస్	సా.4.30 నిమిషాలకు
బెంగూళూర్,సూపర్‌లగ్జరీ	మ.2.30 నిమిషాలకు
గుంటూర్,సూపర్‌లగ్జరీ	సా.5.30,6.00,రా.7.30 నిమిషాలకు
గుంటూర్, డీలక్స్	సా.4గంటలకు
గుంటూర్ వయా సిద్దిపేట	సా.5.50 నిమిషాలకు
నాగ్‌పూర్,సూపర్‌లగ్జరీ	రా.7.30 నిమిషాలకు
ముంబాయి,ఎక్స్‌ప్రెస్	మ.12.30 నిమిషాలు
పామూరు,సూపర్‌లగ్జరీ	సా.4.15 నిమిషాలకు
పాముర,డీలక్స్	మ.2గంటలకు
హైదరాబాద్ మీదుగా...	
శంషాబాద్,సూపర్‌లగ్జరీ	మ.12 గంటలకు
శంషాబాద్,గరుడ	సా.5గంటలకు
శంషాబాద్,ఇంద్ర(సికింద్రాబాద్)	రా.7గంటలకు, 7.30 నిమిషాలకు
జూబ్లీ బస్టాండ్‌కు,ఇంద్ర	ప్రతి30నిమిషాలకుఒకబస్సు ఉంది
సికింద్రాబాద్,సూపర్‌లగ్జరీ	ప్రతి30నిమిషాలకు ఒక బస్సు ఉంది.

ఆర్టీసీ విచారణ కేంద్రం

నిజామాబాద్	08462 - 220011
నిజామాబాద్	99592 26022
కామారెడ్డి	08468 - 220281
ఆర్మూర్	7382843238



బాసర ఆలయ సమాచారం





● **దేవస్థాన ఫోన్ నెంబర్లు :**

గదుల విచారణ కేంద్రం : 08752-255503
పోలీసుస్టేషన్ : 08752-255120
రైల్వేస్టేషన్ : 08752-255504
కార్యాలయం : 255550, 255903

- **అక్షర శ్రీకార పూజ :** ఆలయంలోని రెండు మండపాల్లో ఈ పూజలు జరుపుతారు. రూ. 100 టిక్కెట్టు వారికి ఆలయం వెలుపల గల మండపంలో, రూ. 1000 టిక్కెట్టు గల వారికి ప్రధాన ఆలయం ముందుభాగంలో నిర్వహిస్తారు. ఉదయం 6.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రతి రోజూ నిర్వహిస్తారు.
- **అభిషేక పూజ :** ఉదయం 4.30 గంటల నుంచి 6.00 గంటల వరకు జరుగును. రూ. 200 టిక్కెట్టుతో ఇద్దరికి అనుమతిస్తారు.
- **సాధారణ దర్శనం :** ఉదయం 7 నుంచి రాత్రి 8 గంటల వరకు అమ్మవారిని దర్శించుకోవచ్చు.
- **కుంకుమార్చన:** రూ.150 టికెట్టుతో ఆలయ ప్రాంగణంలోని మండపంలో ఈ పూజ నిర్వహించుకోవచ్చు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు జరుపుతారు. విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ పూజను నిర్వహిస్తారు.
- **ఇతర పూజలు :** ప్రతి శుక్రవారం మాత్రమే సువర్ణ పుష్పార్చన (రూ. 1116/-సమయం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు)
- **పల్లకి సేవ :** రాత్రి అమ్మవారి హారతి అనంతరం
- **అద్దె గదులు :** దేవస్థాన పరిధిలో రూ. 100 నుంచి రూ. 1500 అద్దెలతో ఏసీ, నాన్ ఏసీ గదులు లభించును.

జిల్లాస్థాయి అధికారుల ఫోన్ నంబర్లు (నిజామాబాద్)

కలెక్టర్	9491036933
పోలీస్ కమిషనర్	9440795400
ఏజేసీ	9491036090
డీపీవో	9849900112
డీఆర్వో	9491036911
జడ్పీసీఈవో	9849900106
డీఈవో	9849909118
జేడీఏ	8886612733
ఎస్ఈ,ఆర్‌డబ్ల్యూఎస్	8297515178
పీడీ,డ్వామా	7096610001
పీడీ,ఐకేపీ	9666617999
పీడీ,హౌసింగ్	7799721162
పీడీ,ఐసీడీఎస్	9440814550
ఐసీపీఎస్ అధికారి	8332984789
ఈడీ,బీసీ కార్పొరేషన్	9848060990
ఎస్సీ సంక్షేమాధికారి	9849903697
బీసీ సంక్షేమాధికారి	9492207072
ఎస్టీ సంక్షేమాధికారి	9849903697
మైనార్టీ సంక్షేమాధికారి	9890957028
వికలాంగుల సంక్షేమాధికారి	9618404386
ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో	8008553950
ఆరోగ్యశాఖ జిల్లా ఇన్‌చార్జి అధికారి	9849902469
ఆర్వీఎం జిల్లా ఇన్‌చార్జి అధికారి	9849909141
డీఎస్‌వో	8008301506
సివిల్ సప్లయ్ డీఎం	7702003540

జిల్లాస్థాయి అధికారుల ఫోన్‌నంబర్లు (కామారెడ్డి)

ఎస్పీ	8332931100
డీఎస్పీ, కామారెడ్డి	9440795426
డీఎస్పీ, ఎల్లారెడ్డి	9440895000
ఎస్‌హెచ్‌వో, కామారెడ్డి	9440795423
సీఐ, కామారెడ్డి రూరల్	9440795410
సీఐ, భిక్కనూరు	9440795413
సీఐ, బిచ్కుంద	9440795455
సీఐ, బాన్సువాడ	9440795454
ఎస్‌హెచ్‌వో, బాన్సువాడ	9440795462
సీఐ, ఎల్లారెడ్డి	9440795445
సీఐ, సదాశివనగర్	9490618012
ఎస్సై, కామారెడ్డి	9490618028
ఎస్సై, దేవునిపల్లి	9440795437
ఎస్సై, మాచారెడ్డి	9440795441
ఎస్సై, రామారెడ్డి	9550446400
ఎస్సై, భిక్కనూరు	9440795427
ఎస్సై, బీబీపేట	9490618015
ఎస్సై, దోమకొండ	9440795422
ఎస్సై, రాజంపేట	9490663669
ఎస్సై, సదాశివనగర్	9440795425
ఎస్సై, తాడ్వాయి	9440795428
ఎస్సై, గాంధారి	9440795465
ఎస్సై, ఎల్లారెడ్డి	9440795463
ఎస్సై, నాగిరెడ్డిపేట	9440795466
ఎస్సై, లింగంపేట	9440795464
ఎస్సై, బాన్సువాడ	9490618001
ఎస్సై, బాన్సువాడ	9490618686
ఎస్సై, బీర్కూర్	9440795461
ఎస్సై, పిట్లం	9440795459
ఎస్సై, నిజాంసాగర్	9440795460

వైద్యశాలలు (నిజామాబాద్)

జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి	08462 231111
శశాంక్ ఆస్పత్రి	250513
ప్రగతి ఆస్పత్రి	221398
వాసవి ఆయుర్వేదిక్	9000686300
అమృతలక్ష్మీ	9849453055
వైష్ణవి ఆస్పత్రి	9014509954
పీబీకృష్ణమూర్తి భారతి క్లినిక్	221934
పాజిటివ్ హోమియోపతి	657721
ఆశీర్వాద్, సరస్వతినగర్,	220322
హైటెక్ హోమియోకేర్	235419
మ్యాక్స్‌క్యూర్ నిహారిక ఆస్పత్రి	8008158181
పట్టణ ఆరోగ్య కేంద్రం, ఇంద్రాపూర్	9346645161
పట్టణ ఆరోగ్య కేంద్రం,దుబ్బ	9396445789
పట్టణ ఆరోగ్య కేంద్రం, వినాయక్‌నగర్	9396424462
పట్టణ ఆరోగ్య కేంద్రం, మాలపల్లి	9848282993

అంబులెన్స్

శ్రీ ద్వారకామాయి ఆస్పత్రి నిజామాబాద్	7729999030
లైఫ్‌లైన్ అంబులెన్స్, నిజామాబాద్	9848070402
సాయి స్మ్రాట్ అంబులెన్స్, ఖలీల్‌వాడి	9177944757
ఎస్ఆర్ అంబులెన్స్, ఖలీల్‌వాడి	8008502138
అఖిల అస్పత్రి, కామారెడ్డి	9849094740
ఎంజీ ఆస్పత్రి, కామారెడ్డి	08463-223333
ప్రగతినగర్ హోమ్	9849863136,
	08462-236487
ఇందూరు క్యాన్సర్ ఆస్పత్రి, అంబులెన్స్	08462-202010
బాంబే నర్సింగ్‌హోమ్	08462-220393
ప్రగతి ట్రస్టు అంబులెన్స్	08462-220393

డయాగ్నస్టిక్ సెంటర్స్ ఫోన్ నంబర్లు

శైలజా డయాగ్నస్టిక్ సెంటర్	08462 - 229011
విజయ డయాగ్నస్టిక్ సెంటర్, సరస్వతినగర్	08462 -222288
థైరోకేర్ డయాగ్నస్టిక్ సెంటర్, నిజామాబాద్	9014339146
విజయ డయాగ్నస్టిక్ సెంటర్, సరస్వతినగర్	08462 -222255
ఎస్ఎన్ డయాగ్నస్టిక్ సెంటర్	9951324841
రాజ్యలక్ష్మీ డయాగ్నస్టిక్‌సెంటర్	9494140990
శ్రీ సురక్ష డయాగ్నస్టిక్ సెంటర్	9949143278
శ్రీ వెంకటేశ్వర డయాగ్నస్టిక్ సెంటర్	08462-221960
విజయ డయాగ్నస్టిక్ సెంటర్	08462-222288
గంగా డయాగ్నస్టిక్ సెంటర్	08462-223666
శ్రీలేఖ డయాగ్నస్టిక్ సెంటర్	08462-229011
శ్రీడయాగ్నస్టిక్ సెంటర్	08462-222628

మెడికల్ షాపులు

అరుణ్ ఫార్మసీ, ఖలీల్‌వాడి	08462 - 255255
అపోలో ఫార్మసీ, ఖలీల్‌వాడి	08462 - 221011
హెరిటో ఫార్మసీ,నిజామాబాద్	9247009705
హెరిటో ఫార్మసీ,కామారెడ్డి	08468 -223333
లక్ష్మీ మెడికల్, బడాబజార్,నిజామాబాద్	08462-232827
అపోలో ఫార్మసీ, బడాబజార్,నిజామాబాద్	08462-251178
మెట్రో, ఖలీల్‌వాడీ, నిజామాబాద్	9297009705
అపోలో మెడికల్, ఖలీల్‌వాడి,నిజామాబాద్	9177333848
మెడ్‌ప్లస్	236913
శ్రీదేవి మెడికల్, ఆర్మూర్	225369

బాల్కొండ

ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపీ

బాల్కొండ, జనవరి 4: ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు స్థానిక విద్యావనరుల కేంద్రంలో గురువారం ఫిజియోథెరపీ నిర్వహించారు. ఫిజియోథెరపిస్టు మహేష్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత క్యాంపు నిర్వహించారు. ప్రతీ గురువారం ఉచిత శిబిరం నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరాన్ని మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ పర్యవేక్షించారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీలు రాజనర్సయ్య, శ్రీదేవి, పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.



ఫిజియోథెరపీ నిర్వహిస్తున్న దృశ్యం

సంక్షిప్తంగా..

మధ్యాహ్న భోజనం తనిఖీ



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

బాల్కొండ, జనవరి 4: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మండల విద్యాశాఖాధికారి బట్టు రాజేశ్వర్ గురువారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. పాఠశాల హెచ్‌ఎం సీతయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మోర్తాడ్, జనవరి 4: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గురువారం సోమ పెద్ద గంగారాంకు 75 వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును సర్పంచ్ ఉగ్గెర భూమేశ్వర్, మండల పార్టీ అధ్యక్షుడు కల్లెడ ఏలియా అందజేశారు. సోమ పెద్దగంగారాం కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా, ఆయనకు ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి ఆర్థిక సహాయం మంజూరుచేయించారు. ఈ సందర్భంగా వారి సభ్యులు ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లచ్చుల గంగారెడ్డి, చిన్నారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ బద్దం అశోక్, గోపిడి గంగారెడ్డి, ప్ర భుదాస్, రామకృష్ణ, హజారుద్దీన్, కాశీరాం, రవి, రమేష్, అశోక్, గంగాధర్, దేవరాం పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల భవనాన్ని నిర్మించాలి

భీమ్‌గల్, జనవరి 4: మండల కేంద్రంలో గత మూడేళ్ల కిందట ఏర్పాటైన డిగ్రీ కళాశాలకు సొంత భవనం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రభుత్వం వెంటనే నూతన భవనాన్ని నిర్మింపజేయాలని ఏబీవీపీ నాయకుడు కార్తీక్ కోరారు. కళాశాలకు సొంత భవనం లేకపోవడంతో గదుల కొరత ఏర్పడి, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు, పాలకులు కృషిచేయాలని డిమాండ్ చేశారు. వీరితోపాటు ఏబీవీపీ నాయకులు ప్రమోద్, ప్రశాంత్, వినయ్, కార్తీక్ తదితరులున్నారు.

'ఎర్రజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి'

బాల్కొండ, జనవరి 4: జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ, వేల్పూర్ ప్రాంతాల్లో ఎక్కువగా సాగువుతున్న ఎర్రజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని బీజేపీ బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తేలు నరేష్ డిమాండ్ చేశారు. రైతులకు సీడ్‌గా ఇస్తున్న కంపెనీ వ్యాపారులు సిండికేట్‌గా మారి రైతుల నుంచి తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం రైతుల ఇబ్బందులను దృష్టిలోనుంచుకుని క్వింటాకు రూ. 3,500 చెల్లించి ఆదుకోవాలని కోరారు.

అసంపూర్తిగా పాఠశాల అదనపు గదులు

» నత్తనడకన నిర్మాణ పనులు » ఇబ్బందుల్లో విద్యార్థులు

కమ్మర్‌పల్లి, జనవరి 4 : ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం భారీగా నిధులు మంజూరుచేసి, అదనపు గదుల నిర్మాణాలు చేపడుతున్నా, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా పనులు నత్తతో నడకకు పోటీపడుతున్నాయి. శిథిలావస్థలో ఉన్న గదుల స్థానే కొత్త గదులు నిర్మాణమై, అందులో విద్యాబోధన సాగుతుందని ఎదురుచూస్తున్న చౌట్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిరాశే ఎదురవుతోంది మండలంలోని చౌట్‌పల్లి ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ వైస్ చైర్మన్, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి చొరవతో ఆర్‌ఎంఎస్‌ఏ ఫేస్‌త్రీ పథకంలో 29.61 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. 2015 జూన్ 10న ఎంపీ కవిత, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రెండేళ్లుగా నిర్మాణ పనులు నత్తనడకన సాగుతూ రెండో అంతస్తు పిల్లర్ల వరకు చేరింది. రెండో దఫా ప్రారంభమైన పనులు నిలిచిపోయి ఏడాది గడుస్తున్నా, ప్రారంభానికి నోచుకోవడంలేదు. అదనపు గదుల నిర్మాణం పూర్తయితే తమ సమస్యలు తీరుతాయని విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు వేగవంతం చేయించి, అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు.



అసంపూర్తిగా ఉన్న చౌట్‌పల్లి పాఠశాల అదనపు గదులు

శిథిల గదుల్లోనే విద్యనభ్యసించడం తప్పడంలేదు



గదుల కొరత కారణంగా ఎమ్మెల్యే అదనపు గదుల నిర్మాణానికి నిధులు ఇప్పించినా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో అదనపు గదుల నిర్మాణ పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. పనులు పూర్తికాకపోవడంతో శిథిల తరగతి గదుల్లోనే విద్యాభ్యాసం తప్పడం లేదు. తమపట్ల జాలి చూపైనా నిర్మాణం పూర్తిచేయించి, అందుబాటులోకి తీసుకురావాలి.

- బట్టు శాలిని, విద్యార్థిని

తరగతి గదులు ప్రమాదపుటంచుల్లో..



గదులు సరిపడక గతంలో నిర్మించిన, ప్రస్తుతం శిథిల తరగతి గదుల్లో ప్రమాదపుటంచుల్లో విద్యనభ్యసిస్తున్నాం. అదనపు గదులు పూర్తికాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ప్రారంభంలో నిధుల కొరత అన్న కాంట్రాక్టర్, ఇప్పుడు కూలీల కొరతంటూ దాటవేయడం ఆతని నిర్లక్ష్యానికి తార్కాణమవుతుంది అధికారులు స్పందించాలి.

- రాజశేఖర్, విద్యార్థి

'రైతు సదస్సుకు అధిక సంఖ్యలో తరలిరావాలి'

మెండోర/ఏర్గట్ల, జనవరి 4: ఆర్మూర్‌లో ఈ నెల 6న జరుగనున్న రైతుసదస్సుకు అన్ని గ్రామాల రైతులు తరలిరావాలని రాష్ట్ర కిసాన్ ఖేత్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మెండోర మండలంలోని అన్ని గ్రామాభివృద్ధి కమిటీలు, రైతులను కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. అనంతరం అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ, సదస్సుకు పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హాజరై, పసుపు, ఎర్రజొన్న రైతులతో ముఖాముఖి మాట్లాడుతారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు నాగంపేట్ ముత్తెన్న, కిసాన్ ఖేత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏలేటి శ్రీనివాస్, ఎంపీటీసీ సుమో రాజేశ్వర్, బద్దం నడపన్న, కొత్తింటి ముత్యంరెడ్డి, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవినాయక్, సామ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. ఏర్గట్లలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, రైతు సదస్సుకు పెద్దఎత్తున రైతులు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ నాయకుడు రాజారాం యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సోమ దేవరెడ్డి, అన్వర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

'పట్టణంలోని సమస్యల పరిష్కారానికి కృషి'



భీమ్‌గల్‌లో గ్రామసభ జరుగుతున్న దృశ్యం

భీమ్‌గల్, జనవరి 4: పట్టణంలోని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని సర్పంచ్ రవినాయక్ తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన గురువారం జరిగిన గ్రామసభలో పలువురు మాట్లాడుతూ, పట్టణంలో కుక్కలు, పందుల బెడద పెరిగిపోయిందని తెలుపగా, బస్టాండ్ దగ్గరి కూరగాయల మార్కెట్ ఇబ్బందికరంగా మారిందని గల్లీవాసులు తెలియజేయగా, పరిష్కారం మార్గం ఆలోచిస్తామని సర్పంచ్, కార్యదర్శి తెలిపారు. వీడీసీ అధ్యక్షుడు సీహెచ్‌గంగాధర్, ఉప సర్పంచ్ మల్లెల లక్ష్మణ్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

'అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి'

భీమ్‌గల్ రూరల్, జనవరి 4: మండలంలోని బాచన్‌పల్లి గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో సర్పంచ్ దొన్కంటి లావణ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రతీఒక్కరు అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ దొన్కంటి నర్సయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'సంపూర్ణ పారిశుధ్యానికి ప్రతిఒక్కరూ సహకరించాలి'

మెండోర, జనవరి 4: సంపూర్ణ పారిశుధ్యం దిశగా గ్రామ పంచాయతీని తీర్చిదిద్దుకుందామని, దీనికి గ్రామస్థులు పూర్తి సహకారం అందించాలని సర్పంచ్ జక్కుల మమత అన్నారు. స్థానికంగా గురువారం జరిగిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ, డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం చేస్తామన్నారు. మిషన్ భగీరథ కింద అవసరమైనచోట తాగునీటి పైపులైన్లను ఏర్పాటుచేసి, ప్రతీ ఇంటికి తాగునీరు సరఫరా జరిగేలా చూస్తామన్నారు. గ్రామంలో స్వచ్ఛభారత్‌తోపాటు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రతీఒక్కరు కృషిచేయాలని సూచించారు. స్పెషలాఫీసర్ నవీన్, కార్యదర్శి భూమారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సీఎం, ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



సీఎం, ఎంపీ, ఎమ్మెల్యేల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కమ్మర్‌పల్లి, జనవరి 4: మండలంలోని చౌట్‌పల్లి రైతుల కరెంటు కష్టాలు తీర్చే నిమిత్తం విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరుచేసినందుకు టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గ్రామ రైతులు గురువారం కేసీఆర్, ఎంపీ కవిత, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలిపారు. జడ్పీటీసీ దాసరి లక్ష్మి, ఎంపీపీ మాలావత్ కౌసల్య, మండల పార్టీ అధ్యక్షుడు లుక్క గంగాధర్, సింగిల్ విండో చైర్మన్ బద్దం భాస్కర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ రేగుంట దేవేందర్, సర్పంచ్‌లు అల్లకొండ రాజన్న, బక్కూరి గోపి, టీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు ఏశాల నర్సయ్య, రాష్ట్ర నాయకుడు బద్దం చిన్నారెడ్డి, సూర స్వామి, సంత రాజేశ్వర్, మల్కాయి రాజన్న, కొమ్ముల శ్రీనివాస్, సుంకరి మురళి, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేల్పూర్, జనవరి 4: వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా ప్రారంభించినందుకుగానూ కుకునూర్ సబ్‌స్టేషన్‌లో సీఎం కేసీఆర్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి చిత్రపటాలకు సబ్‌స్టేషన్ కమిటీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి మహిపాల్, సర్పంచ్‌లు బోజపల్లి రాజ్యలక్ష్మి, సురేష్, దొనికెర నవీన్, ఎంపీటీసీ మెరుగు నాగమణి, సబ్‌స్టేషన్, వీడీసీ కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

వంద శాతం ఇంటిపన్నుల వసూళ్లు



డబ్ల్యూయాదవ్ పంచాయతీ కార్యదర్శి, నర్సాపూర్

ఆంధ్రజ్యోతి: నర్సాపూర్ గ్రామపంచాయతీ వార్షికాదాయం ఎంత?

కార్యదర్శి: గ్రామ పంచాయతీ వార్షికాదాయం సుమారు రెండు లక్షలుంటుంది.

ఆంధ్రజ్యోతి: గ్రామంలో ఇంటిపన్నుల వసూళ్లు ఎలా జరుగుతున్నాయి?

కార్యదర్శి: గ్రామంలో ఇంటి పన్నులు వంద శాతం వసూలయ్యాయి. సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామస్థులు, పాలకవర్గ సభ్యుల సహకారంతో రెండోసారి వందశాతం వసూళ్లతో మండలంలోనే ఆదర్శంగా నిలిచాం.

ఆంధ్రజ్యోతి: 14వ ఆర్థిక సంఘం నిధులెన్ని వచ్చాయి? ఏయే పనులు చేపట్టారు?

కార్యదర్శి: 14వ ఆర్థిక సంఘం నిధులు 2 లక్షల 15 వేల రూపాయలు వచ్చాయి. తాగునీటి పైప్‌లైన్, మోటారు, మురుగునీటి కాలువల పూడిక తీత, పారిశుధ్య పనులకు ఖర్చుచేశాం

ఆంధ్రజ్యోతి: గ్రామంలో తాగునీటి సరఫరా ఎలా ఉంది?

కార్యదర్శి: గ్రామంలో తాగునీటి సరఫరా బాగుంది. లీకేజీలు ఏర్పడితే ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపడుతున్నాం.

ఆంధ్రజ్యోతి: తాగునీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ పనులు జరుగుతున్నాయా?

కార్యదర్శి: గ్రామంలో ఒక ఓవర్ హెడ్ ట్యాంక్, ఆరు మినీ ట్యాంక్‌లు ఉన్నాయి. వీటిలో క్లోరినేషన్ నిర్వహిస్తున్నాం.

- కమ్మర్‌పల్లి

ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

కమ్మర్‌పల్లి, జనవరి 4: మండలంలోని ఉప్లూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వస్త్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మర్‌పల్లి పీహెచ్‌సీ సిబ్బంది, డాక్టర్ ప్రత్యూష రాణి, ఫార్మాసిస్ట్ మీనాక్షి తదితరులు 71 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం పీ.విజయ్‌కుమార్, ఏఎన్ఎం భారతి, ఉపాధ్యాయులు పీ.శివానంద్, ఏ.రజిత, తబస్సుమ్ విద్యార్థులు పాల్గొన్నారు.



ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

సంక్షిప్తంగా..

భీమ్‌గల్‌లో రక్తదాన శిబిరం

భీమ్‌గల్, జనవరి 4: రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భీమ్‌గల్ మండల కేంద్రంలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సుమారు 77 మంది యువకులు రక్తదానం చేసినట్టు బాల్కొండ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాగేంద్ర తెలిపారు. తన పుట్టిన రోజు సందర్భంగా ఈ శిబిరం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో యూత్‌సభ్యులు రూపక్, శ్యాం, వంశీ, కన్నా, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

8న భీమ్‌గల్ మండల సమావేశం

భీమ్‌గల్, జనవరి 4: భీమ్‌గల్ మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 8వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లింగయ్య నాయక్ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 8వ తేదీ ఉదయం పదకొండు గంటలకు ఎంపీపీ కొండ గోదావరి అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఆయా శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

మోర్తాడ్ ఎక్సైజ్ ఎస్ఐకి అవార్డు



అవార్డు అందుకుంటున్న ఎక్సైజ్ ఎస్ఐ

మోర్తాడ్, జనవరి 4: స్థానిక ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పటేల్‌బానోత్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్‌సబర్వాల్ నుంచి అవార్డును పొందారు. గుడుంబా నిర్మూలనలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన ఉద్యోగులను గుర్తించి, వారికి మెమెంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు. గతంలో మోర్తాడ్ ఎక్సైజ్ స్టేషన్‌లో సీఐగా విధులు నిర్వహించిన సహదేవుడికి కూడా ఈ అవార్డు వరించింది. అవార్డు అందుకున్న పటేల్ బానోత్‌ను ప్రస్తుత ఎక్సైజ్ సీఐ, సిబ్బంది అభినందించారు.

పీఆర్టీయూ డైరీల ఆవిష్కరణ

బాల్కొండ, జనవరి 4: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద పీఆర్టీయూ నూతన సంవత్సర డైరీలను గురువారం ఎంపీపీ అర్గుల రాధ, ఎంపీడీవో సంతోష్‌కుమార్ పీఆర్టీయూ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యలపై పీఆర్టీయూ నిరంతరం పోరాటం సాగిస్తుందని, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చిన్నయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాజన్న, జలంధర్, బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు గంగాధర్, మనోహర్, ప్రసాద్, దేవానంద్, రాజేందర్, శ్రీనివాస్, పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వరిలో సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలి

» జలాల్‌పూర్‌లో పంట పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయాధికారి

బాల్కొండ, జనవరి 4: ప్రస్తుత పరిస్థితుల్లో వరి పైరు చలి తీవ్రతను తట్టుకుని ఎదిగేందుకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి మహేందర్‌రెడ్డి రైతులకు సూచించారు. మండలంలోని జలాల్‌పూర్‌లో గురువారం వరి పొలాలను పరిశీలించి, పాటించాల్సిన మెళకువలను రైతులకు వివరించారు. నారు తీసే వారం రోజుల ముందు 3జీ గుళికలు చల్లాలని, వరిలో చలిని తట్టుకునే విధంగా ఎకరాకు ఇరవై కిలోల జింక్ సల్ఫేట్‌ను వేయాలని సూచించారు. నారు వేసిన 48 గంటల్లో కలుపు నివారణకు గడ్డి మందును పిచికారీ చేయాలన్నారు. నాట్లు వేసిన ఇరవై రోజుల తర్వాత వేపనూనెతో కూడిన యూరియాను చల్లాలని, నాలుగు దఫాలుగా తక్కువ మోతాదులో చల్లితే అగ్గితెగులు, దోమపోటును నివారించవచ్చన్నారు. నాట్లు వేసిన ఇరవై, ముప్పై రోజుల్లోపు మొగి పురుగు, ఆకుముడత తెగుళ్ల నివారణకు క్లోరంత్రా నిలిఫోర్ డుపాంట్ ఫర్టెరా గుళికలు ఎకరాకు నాలుగు కిలోలు, 3జీ గుళికలు ఎకరాకు పది కిలోలు, 4జీ గుళికలు ఎకరాకు ఎనిమిది కిలోల చొప్పున వేయాలని సూచించారు. పరిశీలనా కార్యక్రమంలో సర్పంచ్ జక్క గంగారాం, రైతు సమన్వయ సమితి కన్వీనర్ మోహన్‌రెడ్డి, సభ్యుడు నర్సారెడ్డి, ఏఈవో వసుధం, గంగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.



జలాల్‌పూర్‌లో వరి పంటను పరిశీలిస్తున్న ఏవో

'చలినుంచి వరి పంటరక్షణకు వెచ్చటి నీటిని అందించాలి'

కమ్మర్‌పల్లి, జనవరి 4: చలి తీవ్రత అధికం కావడంతో వరిపైరు సరిగా ఎదగదని, రాత్రి సమయాల్లో పొలంలోని నీటిని తొలగించి, మర్నాడు ఉదయం వెచ్చటి నీటిని అందించాలని వ్యవసాయ విస్తరణాధికారులు రాజ్‌కుమార్, సతీష్ సూచించారు. మండలంలోని ఉప్లూర్‌లో వరి పంట పొలాలను వారు పరిశీలించారు. జింక్ లోపం కారణంగా పైనుంచి 3, 4 ఆకుల మధ్య ఈనె వాలిపోతుందన్నారు. ఎక్కువలో పం ఉన్నప్పుడు మధ్య ఈనెకు ఇరువైపులా ఇటుకరంగు మచ్చలు కనిపిస్తాయని, జింక్ లోపం ఏర్పడితే నివారణ చర్యలో భాగంగా లీటరు నీటిలో 2 గ్రాముల జింక్ సల్ఫేట్ కలిపి 5 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారీ చేయాలన్నారు. నాటిన పదిహేను రోజులకు కాండం తొలుచు పురుగు ఆశించకుండా ముందు జాగ్రత్త చర్యగా ఏజీ గులకలు చల్లుకోవాలన్నారు. గతేడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భజలాలు అడుగంటిపోవడంతో బోర్లలో నీటి లభ్యత తగ్గే అవకాశముంటుందని, పంట పూత దశలోగా ఆరుతడిగా నీరందిస్తే పంట ఎదుగుదల ఉంటుందన్నారు. వీరి వెంట బద్దం మోహన్‌రెడ్డి, లక్ష్మణ్ ఉన్నారు.

ఏకరూప దుస్తుల పంపిణీ

ఏర్గట్ల, జనవరి 4: మండల కేంద్రంలో బుధవారం భీమ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు స్థానిక సర్పంచ్ శివన్నోళ్ల వైష్ణవి ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని రకాలైన వసతులు కల్పిస్తుందని, విద్యార్థులు చక్కగా చదువుకుని భవిష్యత్తులో మంచి బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సతీష్, ఎస్‌ఎంసీ చైర్మన్ కృష్ణ, ఉపాధ్యాయుడు పవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక స్థలంలో శ్రమదానం

వేల్పూర్, జనవరి 4: మండలంలోని జాన్కంపేట్ మాల శ్మశానవాటిక స్థలంలో ఆ సంఘం ఆధ్వర్యంలో గురువారం శ్రమదానం చేశారు. ఆ స్థలంలోని ముళ్ల పొదలు, పిచ్చిమొక్కలు తొలగించారు. మాల సంఘానికి చెందిన సుమారు 80 మంది సభ్యులు ఇంటికొకరు చొప్పున పాల్గొని, శ్రమదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు సౌడ అరుణ్‌రాజ్, సౌడ శ్రీనివాస్, సౌడ జయరాజ్, ప్యాట్ల గంగుబాయి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

'ముదిరాజ్‌లను విమర్శిస్తే సహించేది లేదు'

మెండోర, జనవరి 4: ముదిరాజ్‌లను విమర్శిస్తే సహించేదిలేదని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టి జనార్ధన్ ముదిరాజ్ అన్నారు. స్థానికంగా గురువారం విలేకరులతో మాట్లాడుతూ, గంగపుత్ర సంఘ సభ్యులు ముదిరాజ్‌లకు చేపలు పట్టే హక్కులేదని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసి, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో 61)ను బేఖాతరు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా తెలంగాణలోని ముదిరాజ్‌లకు జీవనోపాధి కోసం ఆయా గ్రామాల్లోని చెరువులు, నదుల్లో చేపలు పట్టుకునే హక్కు కల్పించిందని ఆయన గుర్తు చేశారు. ప్రత్యేకంగా ముదిరాజ్‌లను ఇతరులు విమర్శిస్తూ మాట్లాడటం, హక్కులను కాలరాస్తే ఉరుకోబోమని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా కొనసాగితే నాలుగు జిల్లాల ముదిరాజ్‌లు ఏకమై హక్కుల కోసం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మెండోర ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు మహేష్, నర్సయ్య, భోజన్న, రాజేశ్వర్, ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.

గంగారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో సురేష్‌నగర్ కాలనీలో బోర్ డ్రిల్లింగ్

కమ్మర్‌పల్లి, జనవరి 4: మండలంలోని ఉప్లూర్ సురేష్‌నగర్ కాలనీలో తాగునీటి అవసరాల నిమిత్తం సరసం గంగారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నూతనంగా బోరు వేయించారు. ప్రతి వేసవిలో ఈ కాలనీవాసులు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున నీటిఎద్దడి తీర్చే నిమిత్తం ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఎన్నారై డాక్టర్ సరసం రాజేశ్వర్‌రెడ్డి పూజ చేసి, బోర్ డ్రిల్లింగ్‌ను ప్రారంభించారు. ట్రస్ట్ చైర్మన్ సరసం చిన్నారెడ్డి, సభ్యులు బద్దం రాజేశ్వర్‌రెడ్డి, గంగారెడ్డి, అవారి రమేష్, మోహన్‌రెడ్డి, సాయిరాం, గంగాధర్ పాల్గొన్నారు.

'అంగడిబజార్‌ను తరలించొద్దు'

మెండోర, జనవరి 4: మండలంలోని సోన్‌పేట్, పోచంపాడ్ గ్రామాల ప్రజలు గురువారం ఇరిగేషన్ కార్యాలయంలో ఈఈ రామరావుతో వాగ్వివాదానికి దిగారు. అనంతరం కార్యాలయం నుంచి ర్యాలీగా ఎక్స్‌రోడ్డు వరకు వెళ్లి, అంగడి బజార్‌ను తరలించొద్దని, ఎక్స్‌రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన నూతన అంగడిబజార్‌కు అనుమతి ఇవ్వొద్దని పోచంపాడ్ ఎక్స్‌రోడ్డు వద్ద 44 నెంబరు జాతీయ రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా పోచంపాడ్ కాలనీలో గత 60 సంవత్సరాలుగా కొనసాగుతున్న అంగడి బజార్‌ను తరలిస్తే ఊరుకోబోమని, ఎక్స్‌రోడ్డు వద్ద నూతన అంగడికి అనుమతిస్తే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని ఇరిగేషన్ అధికారులతో రెండు గ్రామాల ప్రజలు వాగ్వివాదానికి దిగారు. కేవలం కిలోమీటరు దూరంలోనే మరో అంగడికి అనుమతివ్వడం విడ్డూరంగా ఉందన్నారు. జాతీయ రహదారికి పదుల మీటర్ల దూరంలో అంగడి బజార్‌ను ఏర్పాటుచేయడం, నిత్యావసర వస్తువుల కొనుగోలుదారులకు మీటర్ల దూరంలో అంగడి బజార్‌ను ఏర్పాటు చేయడం నిత్యావసర వస్తువుల కొనుగోలు దారులకు ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, సాగర్‌గౌడ్, పోచంపాడ్ రాజ్, సంగీత్, జీవన్, బాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్థులను సముదాయిస్తున్న ఎస్ఐ

మంద కృష్ణమాదిగను బేషరతుగా విడుదల చేయాలి

» జాతీయ రహదారిపై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

వేల్పూర్, జనవరి 4: మందకృష్ణ మాదిగ అక్రమ అరెస్టుకు నిరసనగా మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం వేల్పూర్ క్రాస్ రోడ్డువద్ద 63వ జాతీయ రహదారిపై రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వం మాదిగల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎమ్మార్పీఎస్ జిల్లా యువసేన ఇన్‌చార్జి మైలారం బాలు ఆరోపించారు. అక్రమంగా అరెస్టు చేసిన మందకృష్ణ మాదిగను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు మొదటి ముఖ్యమంత్రిగా దళితున్నే చేస్తామని చెప్పిన కేసీఆర్ దళితులను మోసం చేశారన్నారు. దళితులకు మూడెకరాల భూపంపిణీ చేస్తామన్న మాటలు నీటిమూటలుగా మారాయన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి ఢిల్లీకి పంపామని చెప్పడమే తప్పా, ఇప్పటివరకు అఖిల పక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకెళ్లడంలేదని ప్రశ్నించారు. ప్రధాని అపాయిమెంట్ ఇవ్వడం లేదని ఒక సీఎంగా కేసీఆర్ చెప్పడం హాస్యాస్పదమన్నారు. సీపీఎం నాయకుడు నారాయణకు పీఎం అపాయిట్‌మెంట్ దొరుకుతుంది కానీ, సీఎం కేసీఆర్‌కు దొరకడం లేదని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగం రాజేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మోతె భూమన్న, నాయకులు మంద ప్రభాకర్, యువసేన మండల అధ్యక్షుడు పోచంపల్లి శ్రీనివాస్, బాలకిషన్ బాబు, కార్యకర్తలు, మహిళలు, మాదిగలు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పతాని గంగాధర్

మోర్తాడ్, జనవరి 4: మండలంలోని పాలెం ప్రభుత్వ పాఠశాల తెలుగు పండితుడిగా పనిచేస్తున్న పతాని గంగాధర్ పీఆర్టీయూ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎం.రాజన్న గురువారం ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం పతాని గంగాధర్‌ను ఎంఈవో రాజేశ్వర్, పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మగ్గిడి శంకర్, రవి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎం.రాజన్న శాలువలతో సన్మానించారు. సమావేశంలో ఎస్వీ కృష్ణారెడ్డి, రవీందర్, గోవర్ధన్, నరేష్, విలాస్, ప్రభాకర్, సందీప్, పురుషోత్తం, పీఆర్సీలు పాల్గొన్నారు.


What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **'PSB Manthan' is relating to which of the following?**
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these
2. **Who are advised to strengthen 'cluster based lending'?**
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these
3. **Which is called as (Pure) commodity money economy?**
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures
4. **'Credit-money economy' consists which of the following?**
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these
5. **Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?**
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above
6. **What is the mandatory information required to make an RTGS & NEFT payment?**
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above
7. **What is Merchant Payment Limit (MPL)?**
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these
8. **Who are the whole-time members In SEBI?**
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these
9. **What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?**
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these
10. **Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?**
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above
11. **Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?**
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. **Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?**
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these
13. **Which of the following are called as paper - based instruments?**
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these
14. **In India, the payment and settlement systems are regulated by which act?**
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these
15. **Pre-paid payment instruments can be issued in which form?**
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above
16. **In the government securities market, which are introduced?**
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these
17. **Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?**
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these
18. **Which of the following are credit information companies?**
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above
19. **What is 'Credit Score'?**
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these
20. **When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?**
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these
21. **'Acquisition' of a company is also called as what?**
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these
22. **How many types of mergers (of companies) are there?**
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types
23. **Tier- I capital of a bank consists which of the following?**
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/



common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these
24. **How may pillars are there in the 'Basel II based Framework '?**
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these
25. **Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?**
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD
26. **What are the aims / objectives of the Basel III?**
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these
27. **Tier - 2 capital includes which of the following?**
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above
28. **'Subordinated term debt' includes which of the following?**
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these
29. **'Guarantees' can be broadly classified into how manytypes?**
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these
30. **A mutual fund is set up in the form of _______ .**
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these
31. **Apart from its sponsors, a mutual fund will have which of the following?**
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these
32. **What is the main function of an Asset Management Company (AMC)?**
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these
33. **NAV is required to be disclosed by the mutual fund on which basis?**
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these
34. **The aim of 'balanced funds' is to provide _______**
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these
35. **How many 'bancassurance models' are there?**
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్‌సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

టిఆర్‌టి - 2017

స్కూల్ అసిస్టెంట్ - ఫిజికల్ సైన్స్ మెథడాలజీ





శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
   1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
   2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
   3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
   4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.

2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
   1) సాపేక్ష సిద్ధాంతం
   2) న్యూటన్ గమన నియమం
   3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం

3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
   1) సిద్ధాంతం 2) సత్యం
   3) సాధారణీకరణం 4) పరికల్పన

4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
   1) రుగ్వేదం 2) యజుర్వేదం
   3) అధర్వణ వేదం 4) సామవేదం

5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
   1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
   3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్

6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
   1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
   2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
   4) బ్రౌనియన్ నియమం

7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
   1) ఔపయోగిక విలువ
   2) వృత్తి విలువ
   3) సౌందర్య విలువ
   4) ఉత్తేజాన్ని కలిగించే విలువ

8. సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
   1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
   2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
   3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
   4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం

9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
   1) పరిశీలన 2) హస్తలాఘవ
   3) నివేదన 4) చిత్ర లేఖన

10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
   1) విశ్లేషణ 2) సంశ్లేషణ
   3) అభిరుచి 4) వినియోగం

11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
   1) జ్ఞానం 2) వినియోగం
   3) నైపుణ్యం 4) అవగాహన

12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
   1) ల్యాటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్

13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
   1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
   3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి

14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
   1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
   2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
   3) సాపేక్ష సిద్ధాంతం
   4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు

15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
   1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
   2) తక్షణ పునశ్చరణ సూత్రం
   3) స్వీయగమన సూత్రం
   4) విద్యార్థి పరీక్షా సూత్రం

16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
   1) లక్ష్యాత్మక పరిశీలన
   2) తరగతి కాలం
   3) పాఠ్యాంశ నిడివి
   4) తరగతి పరిమాణం

17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
   1) సింహావలోకనం 2) ప్రదర్శన
   3) సామాన్యీకరణం 4) నియోజనం

18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
   1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
   2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
   3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట
   4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
   1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
   3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు

20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
   1) పోస్టర్ 2) డయేరియా
   3) మాక్ ఆఫ్ 4) రికార్డింగ్

21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
   1) చార్ట్ 2) చిత్రం
   3) నిజవస్తువు 4) నమూనా

22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
   1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
   3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు

23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
   1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
   3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్

24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
   1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
   3) అయస్కాంత ధృవాల నియమం
   4) అయస్కాంత బలరేఖలు

25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
   1) కన్నింగ్ హోమ్ 2) సామ్యూల్
   3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి

26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
   1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
   3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
   1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
   3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం

28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
   1) యురేకా 2) శాస్త్ర కేరళం
   3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త

29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
   1) రూపన 2) సంకలన
   3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత

30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
   1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
   2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
   4) బహుళైచ్ఛిక ప్రశ్నలు

31. పరిపృచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
   1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
   3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు

32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
   1) బయోగ్యాస్---------శక్తి వనరు
   2) ------------తరగని శక్తి వనరు
   3) -----------గ్యాస్------శక్తి------
   4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది
   1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
   2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
   3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
   4) కాలగమనంలో మార్పులు చెందవు

34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
   1) గ్రీసు 2) ఈజిప్టు
   3) ఇంగ్లాండ్ 4) ఇండియా

35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
   1) నైతిక 2) బౌద్ధిక
   3) సాంస్కృతిక
   4) వృత్తిపరమైన

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
   1) సాకెట్ 2) జాక్సన్
   3) ల్యూటన్ 4) ఆర్నెల్

37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
   1) సాధారణీకరించును
   2) సరైన ప్రయోగ విధానం సూచించును
   3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును

38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
   1) అధ్యయన 2) అన్వేషణ
   3) పరిశీలన 4) సృజనాత్మకత

39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
   1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ

40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
   1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
   3) బహుమానం
   4) మాటల ద్వారా ప్రశంసించడం

41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
   1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
   3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.

జిల్లాలో 7 కంది కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

నిజామాబాద్ అర్బన్, జనవరి 4: జిల్లాలో మంచి కందులు, పాడైపోయిన, తేమ ఉన్న, రంగుమారిన, దెబ్బతిన్న కందుల కొనుగోలు కోసం 7 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి కృష్ణప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ మార్కెట్ కమిటీ, బోధన్ మార్కెట్ కమిటీ, ఆర్మూర్ మార్కెట్ కమిటీ, బోధన్ మండలంలోని పీఏసీఎస్ కల్దుర్కి, పీఏసీఎస్ సాలూర, నందిపేట మండలం పీఏసీఎస్ డొంకేశ్వర్, జక్రాన్‌పల్లి మండలం పీఏసీఎస్ అర్గుల్‌లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సదినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

గిరిరాజ్ కళాశాలలో జిల్లాస్థాయి జిజ్ఞాస పోటీలు

● పోటీలను ప్రారంభించిన ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

నిజామాబాద్‌అర్బన్, జనవరి 4: జిల్లాస్థాయి ప్రభుత్వ కళాశాలల జిజ్ఞాస పోటీలు గురువారం జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. డిగ్రీస్థాయి నుంచి పరిశోధన చేయడానికి ఇలాంటి పోటీల వల్ల బీజం పడుతుందన్నారు. ఈ స్టడీ ప్రాజెక్టులు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయని, విద్యార్థులు తమకు నచ్చిన సబ్జెక్టులను ఎంచుకొని రాణించాలని పేర్కొన్నారు. గతంలో తాను చదువుకున్న సమయంలో ఇలాంటి ప్రాజెక్టులు లేవని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇలాంటి ప్రాజెక్టుల వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. విద్యార్థులు ఇష్టపడి కష్టంతో చదివినపుడే ఉత్తమ ఫలితాలు పొందవచ్చునన్నారు. జిల్లా వ్యాప్తంగా 48 ప్రాజెక్టులు ఈ ప్రదర్శనలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

నిజామాబాద్ అర్బన్

నిజామాబాద్ దక్షిణం - నిజామాబాద్ ఉత్తరం

రేపు ప్రపంచ తెలుగు మహాసభలపై చర్చాగోష్ఠి

నిజామాబాద్ కల్చరల్, జనవరి 4: ఇటీవల హైదరాబాద్‌లో ప్రభుత్వం నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలపై చర్చాగోష్ఠిని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ భాషా సాహితీ సాంస్కృతిక వేదిక తెలిపింది. గురువారం వేదిక అధ్యక్షుడు పంచరెడ్డి లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని కపిల హోటల్‌లో ఉదయం 11 గంటలకు చర్చ ప్రారంభమవుతుందన్నారు. ఈ చర్చాగోష్ఠిలో డాక్టర్ అందెశ్రీ, జయదేవ్ తిరుమల్‌రవ్, జూకంటి జగన్నాథం, హెచ్ఆర్‌కె, విమలక్క, వినోద్‌రెడ్డి పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మేధావులు, రచయితలు పాల్గొనాలని ఆయన కోరారు.

సంక్షిప్తం..

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

నిజామాబాద్ అర్బన్, జనవరి 4: ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రూపొందించిన 2018 సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఇన్‌చార్జ్ కలెక్టర్ రవీందర్‌రెడ్డి ఆవిష్కరించారు. గురువారం తన చాంబర్ జరిగిన ఒక కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సామాజిక సమస్యల పట్ల స్పందిస్తూ విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలన్నారు. మధ్యాహ్న భోజనం సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుశీల్‌కుమార్, మోహన్, మోతే సాయన్న, రాంచంధర్, గంగాధర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నకాష్‌పల్లి పాఠశాలను దత్తత తీసుకున్న వాసవీ క్లబ్

ఇందూరు జనవరి 4: వాసవీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతుండడమే కాకుండా పాఠశాలను దత్తత తీసుకోవడం అభినందనీయమని క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రసిడెంట్ ఇరుకుల వీరేశం అన్నారు. గురువారం నగరంలోని మిర్చి కాంపౌండ్‌లోని నకాష్ గల్లి పాఠశాల దత్తత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ క్లబ్ ద్వారా విద్యావాప్తికి కృషి చేస్తున్నామన్నారు. అనంతరం దత్తత కార్యక్రమం లాంఛనాలను పూర్తి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు దంతవైద్య శిబిరం నిర్వహించారు. వాసవీ క్లబ్ అధ్యక్షుడు నవీన్ ప్రసాద్, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి శ్రావణ్ కుమార్, కొక్కొండ లక్ష్మీపతి, సర్వబాల్ నర్సింలు, గుడిపల్లి రమేష్, వలపిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.



దత్తత తీసుకుంటున్న దృశ్యం

ఖిల్లా రఘునాథ ఆలయంలో గురునాథం ప్రత్యేక పూజలు

నిజామాబాద్ కల్చరల్, జనవరి 4: నగరంలోని ఖిల్లా రఘునాథ ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం, హిందు ధర్మ ప్రచార పర్యావేక్షకులు గురునాథం ప్రత్యేక పూజలు జరిపారు.

రాష్ట్ర సర్కారు 'గల్ఫ్' విధానాన్ని ప్రకటించాలి

- ధర్మపురి అర్వింద్ డిమాండ్
- శంషాబాద్ నుంచి మృతదేహాల కోసం వాహన సదుపాయం



నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపచేస్తున్న ధర్మపురి అర్వింద్

పెద్దబజార్, జనవరి 4: ఎన్నికల సమయంలో గల్ఫ్ బాధితుల కోసం ప్రత్యేక విధానాన్ని ప్రకటిస్తామని హామీ ఇచ్చిన టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధికారం చేపట్టి మూడున్నరేళ్ల గడిచినా స్పందించడం లేదని బీజేపీ విమర్శించింది. ఇప్పటికైనా సర్కారు స్పందించి గల్ఫ్ బాధితుల విషయంలో తన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేసింది. గురువారం నిర్మల్‌లో గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ ఎన్ఆర్ఐ పాలసీ సాధన శిబిరాన్ని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్వింద్ ధర్మపురి సందర్శించి సంఘీభవం ప్రకటించారు. అనంతరం దీక్ష చేస్తున్న కృష్ణకు నిమ్మరసం ఇచ్చి అతని చేత దీక్షను విరమింపచేశారు. అనంతరం అర్వింద్ మాట్లాడుతూ వివిధ కారణాల వల్ల గల్ఫ్ దేశాల్లో ప్రాణాలు కోల్పోయిన తెలంగాణ కార్మికుల మృతదేహాలను స్వగ్రామాలకు రప్పించేందుకు బాధిత కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహాలను శంషాబాద్ విమానాశ్రయం నుంచి వారి స్వగ్రామాలకు ఉచితంగా చేర్చడానికి ప్రత్యేక వాహనం సమకూర్చుతున్నట్లు ప్రకటించారు. బీజేపీ రాష్ట్ర నేతలు లక్ష్మీనర్సయ్య, బసంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పీడియాట్రిక్ సెమినార్‌లో జిల్లా డాక్టర్ శ్రీశైలం



శిక్షణ ఇస్తున్న డాక్టర్ శ్రీశైలం

నిజామాబాద్ అర్బన్, జనవరి 4: ఇండియన్ అకాడమి ఆఫ్ పీడియాట్రిక్ (అఖిల భారత పిల్లల వైద్యుల సంస్థ) నిర్వహించిన జాతీయ పీడికాన్ సెమినార్‌కు జిల్లాకు చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ కొట్టూర్ శ్రీశైలం హాజరయ్యారు. ఈ నెల 1 నుంచి నాగ్‌పూర్‌లో నిర్వహించిన ఈ సెమినార్‌కు దేశవ్యాప్తంగా ప్రముఖ పిల్లల వైద్యులు హాజరయ్యారు. నవజాత శిశు సంరక్షణ కార్యక్రమంపై ఆధునిక శిక్షణ ఇవ్వడం కోసం ఉత్తర తెలంగాణ నుంచి జిల్లాకు చెందిన డాక్టర్ శ్రీశైలంను ఐఏపీ ఎంపిక చేసింది. అమెరికాకు చెందిన ఎన్ఆర్‌పీ ఫౌండర్ డాక్టర్ విలియం కీనన్ డాక్టర్ శ్రీశైలంకు సర్టిఫికెట్ అందజేశారు. ఈ సెమినార్‌లో డాక్టర్లకు శిక్షణ ఇచ్చేందుకు తనను ఎంపిక చేయడం ఆనందంగా ఉందని, సెమినార్‌లో అనేక కొత్త విషయాలు తెలుసుకున్నట్లు డాక్టర్ శ్రీశైలం తెలిపారు.

'రైతు సంక్షేమమే సర్కారు ధ్యేయం'



మాట్లాడుతున్న దాదన్నగారి విఠల్‌రావు

ఇందూరు, జనవరి 4: రైతు సంక్షేమం, అభివృద్ధికి పాటు పడుతున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు విమర్శించడం తగదని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి దాదాన్నగారి విఠల్‌రావు అన్నారు. గురువారం ఆయన ఆర్అండ్‌బి అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 60 ఏళ్లుగా చేపట్టని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మూడున్నర ఏళ్లలో కేసీఆర్ చేసి చూపిస్తున్నారని ఆయన అన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తుంటే భూగర్భజలాలు అడుగంటుతాయని విపక్షాలు పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి విద్యాసాగర్‌రావు, ఏఎంసీ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, డైరక్టర్ పృథ్వీరాజ్, నాయకులు పులిరాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.70 వేలతో సీసీ రోడ్డు పనులు



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నర్సుబాయి

ఇందూరు, జనవరి 4: నగరంలోని ఐదో డివిజన్ పరిధిలోని ఎల్లమ్మగుట్ట ప్రాంతంలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ పంచరెడ్డి నర్సుబాయి భూమిపూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ రోడ్డు కోసం నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుంచి రూ.70 వేలు మంజూరనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పంచరెడ్డి సూరి, సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

'మహా' ఘటనలకు నిరసనగా దళితుల భారీ ర్యాలీ

- పోలీసుల అనుమతి లేకున్నా నగరంలో ర్యాలీ
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న దళిత సంఘాల నాయకులు



కలెక్టరేట్‌కు ర్యాలీగా వస్తున్న దళిత సంఘాల నాయకులు

నిజామాబాద్ అర్బన్, జనవరి 4: మహారాష్ట్రలో భీమా కోరేగావ్ యాత్రపై బీజేపీ దాడికి పాల్పడిందని ఆరోపిస్తూ గురువారం నగరంలో దళిత, బహుజన సంఘాల నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నిర్వాహణకు పోలీసులు అనుమతించలేదు. అయినా పెద్ద సంఖ్యలో దళితులు నగరంలోని గాంధీచౌక్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1818లో పుణేలో అగ్రకుల పిష్వాల సైన్యానికి మహార్ బహుజన సైన్యానికి మధ్య జరిగిన యుద్ధంలో 22 మంది బహుజను చనిపోయారని, నాటి నుంచి ప్రతీ ఏటా జనవరి 1న అంబేద్కర్ అమరుల స్థూపం వద్ద నివాళులు అర్పించేవారన్నారు. అదే ఆనవాయితీని పాటిస్తూ ఈ ఏడాది జనవరి 1న నివాళులర్పించేందుకు తరలి వచ్చి దళితులపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తల దాడి చేశారని వారు మండిపడ్డారు. ఈ ర్యాలీలో ఎంబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దండి వెంకట్, దళిత నాయకులు దౌలత్, గణపతి, అశోక్, మధు, రామారావ్, సంజీవ్, కం జర భూమయ్య, సబ్బని లత తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో దళితులు పాల్గొన్నారు.

మదన్ కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి

- విద్యార్థి సంఘాల డిమాండ్



వినతిపత్రం ఇస్తున్న విద్యార్థులు

సుభాష్‌నగర్: జనవరి 4: బస్సు ప్రమాదంలో మరణించిన బీటెక్ విద్యార్థి మదన్ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం నగరంలోని ఆర్టీసీ బస్సు స్టాండ్ వద్ద ఎన్ఎస్‌యుఐ, టీవీయూవీల ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఆర్టీసికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మదన్ మృతికి బాధ్యత ఆర్టీసీ యాజమాన్యానిదేనన్నారు,. టీవీయూవీ జిల్లా అధ్యక్షుడు లాల్‌సింగ్, ఎన్ఎస్‌యుఐ ప్రధానకార్యదర్శి దత్తాద్రి మాట్లాడుతూ బస్సులు కళాశాల సమయంలో అందుబాటులో లేకపోవడంతోనే విద్యార్థులు ఫుట్‌బోర్డుపైనే ప్రయాణిస్తున్నారని అన్నారు. నిజామాబాద్ నుంచి ఆర్మూర్ వైపు ఇంజనీరింగ్ కళాశాలలు ఎక్కువగా ఉండడం విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడంతోనే ఈ పరిస్థితి ఎదురవుతుందన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం డీపో-1 మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. దీనిపై డిపో-1 మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు ఇన్సూరెన్స్ కింద ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు వరుణ్, రేషణ్, అజయ్, కిరణ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థినులకు ట్రాక్ సూట్స్ పంపిణీ



ట్రాక్‌సూట్స్ అందజేస్తున్న ప్రిన్సిపాల్

నిజామాబాద్ అర్బన్, జనవరి 4: నగరంలోని ప్రగతినగర్ మహాత్మ జ్యోతి భాపూలే బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న 240 మంది విద్యార్థులకు గురువారం ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి ట్రాక్ సూట్లను పంపిణీ చేశారు. గురుకుల సొసైటీ తరఫను విద్యార్థులకు ఉచితంగా ట్రాక్‌సూట్స్ అందజేసిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ వినోద్ రాథోడ్, స్టాఫ్ నర్స్ షాలిని, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలపై ఎంఈవోకు ఫిర్యాదు

డిచ్‌పల్లి, జనవరి 4: ఇందల్‌వాయి మండలంలోని జ్ఞానవాగ్దేవి పాఠశాలలో అనుభవంలేని టీచర్లతో విద్యాబోధన చేస్తూ విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతున్నారంటూ ఎంఈవో అబ్బస్వామికి గురువారం ఎన్‌ఎస్‌యూఐ ఫిర్యాదు చేసింది. గురువారం వారు ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ఫిర్యాదు చేస్తున్న విద్యార్థి నాయకులు

ఇంటర్వ్యూ

యానంపల్లిలో 100 శాతం మరుగుదొడ్లు



కవిత, కార్యదర్శి, యానంపల్లి

ఆంధ్రజ్యోతి: గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం ఎంతవరకు పూర్తయింది?

కార్యదర్శి: గ్రామంలో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేశాం. వాటిని తప్పనిసరిగా వినియోగించేలా గ్రామస్థులకు అవగాహన కలిగిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి డబ్బులు అందాయా?

కార్యదర్శి: గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల వివరాలను అధికారులకు అందజేశాం. ఇంకా పది మందికి డబ్బులు రావాల్సిన ఉంది. త్వరలోనే వారికి డబ్బులు లబ్దిదారులకు అందిస్తాం.

ఆంధ్రజ్యోతి: పన్నుల వసూళ్లు ఎంత వరకూ వచ్చాయి?

కార్యదర్శి: గ్రామంలో ఇంటి పన్నులు, నీటి పన్నుల వసూళ్లు 80 శాతం వరకు పూర్తయ్యాయి. స్పెషల్ టీంల ద్వారా పన్నుల వసూళ్లను పకడ్బందీ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: రెండు గ్రామాలకు కార్యదర్శులుగా విధులు నిర్వహించడం ఇబ్బందులు ఎదురవుతున్నాయా?

కార్యదర్శి: కార్యదర్శుల కొరత కారణంగా ప్రభుత్వ ఆదేశాలమేరకు తిర్మన్‌పల్లి, రాంపూర్ గ్రామాలతో పాటు యానంపల్లికి కూడా కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నా. ప్రభుత్వం వెంటనే కార్యదర్శుల కొరతను తీర్చేందుకు నియామకాలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

(డిచ్‌పల్లి)

రేపటి నుంచి జక్రాన్‌పల్లిలో భక్త జన భజన పోటీలు

జక్రాన్‌పల్లి, జనవరి 4: ఈ నెల 6, 7 తేదీలలో మండల కేంద్రంలోని వేంకటేశ్వర ఆలయంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయి భక్తజన భజన పోటీలను నిర్వహిస్తున్నారు. గురువారం జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు లింగం విలేకరులతో మాట్లాడారు. 6న వేంకటేశ్వర ఆలయంలో భజన పోటీల కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. 7న భజన పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్దన్ హాజరవుతారన్నారు. ఈ భజన పోటీలకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి భక్తజన భజన మండలి కళాకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆ రూ.12 లక్షల నిధులు ఏమయ్యాయి?

- ప్రారంభం కాని శ్మశానవాటిక పనులు
- ఎంపీ, ఎమ్మెల్యేలు ఆవిష్కరించిన శిలాఫలకానికి ఐదు నెలలు

డిచ్‌పల్లి, జనవరి 4: మండలంలో కమలాపూర్ గ్రామంలో గత ఏడాది ఆగస్టులో శ్మశానవాటిక నిర్మాణం కోసం ఎంపి కవిత, ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆర్భాటంగా శంకుస్థాపన చేశారు. ఇందుకోసం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం కింద రూ.10 లక్షలు, నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.రెండు లక్షలు మొత్తం రూ.12 లక్షలను అంచనా వ్యయం కింద మంజూరు చేశారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. అంతే, శిలాఫలకం ఆవిష్కరణ తర్వాత పనులు ప్రారంభం కాలేదు. దీంతో శిలాఫలకం ఆవిష్కరణకు చూపిన శ్రద్ధ పనులు ప్రారంభించండంలో లేదని గ్రామస్థులు పెదవి విరుస్తున్నారు. పనులను వెంటనే ప్రారంభించి, పూర్తిచేస్తామని చెప్పిన అధికారులు, కాంట్రాక్టర్‌లు కానరావడం లేదు. దీంతో పనుల కోసం మంజూరైన రూ.12 లక్షలు ఏమయ్యాయో అర్థం కావడంలేదని గ్రామస్థులు వాపోతున్నారు. నిజంగా నిధులు మంజూరయ్యాయా? లేక ఉత్తుత్తి ఆర్భాటమేనా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.



శ్మశాన వాటిక నిర్మించాల్సిన స్థలం ఇదే (ఇన్‌సెట్‌లో) ఎంపీ, ఎమ్మెల్యేలు ఆవిష్కరించిన శిలాఫలకం

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

- ఐకేపీ పీడీ వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న ఐకేపీ పీడీ వెంకటేశ్వర్లు

డిచ్‌పల్లి, జనవరి 4: మహిళలు కేవలం పొదుపు చేయడానికే పరిమితం కాకుండా బ్యాంకులిచ్చే ఆర్థిక సహకారంతో స్వయం సమృద్ధి దిశగా అభివృద్ధి సాధించాలని ఐకేపీ పీడీ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం డిచ్‌పల్లిలోని మహిళ సంఘాల వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలు బ్యాంకు రుణాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతీ నెల పొదుపులపై సమావేశాలు నిర్వహించుకోవాలని, బ్యాంకుల ద్వారా తీసుకున్న అప్పులను సకాలంలో చెల్లించాలని సూచించారు. గ్రామాల్లో నిర్మించుకున్న వ్యక్తిగత మరుగుదొడ్లను వాడుకలోకి తీసుకవచ్చే విధంగా మహిళ సంఘాల ప్రతినిధులు ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు చొరవ చూపాలన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోని వారికి ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందవని ఆయన స్పష్టం చేశారు. మహిళల సాధికరత కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం స్వర్ణలత, ఏపీఎం ఉమాకాంత్, వివిధ మహిళ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

'గుత్ప'పై హరీష్ హామీ హర్షనీయం

- గుత్ప లిఫ్ట్ సాధన సమితి నాయకులు



మాట్లాడుతున్న వకీల్ గంగారెడ్డి

జక్రాన్‌పల్లి, జనవరి 4: గుత్ప లిఫ్ట్ పనులను యధావిధిగా కొనసాగిస్తామని భారీ నీటి పారుదలశాఖ మంత్రి హరీశ్‌రావ్ హామీ ఇవ్వడం పట్ల గుత్ప లిఫ్ట్ సాధన కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం జక్రాన్‌పల్లిలో గుత్ప లిఫ్ట్ సాధన కమిటీ చైర్మన్ వకీల్ గంగారెడ్డి, కమిటీ సభ్యులు విలేకరులతో మాట్లాడారు. జక్రాన్‌పల్లి, ఆర్మూర్, మాక్లూర్ మండలాలలోని 13 గ్రామాల చెరువులను నింపి, సాగునీరు అందించేందుకు లిఫ్ట్ పనుల కోసం రూ.23.80 కోట్లు మంజూరయ్యాయి. ఏడాది క్రితం లిఫ్ట్ నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావ్, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఈ లిఫ్ట్ పనులు నిలిచిపోవడంతో ఎంపి కవిత, ఎమ్మెల్యేలు బాజీరెడ్డి గోవర్దన్, జీవన్‌రెడ్డిల ఆధ్వర్యంలో రైతులు మంత్రిని హరీష్‌ని కలిశారు. రైతుల కోరిక మేరకు పనులను కొనసాగిస్తామని మంత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశంలో లిఫ్ట్ కమిటీ సభ్యులు సాయన్న, చిన్న నర్సారెడ్డి, ఎర్రోల్ల సాయారెడ్డి, ఆర్మూర్ భూమన్న, ప్రశాంత్‌యాదవ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

వీసీ అవినీతిపై విచారణ జరిపించాలి

- అఖిల భారత బంజారా విద్యార్థి సంఘం డిమాండ్

డిచ్‌పల్లి, జనవరి 4: తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సాంబయ్య అవినీతికి పాల్పడ్డారని అఖిల భారత బంజారా విద్యార్థి సంఘం ఆరోపించింది. వీసీపై విచారణకు ప్రభుత్వం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసినా ఇంతవరకూ ఆ కమిటీని యూనివర్సిటీకి రాలేదని విమర్శించింది. ఇప్పటికైనా త్రిసభ్య కమిటీ వీసీ అక్రమాలపై విచారణ చేయాలని డిమాండ్ చేసింది. గురువారం విశ్వవిద్యాలయం ఆవరణలో బంజార విద్యార్థి సంఘం అధ్యక్షుడు గణేష్‌నాయక్ విలేకరులతో మాట్లాడారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన వీసిపై విచారణ జరిపించాలని లేని పక్షంలో నిరాహార దీక్షకు పూనుకొంటామని హెచ్చరించారు. ఇప్పటికే వీసీ సాంబయ్య పరిపాలన అస్తవ్యస్తంగా ఉందన్నారు. విశ్వవిద్యాలయంలో క్రీడాకారులకు కనీస ప్రోత్సాహం కూడా ఇవ్వడం లేదన్నారు. మినీ స్టేడియం నిర్మాణం ఇంతవరకూ ప్రారంభం కాలేదన్నారు. పనుల ఆలస్యం చేయడం ఇందుకు నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు జైల్‌సింగ్, శివనాథ్, హతిరామ్, రాంబాబు, బాలకోటి, సంతోష్, వెంకన్న, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బంజార విద్యార్థి సంఘం నాయకులు

బెటాలియన్‌లో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కమాండెంట్ సాంబయ్య

డిచ్‌పల్లి, జనవరి 4: తెలంగాణ 7వ పోలీస్ బెటాలియన్‌లో కమాండెంట్ సాంబయ్య నూతల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కమాండెంట్

చిన్నారులకు అమృతప్రాసన మందు పంపిణీ

నిజామాబాద్ రూరల్, జనవరి 4: నర్సింగ్‌పల్లిలో అమృత ప్రాసన మందును పంపిణీ చేశారు. ఇది 15 ఏళ్లలోపి చిన్నారులకు రోగనిరోధక శక్తి పెంపుదలతోపాటు జ్ఞాపకశక్తి మెరుగుపరుస్తుంది గురువారం మోపాల్ మండలంలోని నర్సింగ్‌పల్లి ఇందూరు తిరుమల ఆలయంలో ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున జరిగే ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఉచితంగా మందును పంపిణీ చేశారు.



అమృతప్రాసన పంపిణీ చేస్తున్న దృశ్యం

విరాళాలు కోరుతూ కరపత్రాల ఆవిష్కరణ

నిజామాబాద్ రూరల్, జనవరి 4: మండలం మాధవనగర్ సాయిబాబ ఆలయానికి విరాళాలు కోరుతూ నూతన పాలక మండలి కరపత్రం విడుదల చేసింది. ఈ కరపత్రాన్ని ఆలయ ఏఈ సుదర్శన్ రావు, ఆలయ పూజారులు, నూతన కమిటీ డైరెక్టర్లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బాబా ఆలయ ఆవరణలో విశాలమైన ధ్యానమందిరం, గార్డెన్ అభివృద్ధి, సరస్వతి గార్డెన్ సమీపంలో రేకుల షెడ్, కల్యాణ మండపం చుట్టు గ్రిల్స్, సత్యనారాయణస్వామి వ్రతం చేసుకునే భక్తులకు వంటశాల, విశ్రాంతి హాలు వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి భక్తులు తమకు తోచివిదంగా ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సంతోష్ రెడ్డి, డైరెక్టర్లు ప్రసాద్, గొడుగు మల్లేష్, చలసారి కిషోర్, ఆంజనేయులు, యమున, శ్రీనివాస్‌రెడ్డి, మాణిక్యశర్మ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ డివిజన్ ఉపాధ్యక్షుడిగా రాజేశ్వర్

డిచ్‌పల్లి, జనవరి 4: నిజామాబాద్ డివిజన్ అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామానికి చెందిన గడ రాజేశ్వర్‌ను నియమించినట్లు డివిజన్ అధ్యక్షుడు నీరడి అనిల్‌కుమార్ గురువారం తెలిపారు. త్వరలోనే పూర్తిస్థాయి కమిటీని వేస్తామని ఆయన తెలిపారు

జక్రాన్‌పల్లిలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

జక్రాన్‌పల్లి, జనవరి 4: మండలకేంద్రంలో గురువారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. సుమారు 2 వేలకు పైగా పశువులకు ఈ టీకాలు వేశారు. పశువైద్య అధికారి డాకర్ శిరీష, ఉప సర్పంచ్ కె.నర్సారెడ్డి, ఎంపిటిసి భోజన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమర్ జీవన్, బాలకిషన్ పలువురు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే 75 శాతం ప్రసవాలు జరగాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ తుకారాం రాథోడ్

ధర్పల్లి, జనవరి 4: ప్రభుత్వ ఆసుపత్రుల్లో 75శాతం ప్రసవాలు జరిగేలా వైద్యులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ తుకారాం రాథోడ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని సాయంత్రం ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయం అందుతుందని రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కామారెడ్డిలో సాయిలు హత్యపై వీఆర్‌ఏల నిరసన

ధర్పల్లి, జనవరి 4: మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం వీఆర్‌ఏలు నిరసన వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లాలో వీఆర్‌ఏ సాయిలును ఇసుక మాఫియా హత్య చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సాయిలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వీఆర్‌ఏల సంఘం డివిజన్ అధ్యక్షుడు రాములు, పలువురు వీఆర్‌ఏలు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

రూ. 1.30లక్షల విలువగల బెడ్ విరాళం

వర్ని, జనవరి 4: మండలంలోని చింతకుంట గ్రామంలో గల అనాథ వృద్ధాశ్రమానికి గురువారం రూ.1.30లక్షల విలువ గల బెడ్ ను విరాళంగా అందించారు. బోధన్ మండలం భవానీపేట గ్రామానికి చెందిన పరుచూరి శ్రీధర్‌రావు తనవంతు సహకారంగా వృద్ధుల కోసం ఈ ఎలక్ట్రికల్ బెడ్‌ను అందించారు.



బెడ్‌ను విరాళంగా అందజేస్తున్న దృశ్యం

అవీ.. ఇవీ..

అనుమతిలేని టేకు దుంగల వాహనం పట్టివేత

రెంజల్, జనవరి 4: మండలంలోని బోర్గాం గ్రామంలో బుధవారం అర్ధరాత్రి అనుమతిలేని టేకు కట్టెల వాహనాన్ని పట్టుకున్నట్లు ఇన్‌చార్జి ఎస్సై టాటాబాబు తెలిపారు. నవీపేట మండలంలోని మద్దెపల్లి నుంచి ఎడపల్లి మండలంలోని ఒడ్డెపల్లికి తరలిస్తున్నారని ఆయన తెలిపారు. ఏపీ25డబ్ల్యూ 4850 టాటాఏస్ వాహనంలో సుమారు 41టేకు దుంగలను తరలిస్తున్నారని వాహనంతో పాటు శ్రీనివాస్ అనే డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ వాహనం, దుంగలను ఫారెస్టు అధికారయి నటువంటి సుబ్బారావు, బీట్ అధికారి ప్రవీణ్, సెక్షన్ అధికారి జాహెర్‌లకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

'అడ్డంగా వేసిన కాంక్రీటును తొలగించాలి'

ఎడపల్లి, జనవరి 4: ఎడపల్లి మండలం అంబం శివారులో డీ46 కాలువ నుంచి వచ్చే ముత్తిరెడ్డి పైపువద్ద ఉన్న పిల్ల కాలువలో డ్రాపు వద్ద అడుగు భాగంలో కాంక్రీటు వేయడంతో కాలువ నీరు రావడం లేదని స్థానిక ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలువ కింద సుమారు 150ఎకరాలు ఆయకట్టు ఉందని ఈ విషయంపై ఇరిగేషన్ అధికారులకు సమాచారమిచ్చిన పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. వెంటనే డ్రాపు వద్ద అడుగు భాగంలో వేసిన కాంక్రీటును తొలగించి వరినాట్లు వేసిన తమ పంట పొలాలను కాపాడాలని లేదంటే పంట పొలాలను ఎండిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఇరిగేషన్ శాఖ ఏఈ షరీఫ్‌ను ఫోన్ ద్వారా వివరణ కోరగా సమస్యను రైతులు చెప్పారని నీటి విడుదల అనంతరం అక్కడికి వెళ్లి పరిస్థితిని చూసి రైతులకు ఇబ్బంది లేకుండా పంటలు ఎండిపోకుండా తగిన చర్యలు చేపడతామన్నారు.

ఇద్దరు వీఆర్వోల విధుల్లో చేరిక

నవీపేట, జనవరి 4: ఇటీవల పదోన్నతిపై నవీపేట మండలానికి వచ్చిన ఇద్దరు వీఆర్వోలు గురువారం విధుల్లో చేరారని తహసీల్దార్ అనిల్‌కుమార్ తెలిపారు. సిరన్‌పల్లి వీఆర్వోగా నరేష్, పోతంగల్ వీఆర్వోగా గంగాసాయిలు విధుల్లో చేరారని పేర్కొన్నారు.

తగిలేపల్లిలో గ్రామసభ

వర్ని, జనవరి 4: వర్ని మండలం తగిలేపల్లిలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఉప తహసీల్దార్ ముజీబ్ ఆధ్వర్యంలో సభలో భూ రికార్డుల శుద్ధీకరణ చేశారు. అలాగే స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్ తొలగింపునకు తీర్మానం చేసి అధికారులకు అందించారు.

జిల్లాలో 2లక్షల98వేల పశువులకు గాలి కుంటు టీకాలు

• జేడీఏ ప్రభాకర్

రెంజల్, జనవరి 4: జిల్లాలో 2లక్షల 98వేల పశువులకు పదహారో దశలో గాలి కుంటు టీకాలను వేస్తున్నట్లు జేడీఏ ప్రభాకర్ అన్నారు. గురువారం మండలంలోని బోర్గాం గ్రామంలో ఆయన పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో పదహారో సారి జిల్లా వ్యాప్తంగా టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. గాలికుంటు వ్యాధి 99శాతం తెలంగాణలో పారద్రోలడం జరిగిందని, దేశంలోనే మొట్టమొదటిసారిగా గాలికుంటు వ్యాధిలేని రాష్ట్రంగా తెలంగాణ ఉందని ఆయన అన్నారు. మహారాష్ట్ర నుంచి పశువులు వచ్చేటప్పుడు గాలికుంటు వ్యాధి నిర్ధారణ అనంతరమే రాష్ట్రంలోకి అనుమతిస్తున్నామని, దీనికి సంబంధించి బోధన్ మండలంలోని సాలూర వద్ద, కోటగిరి మండలంలోని పోతంగల్ వద్ద పశువు వైద్య కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 32శాతం పశువులకు ఈ టీకాలు వేశామన్నారు. ఈనెల 13వరకు ఈ టీకాలు ఊరూరా వేస్తున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు ఏడీఏ బాలిక్ హైమద్, గ్రామ సర్పంచ్ రమేష్, అసిస్టెంట్ డాక్టర్ శశిరేఖ, సమీ ర్, యశ్వంత్ తదితరులున్నారు.



బోర్గాంలో పశువులకు గాలి కుంటు టీకాలు వేస్తున్న జేడీఏ ప్రభాకర్

నవీపేట, జనవరి 4: ఇటీవల ప్రభుత్వం గొల్ల, కుర్మలకు సబ్సిడీపై అందించిన గొర్రెల యూనిట్లను గురువారం జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ప్రభాకర్ మండల కేంద్రంలో పరిశీలించారు. నవీపేటలో 47సబ్సిడీ గొర్రెల యూనిట్లను అందించామని వివరించారు. ప్రస్తుతం పశువులకు ఉచిత గాలి కుంటు నివారణ టీకాలు వేస్తున్నామని రైతులు తమ పశువులకు తప్పకుండా టీకాలను వేయించాలని కోరారు. అనంతరం పశువైద్య శాలలో రికార్డులు పరిశీలించారు. పశు సంవర్ధక శాఖ ఏడీఏ బాలిక్ హైమద్, పశు వైద్యులు రతన్, మండల యాదవ సంఘం అధ్యక్షులు నర్సింలుయాదవ్ పాల్గొన్నారు.

కస్తూర్బాగాంధీ పాఠశాలలో విచారణ చేసిన ఎంఈవో

రెంజల్, జనవరి 4: మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో బుధవారం చోటు చేసుకున్న విద్యార్థిని శ్వేత ఘటనపై ఎంఈవో గణేష్‌రావు విచారణ జరిపారు. భవనం పైనుంచి అమ్మాయి కిందికి ఎలా దూకిందని అది సాధ్యమైన పని కాదని ఈ ఘటనపై ఆయన విద్యార్థినులు, ఉపాధ్యాయులను విచారించారు. ఉపాధ్యాయులు చెపుతున్న స్థలం నుంచి ఆమె దూకినట్లయితే బాగా ప్రమాదం జరిగి ఉండవచ్చని కాని అలా జరగలేదని ఉపాధ్యాయుల మాటలు నమ్మశక్యంగా లేవన్నారు. రాత్రివేళలో టీచర్లు సరిగా డ్యూటీ చేయకపోవడంపై ఆయన విచారణ జరిపారు. ప్రధానోపాధ్యాయులు గురువారం విచారణ సమయంలో అందుబాటులో లేకపోవడంతో మరోమారు విచారణ చేస్తామన్నారు.



కస్తూర్బా గాంధీ పాఠశాలలో విచారణ జరుపుతున్న ఎంఈవో

-శ్వేతకు ఆపరేషన్

శ్వేతకు గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మోకాళ్ల విరగడంతో రెండుచోట్ల ఆపరేషన్ చేశారు. ఒకచోట రాడును బిగించారు. పేద కుటుంబానికి చెందిన శ్వేతకు ఆపరేషన్ చేయడం, ఆర్థిక పరిస్థితులు బాగాలేక పోవడంతో తమను ఆర్థికంగా ఆదుకోవాలని, విద్యార్థిని విశ్రాంతి సమయంలో మందుల ఖర్చులను ప్రభుత్వం అందించాలని పలు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. విద్యార్థినికి ఆపరేషన్ విజయవంతమైందని ఎంఈవో గణేష్‌రావు తెలిపారు.

భీమ కోరేగావ్ ఘటనపై బోధన్‌లో రాస్తారోకో

బోధన్, జనవరి 4: మహారాష్ట్రలోని భీమ కోరేగావ్‌లో దళితులపై మతోన్మాద శక్తులు, ఆర్ఎస్ఎస్ శక్తులు దాడులకు పాల్పడ్డారని దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవిస్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి అనంతరం రైల్వే గేటు వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ 2018 జనవరి 1న లక్షల సంఖ్యలో భీమ కోరేగావ్‌లో అమరులైన మహార్ సైనికులకు నివాళులర్పించడానికి తరలిరావడంతో మతోన్మాద శక్తులు అన్యాయంగా దళితులపై దాడి చేశారన్నారు. మహారాష్ట్రలోని భీమ కోరేగావ్‌లో దళితులపై దాడులకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవిస్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడి పాలనలో దళితులపై దాడులు ఎక్కువయ్యాయన్నారు. దళితులపై దాడులు చేసిన వారిని అరెస్టు చేయాలని లేని యెడల ఆందోళనలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక కన్వీనర్ సాలేన్ సంజీవ్, నాయకులు పాండు, డిస్కో సాయిలు, లింబారి లక్ష్మణ్, దళిత సంఘాల నాయకులు, మాల మహానాడు నాయకులు మొగులయ్య, దశరథ్, గైని రవి, లక్ష్మణ్, అశోక్, పరిమి కోటేశ్వరరావు తదితరులున్నారు.



సాలూరలో రాస్తారోకో నిర్వహిస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్, జనవరి 4: మహారాష్ట్రలోని భీమ కోరేగావ్‌లో దళితులపై మతోన్మాద శక్తులు, ఆర్ఎస్ఎస్ శక్తులు దాడులకు పాల్పడ్డారని దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం మండలంలోని సాలూర గ్రామంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ మహారాష్ట్రలోని భీమ కోరేగావ్‌లో దళితులపై దాడులకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవిస్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడి పాలనలో దళితులపై దాడులు ఎక్కువయ్యాయన్నారు. దళితులపై దాడులు చేసిన వారిని అరెస్టు చేయాలని లేని యెడల ఆందోళనలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక కన్వీనర్ సాలేన్ సంజీవ్, నాయకులు పాండు, డిస్కో సాయిలు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పనులకు నాళేశ్వర్ వాగునుంచి ఇసుక తరలింపు తిరిగి ప్రారంభం

నవీపేట, జనవరి 4: మండలంలోని నాళేశ్వర్ వాగు నుంచి ప్రభుత్వ పనులకు ఇసుక తరలింపును తిరిగి గురువారం నుంచి ప్రారంభించామని ఆర్డీవో రవీందర్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్ అర్బన్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం, నిజామాబాద్‌లో నూతన కలెక్టరేట్ భవన నిర్మాణాలతో పాటు,ఇతర పనులకు ఇసుక తరలింపును చేపట్టామని పేర్కొన్నారు. కొద్ది రోజులుగా తరలిస్తున్న ఇసుక తరలింపులో ఇసుక పక్కదోవ పడుతోందని ఆరోపిస్తూ గతవారం ఇసుక తరలింపును గ్రామస్థులు అడ్డుకున్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు గ్రామస్థులకు నచ్చజెప్పి ఇసుక తరలింపును తిరిగి గురువారం ప్రారంభించారు. తమ గ్రామం నుంచి ఇసుకను తరలించ వద్దని పలువురు గ్రామస్థులు మళ్లీ వాహనాలను అడ్డుకున్నారు. అయినప్పటికీ అధికారులు తరలింపు కొనసాగించారు.

వినూత్న రీతిలో ఎమ్మార్పీఎస్ నిరసన

బోధన్‌రూరల్, జనవరి 4: బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు అడ్డాకుల తిమ్మప్ప మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఉపవాస దీక్షలు చేస్తుంటే పోలీసులు అరెస్టు చేయడం సరికాదన్నారు. ఆయనను బేషరతుగా విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో డల్లా సురేష్, గంగాధర్, శంకర్, కల్లుర్కి శంకర్, నర్సింగరావు, ఆది, విజయ్, పాండు, తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

'త్వరలోనే ల్యాబ్ ఏర్పాటు చేస్తాం'



రవీంద్రనాథ్ గుప్త, ప్రిన్సిపాల్
ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నవీపేట

ఆంధ్రజ్యోతి: నవీపేట పాలిటెక్నిక్ కళాశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటున్నారు?

ప్రిన్సిపాల్ : నవీపేట పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా ఇన్ సివిల్, డిప్లొమా ఇన్ మెకానికల్ అనే రెండు బ్రాంచిలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాలకు చెందిన మొత్తం 280మంది విద్యార్థులు చదువుతున్నారు.

ఆంధ్రజ్యోతి: పాలిటెక్నిక్ కళాశాలలో ల్యాబ్ సౌకర్యం అందుబాటులో ఉందా?

ప్రిన్సిపాల్ : నవీపేటలో గత అక్టోబర్ మాసంలో నూతనంగా నిర్మించిన పాలిటెక్నిక్ కళాశాల భవనంలో తరగతులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం కళాశాలలో ల్యాబ్ సౌకర్యం అందుబాటులో లేదు. త్వరలోనే ల్యాబ్ ఏర్పాటు చేస్తాము.

ఆంధ్రజ్యోతి: పాలిటెక్నిక్ కళాశాల్లో ఎంతమంది టీచింగ్ స్టాఫ్ పనిచేస్తున్నారు?

ప్రిన్సిపాల్ : పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్, ఇద్దరు శాశ్వత టీచింగ్ స్టాఫ్ మాత్రమే ఉన్నారు. 9మంది కాంట్రాక్ట్ బేసిక్ టీచింగ్ స్టాఫ్ పనిచేస్తుండగా, మరో నలుగురు పార్ట్ టైంపై టీచింగ్ స్టాఫ్‌గా పనిచేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఆర్టీసీ బస్సులు నిలపడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

ప్రిన్సిపాల్ : పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలని త్వరలో ఆర్టీసీ ఉన్నతాధికారులను కలిసి బస్సులను నిలపడానికి చర్యలు తీసుకుంటాము.

-నవీపేట

7న అంధుల జిల్లా ఉద్యోగ కార్యవర్గ సమావేశం

పెద్దబజార్, జనవరి 4: నగరంలోని ధర్నా చౌక్ దగ్గరలో టీఎన్‌జీవోస్ భవనంలో ఆదివారం ఉదయం 11 గంటలకు అంధుల జిల్లా ఉద్యోగ కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్ అన్నారు. గురువారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంధుల అక్షర ప్రధాత అయిన డాక్టర్ లూయిస్ బ్రెయిలీ 209వ జన్మదిన వేడుకలు జరుపుకొంటామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అన్నవరం, రాష్ట్రస్థాయి అంధ ఉద్యోగుల కార్యవర్గం కార్యదర్శి శ్రీనివాస్‌లు హాజరవుతారని ఆయన తెలిపారు.

సంక్షిప్తం..

రేపు సాహిత్యంపై పోటీలు

నిజామాబాద్ అర్బన్, జనవరి4: స్వామి వివేకనంద జయంతిని పురస్కరించుకుని పాఠశాల స్థాయిలో శనివారం వివేకనంద సాహిత్యంపై పోటీలను నిర్వహిస్తున్నట్లు రామకృష్ణ శిష్యులు ఎస్ఎన్. చారి ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలు నగరంలోని రామకృష్ణ విద్యా నికేతన్ పాఠశాలలో జరుగుతాయన్నారు. పోటిల్లో భాగంగా ఉదయం 9.30 నుంచి 10.30 వరకు వివేకనంద వేదభంగీమలపై చిత్ర లేఖన పోటీ జరుగుతాయన్నారు. 11 గంటలకు విద్యార్థులకు స్వామి వివేక నంద జీవిత సందేశం, నా దృష్టిలో స్వామి వివేకానందపై వ్యాసరచన పోటీలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 1 నుంచి 4.30 గంటల వరకు ఉపాన్యాస పోటీ ఉంటుందన్నారు. పోటీలకు 6వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. తెలుగు, ఆంగ్లంలో పోటీలు ఉంటాయని గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 2వేలు రూపాయలు, ద్వితీయ బహుమతిగా వెయ్యి, తృతీయ బహుమతి 500ల రూపాయలతో పాటు సాహిత్యం అందజేయడం జరుగుతుందన్నారు. పోటిల్లో పాల్గొనే ప్రతి విద్యార్థికి ప్రోత్సాహకంగా సాహిత్యం అందజేయడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొనేవారు తమ పేర్లను రామకృష్ణ విద్యానికేతన్ పాఠశాలలో నమో దు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 96189 66365 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రేపు పెద్ద ఈద్గా వద్ద బహిరంగ సభ

పెద్దబజార్, జనవరి4: నగరంలోని ఖిల్లా రోడ్డులో గల పెద్ద ఈద్గ వద్ద బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ముస్లిం పర్సనల్ లా కమిటీలో షేక్ హుస్సేన్ అన్నారు. గురువారం నగరంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ముస్లిం పర్సనల్ లాలో జోక్యం చేస్తు తిలక్ విషయంలో బిల్ పెట్టి మూడు సంవత్సరాల జైలు శిక్ష వేయడం ఇంకా ఇతర విషయాలలో జోక్యాన్ని నిరసిస్తూ ముస్లీం పర్సనల్ లా తరపున ఒక గొప్ప బహిరంగ సభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫయీం, నసీరుద్దిన్, ఎజాజ్‌హుస్సేన్, రఫిత్‌ఖాన్, మీర్ ఫర్వేజ్, షేక్ హుస్సేన్, షకిల్, అన్వర్ ఖాన్, సమాజల్లా,అబ్దుల్, ఖయ్యుం, నవీద్ ఇక్బాల్, ఎస్ఎ అలీం, చైర్మన్ తారిక్ అన్సారీ,మాజిద్‌ఖాన్, జావిద్ పాల్గొన్నారు

క్యాంపస్ డ్రైవ్‌కు విద్యార్థి ఎంపిక

నిజామాబాద్ అర్బన్, జనవరి4: కామారెడ్డి సాందీపని డిగ్రీ కళాశాలలో జరిగిన క్యాంపస్ డ్రైవ్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో నగరంలోని ఎస్‌వి డిగ్రీ కళాశాల విద్యార్థి పి.నాగతన్మయి ఎంపికైంది. ఇలికో హెల్త్‌కేర్‌పై లిమిటెడ్ కంపెనీ నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపికైన విద్యార్థినిని కళాశాల యాజమాన్యం గురువారం ఘనంగా సన్మానించారు.

దారుగల్లీలో ఎక్కడి సమస్యలు అక్కడే!

- కాలనీ మొత్తం చెత్తమయం
- డ్రైనేజీలో మురికి కంపు
- ఇది దారుగల్లీ పరిస్థితి
- కాలం వెళ్లదీస్తున్న కాలనీవాసులు





రోడ్డుపై పేరుకుపోయిన చెత్తకుప్పలు.. మూలన పడ్డ 'చెత్త' రిక్షాలో జీవాలు

సుభాష్‌నగర్, జనవరి 4: నగరం నడిబొడ్డున ఉన్న దారుగల్లి అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టింపులు లేక కాలనీ అంతా అభివృద్ధికి దూరంగా ఉంది. నగరంలో దారుగల్లిలో ఎక్కడ వేసిన సమస్యలు అక్కడే ఉన్నాయి. కాలనీలో చేత్త తీసుకుపోయే వారు లేక పోవడంతో కాలనీ మోత్తం చెత్త మయంగా మారింది. ఎక్కడ అంటే అక్కడ చేత్త వేయడంతో కాలనీ వాసులు దుర్గందంతో జీవనం వేళ్ళదిస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. మురికి కాలువలు ఉన్న తీసే వారు లేక. దుర్వాసన రావడంతో చుట్టుపక్కల ఇళ్ల వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉండటంతో మురికి నీరు ఏర్పడి వాటిపై దోమలు చేరి కాలనీ వాసులు రోగాల భారిన పడుతున్నారు.. చెత్తా రోడ్డమీద పడవేయడంతో కాలనీ దుర్గంధం వస్తుంది. దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చెత్త పేరుకుపోవడంతో కాలనీ ప్రజలు అనా రోగ్యాల బారిన పడుతున్నారు.. ప్రజాప్రతినిధులు పట్టించుకోక కాలనీమొత్తం సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది. అధికారులు కూడా ఇటువైపు కన్నెతి చూడటం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



అస్తవ్యస్తంగా మారిన మురుగు కాలువ

చెత్తను ఎప్పటికప్పుడు తీసివేయాలి - అష్రాఫ్ అలీ

కాలనీలో చేత్త ఇష్టరితిన పడేస్తున్నారు. రోడ్ల మీద పడేయడంతో దుర్గందం వస్తుంది. చెత్తను ఎప్పటికప్పుడు తీసివేయట్లేదు. చేత్తను రోజూవారీగా తీయాలి. డ్రైనేజిని కంపు కొడుతుంది.. అధికారులు, ప్రజాప్రతినిధులు కాలనీపై దృష్టిపెట్టి సమస్యలను పరిష్కరించాలి.

అనాథలకు దుప్పట్ల పంపిణీ

నిజామాబాద్‌కల్చరల్, జనవరి 4: నగరంలో చలితో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న అనాథలకు ఇందూరు యువత దుప్పట్లను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు సాయిబాబా మాట్లాడుతూ సేవలో భాగంగా నగర ఏసీపీ సుదర్శన్ సహకారంతో వస్తువులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం సమన్వయకర్త రాంచందర్‌రావ్, ప్రసాద్, వినయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కామారెడ్డిలో సాయిలు హత్యపై వీఆర్‌ఏల నిరసన

నిజామాబాద్ అర్బన్, జనవరి 4: కామారెడ్డి జిల్లాలో వీఆర్‌ఏ సాయిలును హత్య చేసిన ఇసుక మాఫియా వారిని శిక్షించాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం డిమాండ్ చేసింది. గురువారం సంఘం జిల్లా అధ్యక్షుడు గైని దయాసాగర్ తహసీల్దార్ సుదర్శన్‌కు వినతి పత్రం సమర్పించారు. వీఆర్‌ఏలు దని సాయన్న, రఘు తదితరులు పాల్గొన్నారు



వినతిపత్రం ఇస్తున్న దయాసాగర్ తదితరులు

ఘనంగా బ్రెయిలీ 209వ జయంతి

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షురాలు కవితారెడ్డి

పెద్దబజార్, జనవరి4: నగరంలోని నాందేవ్‌వాడలో గల సీఐటీయూ కార్యాలయంలో గురువారం అంధుల వేగుచుక్క లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాల వేసి 209వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎన్‌పీఆర్డీ జిల్లా అధ్యక్షురాలు పి.కవితారెడ్డి హాజరై ఆమె మాట్లాడుతూ ప్రపంచ అంధులకు చిరస్మరణీయుడయ్యారని ఆమె తెలిపారు. లూయిస్ బ్రెయిల్ తన చిన్నతనంలోనే తన తండ్రికి తోడునీడలా ఉన్నాడన్నారు. తన 3 సంవత్సరాల వయస్సులోనే తన కంటి చూపును కోల్పోయాడు. చిన్న కత్తి విరిగి కంటిలో గుచ్చుకోవడం వలన తనకంటి నుంచి రక్తదార కారిందన్నారు. అపుడు వైద్యులు విఫలమయ్యారని ఆమె తెలిపారు. అంతటితో తనకు జబ్బుచేసి తన రెండో కంటిని కూడా కోల్పోయాడు ప్రపంచ అందాలు చూడలేకపోయాడు. ఆ విధంగా అంధుల వేగు చుక్క లూయిస్ బ్రెయిల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ కమిటీ సభ్యులు రాములు, పాండు, కవిత, లక్ష్మి, గోపాల్, నవీన్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎన్‌పీఆర్‌డీఈ సభ్యులు

క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడానికే పోటీలు

- ఎమ్మెల్యే బిగాల

ఇందూరు: జనవరి4: గ్రామీణ క్రీడాకారులకు క్రికెట్‌లో నైపుణ్యాన్ని అందించేందుకు హెచ్‌సీఏ లీగ్ మ్యాచ్‌లు నిర్వహించడం అభినందనీయమని అర్బన్ ఎమ్మెల్యే బిగాలగణేష్ గుప్త అన్నారు. గురువారం నగర శివారులోని రాజరాం స్టేడియంలో హెచ్‌సీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ ఎంపీ వెంకటస్వామి స్మారక క్రికెట్ పోటీలు ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా విచ్చేసిన అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త మాట్లాడుతూ క్రీడపోటీల్లో గెలుపోటములు సహజమన్నారు. ప్రస్తుతం జరిగిన లీగ్ మ్యాచ్‌ల ద్వారా తమ నైపుణ్యంను ప్రదర్శించిన క్రీకెటర్లు రంజీ ట్రోఫిలో పాల్గొనేలా తమ ప్రతిభను పెంపొందించుకోవాలన్నారు. విశిష్ట అథితి హెచ్‌సిఏ చైర్మన్ మాజీ ఎంపీ వివేక్ మాట్టాడుతూ గుర్తింపు సంఘం ఉన్న హెచ్‌సిఏలో బీసీసీఐ ప్రమాణాలతో ట్రోనీ నిర్వహిస్తున్నామన్నారు. రూ.50లక్షలు వ్యయంతో కూడిన ఈ పోటీలకు తమ తండ్రి స్మారకార్థం నిర్వహిస్తున్నామన్నారు. స్వల్ప తేడాతో నిజామాబాద్ జట్టుపై మేడ్చల్ జట్టు విజయం సాధించింది. మ్యాన్‌ఆఫ్‌ద మ్యాన్‌గా కనిష్కనాయుడు నిలిచారు. ఈయనకు నగదు పారితోషికం రూ.1000లు అందించారు. ఈ కార్యక్రమంలో ఆగమరావ్, శ్రీధర్, నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రసేన్‌రెడ్డి, కార్యదర్శి వెంకటరెడ్డి, కోశాధికారి శ్రీనివాస్‌రావ్ ,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'ను అందిస్తున్న వివేక్, గణేష్